
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

ఆదివారం 6, ఆగస్టు 2017



ఒంగోలు నుంచే తొలి అడుగు

- జిల్లా నుంచే వెంకయ్య ప్రత్యక్ష రాజకీయ ప్రవేశం
- 1977 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ
- ఇప్పుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నిక
- రాజకీయాలకతీతంగా ప్రజలు, నాయకుల హర్షాతిరేకాలు
- అభివృద్ధికి అన్ని విధాలా సహకారం
- అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజలతో సన్నిహిత సంబంధాలు

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : భారత 13వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తెలుగు బిడ్డ ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం మన జిల్లా నుంచే జరిగింది. ఆయన 1977లో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి జనతా పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. అయినప్పటికీ అది ఆయన రాజకీయ జీవితానికి గట్టి పునాది వేసింది. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగారు. బీజేపీలో జాతీయ స్థాయి కీలక నేతగా, కేంద్ర మంత్రిగా పని చేశారు. ఏ స్థాయిలో ఉన్నా జిల్లా ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. అభివృద్ధి పనుల విషయంలోనూ తన సహకారం

మిగతా 15వ పేజీలో



జటిలం

- తాగునీటి సమస్య తీవ్రరూపం
- పూర్తిగా ఎండిన చెరువులు
- పాతాళంలో భూగర్భ జలం
- పని చేయని బోర్లు
- గుక్కెడు నీటి కోసం జనం గగ్గోలు



తాళం తీస్తే.. తెలిసిపోతుంది!

- ఇంటి దొంగలకు పోలీసుల కళ్లెం
- టూర్లకు వెళ్లే వారి కోసం ప్రత్యేక యాప్
- సమాచారం ఇస్తే సీసీ కెమెరాల ఏర్పాటు
- లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ప్రారంభం
- ఒంగోలు, చీరాలలో ప్రయోగాత్మకంగా అమలు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సత్య ఏసుబాబు

15 లో



ఎల్‌హెచ్‌ఎంఎస్ గురించి వివరిస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు

మీరు ఏదైనా ఊళ్లకు కానీ, యాత్రలకు కానీ వెళ్తున్నారా? మీ ఇంట్లో విలువైన వస్తువుల భద్రతపై ఆందోళన చెందుతున్నారా? దొంగల భయం వెంటాడుతోందా? ఇకపై ఎలాంటి అనుమానం లేకుండా నిశ్చింతగా ఉండొచ్చు! అందుకు పోలీసు శాఖ సరికొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. మీ వద్ద ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్‌లో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్ డౌన్ లోడ్ చేసుకుని దాని ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తే మీ ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఇంట్లోకి ఎవరైనా ప్రవేశిస్తే వెంటనే కమాండ్ కంట్రోల్ రూం, సంబంధిత పోలీస్ స్టేషన్‌లతోపాటు మీ ఫోన్‌లకు అలర్టు మెసేజ్ వస్తుంది. దీంతో వెంటనే దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ నూతన విధానానికి సంబంధించిన వివరాలను ఎస్పీ సత్య ఏసుబాబు శనివారం విలేఖరులకు వివరించారు. తొలుత ఒంగోలు, చీరాలల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.

మూగ జీవాలకు మందుల్లేవ్!

జిల్లాలోని పశు వైద్యశాలల్లో ముందుల కొరత తీవ్రమైంది. ఐదు నెలలుగా సరఫరా నిలిచిపోయింది. ఉన్న నిల్వలు నిండుకోవడంతో వైద్యులు చీటీ రాసి పంపుతున్నారు. ఇది పశుపోషకులకు భారంగా మారింది. ప్రభుత్వం గతంలో మూడు నెలలకు రూ. 56 లక్షలుగా ఉన్న మందుల బడ్జెట్‌ను ఈ ఏడాది నుంచి రూ. 35లక్షలకు తగ్గించడం, ఆ నిధులు కూడా సకాలంలో విడుదల చేయకపోవడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. పశువులకు వివిధ రకాల జబ్బులు విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో ముందులు అందుబాటులో లేకపోవడంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

15 లో

- పశు వైద్యశాలల్లో తీవ్రమైన కొరత
- ఐదు నెలలుగా నిలిచిన సరఫరా
- బడ్జెట్‌లోనూ భారీగా కోత
- విజృంభిస్తున్న వ్యాధులు
- చీటీలు రాసి ఇస్తున్న వైద్యులు
- పశుపోషకుల ఇబ్బందులు

ఎయిడెడ్ పదోన్నతులకు

పచ్చజెండా

- సీనియారిటీ ప్రాతిపదిక
- కారుణ్య నియామకాలపై
- నిషేధం తొలగింపు
- ప్రభుత్వం ఉత్తర్వులు

16 లో

స్నేహబంధం...ఎంత మధురం



- స్నేహానికి లేదు వయో భేదం
- ట్రాన్స్‌జండర్స్‌కు ఓ స్నేహ బంధం
- వృద్ధాప్యంలోనూ ఫ్రెండ్స్ క్లబ్‌లు
- నేడు ఫ్రెండ్‌షిప్ డే

(ఒంగోలు కల్చరల్)
సృష్టిలో రెండక్షరాల తీయని బంధం స్నేహం...జీవితాంతం తోడుగా నిలిచేది స్నేహం. స్నేహానికి వయోభేదం, కుల, మత భేదం లేదు. ఒక మంచి మిత్రుడు తోడుంటే పదునైన ఆయుధం ధరించినంత ధైర్యం వస్తుందంటాడో కవి. రెండు మనసులను కలిపే ఈ స్నేహం తరతరాల ఆస్తిగా భావితరాలకు వారసత్వంగా విస్తరిస్తూనే ఉంటుంది. అటువంటి స్నేహాన్ని గుర్తుచేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి ఆదివారా న్ని ఫ్రెండ్‌షిప్ డేగా జరుపుకుంటాం.

కష్టసుఖాలలోనూ తోడుగా...నీడగా

కన్న తల్లిదండ్రులతో...రక్త సంబంధీకులతో చెప్పుకోలేని విషయాలను సైతం స్నేహితులతో పంచుకోగలగటమే స్నేహంలోని గొప్పదనం. ఈ సృష్టిలో తల్లిదండ్రులు, అన్నదమ్ములు నా అన్నవారు లేని అనాధలు ఉంటారేమో కానీ, స్నేహితులు లేని వారుండరంటే అతిశయోక్తి కాదు. కల్మషం లేని పవిత్రమైన స్నేహం దొరకటం ఒక గొప్ప వరం.



మలి వయసులోనూ మరుపురాని నేస్తం

కన్నబిడ్డలు చదువులు, ఉద్యోగాలతో ఎక్క డో ఉన్న వేళ...పదవీ విరమణ చేసి వయసు పైబడిన వేళ మలి వయసులోనూ మనసు కు స్వాంతన చేకూర్చేది స్నేహమే. నేడు అనేక చోట్ల పదవీ విరమణ చేసిన వారు ఫ్రెండ్స్ క్లబ్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒంగోలు లాంటి నగరంలో రంగారాయుడు చెరువుపై సాయంత్రం వేళల్లో వయోవృద్ధులు తమ స్నేహితులతో వాకింగ్‌కు వస్తుంటారు. తమ కష్టసుఖాలను చెప్పుకుంటూ... సరదాగా మాట్లాడుకుంటూ కాలాన్ని ఉల్లాసంగా గడపటం చూస్తున్నాం.



వారధిగా సామాజిక మాధ్యమాలు

మొత్తానికి నాటి శ్రీకృష్ణ కుచేలుర మొదలు నేటి బాపు రమణల వరకు యుగయుగాలుగా సృష్టిలో నిలిచిపోయిన స్నేహ బంధానికి నేటి యువత ఎంతో ప్రాముఖ్యతనిస్తోంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలు స్నేహాలకు వారధిగా మారి విదేశాలలో ఉన్న వారిని సైతం 'అరచేతి'లో నిలబెడుతున్నాయి. ధనం లేని వాడికన్నా స్నేహం లేనివాడే నిజమైన పేదవాడు. మనకు ఎంతమంది స్నేహితులున్నారనేది ముఖ్యం కాదు. ఎంతమంది మన మనస్సుకు దగ్గరైన మంచి స్నేహితులున్నారనేదే ముఖ్యం.



విక్రయానికి సిద్ధం ఉన్న వివిధ రకాల ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు



ట్రాన్స్‌జండర్స్ 'స్నేహ బంధం సేవా సంఘం'

స్నేహానికి ఆడ, మగ అన్న తేడా లేదు. వారికి మేమేం తీసిపోం అంటున్నారు 'ట్రాన్స్‌జండర్స్'. సమాజం చిన్నచూపు చూపు చూసే వీరు 'స్నేహబంధం సేవాసంఘం' పేరిట 2009లో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దాని ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమాల ద్వారా వచ్చిన డబ్బుతో తోటి ట్రాన్స్‌జండర్ స్నేహితులకు సహాయంగా నిలుస్తున్నారు. ప్రస్తుతం షేక్ సుల్తాన్ బాషా అధ్యక్షురాలిగా, బోనా దుర్గ ఉపాధ్యక్షురాలిగా ఉన్న ఈ స్నేహబంధం సంఘం ట్రాన్స్‌జండర్స్ హక్కుల కోసం, గుర్తింపు కోసం అనేక పోరాటాలు చేసింది. అలాగే హెచ్‌ఐవీ పాజిటివ్ ఉన్న వాళ్లను చేరదీసి వారికి పరీక్షలు, కౌన్సెలింగ్‌లు చేయిస్తూ ఆసరాగా నిలుస్తోంది. "సృష్టికి మూలం స్నేహం. మాలో కూడా స్నేహభావం ఉంది. మాకూ స్నేహితులతో మరుపురాని సంఘటనలుంటాయి" అంటుంది ఉపాధ్యక్షురాలు దుర్గ. జిల్లాలో కొన్ని వందల మంది ట్రాన్స్‌జండర్స్ ఉన్నారు. ఒక్క ఒంగోలు నగరంలోనే దాదాపు 200 మంది దాకా వీరు ఉన్నారు. ఒకరికొకరు స్నేహంగా ఉంటూ ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటున్నారు.

అమలుకాని వివాహ నమోదు చట్టం

- పంచాయతీలలో రిజిస్ట్రేషన్లలో నిర్లక్ష్యం
- ప్రజల్లో అవగాహన లేమి
- ప్రభుత్వ పథకాలకు దూరం

వేటపాలెం: గ్రామ పంచాయతీల్లో వివాహాల రిజిస్ట్రేషన్ అమలు కావటం లేదు. చట్టం అమలులో కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ముందుగా గ్రామ పంచాయతీల్లో నమోదు చేసుకున్న తరువాతే వివాహం చేయాలని చట్టంలో స్పష్టమైన ఆదేశాలున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. ప్రజల్లో దీనిపై అవగాహన కొరవడింది.

వివాహ నమోదు చట్టం

వివాహ నమోదుపై 2002లో చట్టం వచ్చింది. జీవో నెంబరు 193 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో వివాహాల నమోదును ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చేపట్టాలి. ఇప్పటివరకు ఉన్న వివాహ రిజిస్ట్రేషన్ చట్టంలో కులమతాల ప్రాతిపదికన కొన్ని మినహాయింపులు ఉండగా 2012లో అన్ని మతాల వారికి రిజిస్ట్రేషన్ చట్టం వర్తించేలా రూపొందించారు. అయితే పంచాయతీ కార్యదర్శులు వివాహ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం కావడంతో అమలుకు నోచుకోవడం లేదు.

దరఖాస్తు ఇలా...

వివాహం జరిగిన గ్రామ పంచాయతీల్లో సదరు పంచాయతీ కార్యదర్శికి ముందస్తుగా సమాచారం అందించి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును పరిశీలించి వివాహం జరిగినట్లు కార్యదర్శి రిజిస్ట్రేషన్ చేసి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తారు. వివాహం జరిగిన నెలరోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి. నెల దాటితే రూ.100లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



వేటపాలెం పంచాయతీ కార్యాలయం

ప్రభుత్వ పథకాలకు దూరం..

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెళ్లిళ్లు జరిగితే గిరిపుత్రిక పథకం ద్వారా రూ.50 వేలు, ముస్లింలకు పెళ్లిళ్లు జరిగితే దుల్హన్ పథకం ద్వారా రూ.50 వేలు మంజూరు చేస్తుంది. ఇందుకు వివాహ రిజిస్ట్రేషన్లు జరిగి ఉండాలి. ఈ పథకాలపై ప్రజలకు సరైన సమాచారం లేకపోవడంతో అర్హులు నష్టపోతున్నారు. అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

తమ పరిధిలో జరిగితేనే...

కొత్తపేట ఈవో గౌస్ మహ్మద్ ఆలీ



ఏ గ్రామంలో పెళ్లి జరుగుతుందో అక్కడే ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించాలి. తమ పంచాయతీ పరిధిలో వివాహం జరిగితే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం వివాహ నమోదు ధ్రువీకరణ పత్రం అందజేస్తాం. అతి కొద్దిమంది మాత్రమే వస్తున్నారు.

కార్యదర్శులకు ఆదేశాలు జారీచేశాం

ఈవోఆర్డీ సుబ్రహ్మణ్యం



వివాహ నమోదును తప్పనిసరిగా అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశాం. ఎక్కడైతే పెళ్లి జరుగుతుందో అక్కడే దరఖాస్తు చేయాలి. ఆ ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తాం.

హసనాపురంలో హత్య

● ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన మృతదేహం

కొమరోలు : దాదాపు వారంక్రితం హత్యకు గురైన వ్యక్తి మృతదేహం శనివారం బయటపడింది. ఈ సంఘటన కొమరోలు మండలంలోని హసనాపురం గ్రామసమీపంలోని పీర్లగుట్ట వద్ద చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు మేకల కాపరి మేకలు కాచుకుంటూ కొండ ప్రాంతానికి వెళ్ళగా ఆప్రదేశంలో దుర్వాసన వస్తుండడంతో పీర్లగుట్ట వద్దకు వెళ్ళగా ఆప్రదేశంలో తగలబెట్టి ఉన్న మృతదేహం ఉన్నట్టు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. మార్కాపురం డీఎస్పీ రామాంజనేయులు, గిద్దలూరు సిఐ శ్రీరామ్, ఎస్ఐ మల్లికార్జున సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఒంగోలు నుండి వచ్చిన డాగ్ స్క్వాడ్ బృందం కుక్కలతో ఆ ప్రదేశంలో తిప్పారు. అనంతరం డిఎస్పి రామాంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 5 నుండి 10 రోజుల మధ్యన ఈ హత్య చేసి ఈప్రాంతంలో మృతదేహాన్ని పడవేసి కూల్‌డ్రింక్ బాటిల్స్‌లో తెచ్చిన పెట్రోల్‌తో మృతదేహాన్ని కాల్చివేసి ఉండవచ్చని అనుమానిస్తున్నామన్నారు. దాదాపు 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువకుడిగా గుర్తించామన్నారు. మృతదేహం గుర్తుపట్టడానికి వీలుగా లేదని, గుండు చేపించుకుని చేతికి కాశి దారాలు, మెడలో రుద్రాక్ష వేసుకుని జీన్స్ ప్యాంటు, బనియన్ ధరించి ఉన్నాడన్నారు. ఈ హత్య కేసును త్వరలోనే చేదిస్తామని, ఈకేసుపై పోలీసు బృందాలను నియమిస్తామన్నారు.



హత్యకు గురైన వ్యక్తి మృతదేహం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాచర్ల : మండలంలోని ఆకవీడు గ్రామానికి చెందిన గంగుల రామస్వామి (41) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం గంగుల రామస్వామి బైక్ మీద గిద్దలూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో రాత్రి 11గంటల సమయంలో గిద్దలూరు నుంచి ఆకవీడుకు వెలుతుండగా ఊహించని విధంగా కుక్క అడ్డ రావడంతో బైకు అదుపుతప్పి కిందపడిపోయాడు. అత్యంత వేగంగా వెలుతున్న రామస్వామి ఒక్కసారిగా బైకు పై నుంచి తల రోడ్డుకు తగలడంతో బలమైన గాయమై రక్తం పారింది. దీనితో రామస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. రామస్వామికి భార్య,ఇద్దరు పిల్లలు కలరు. ఈ విషయం తెలుసుకున్న రాచర్ల ఎస్ఐ నాగశ్రీను సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.



రామస్వామి మృతదేహం

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో డీఎస్పీ విచారణ

చీరాలటౌన్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సాక్షులను శనివారంర దర్శి డీఎస్పీ వి.రాంబాబు విచారించారు. జూన్ 21న చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉజిలీపేటకు చెందిన బడుగు విమలాకర్ ఫిర్యాదు చేశాడు. రైల్వేస్టేషన్ వెనుక వైపు తనను కల్లూరి అంజిబాబు కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేశాడని బాధితుడు ఆరోపించాడు. జిల్లా ఎస్పీ ఈ కేసులో విచారణాధికారిగా దర్శి డీఎస్పీ రాంబాబును నియమించారు. ఈ మేరకు ఆయన శనివారం చీరాల వచ్చారు. ఉజిలీపేటలోని బాధితుని ఇంటి వద్ద బాధితుడితో పాటు ఇతర సాక్షులను విచారించారు.

రైలు ఢీకొని వృద్ధుడి దుర్మరణం

చీరాలటౌన్ : రైలు ఢీకొని వృద్ధుడు దుర్మరణం పాలైన సంఘటన చీరాల రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారంచేడు మండలం స్వర్ణకు చెందిన స్వర్ణ అంకమ్మరావు(75) కొంతకాలంగా చినగంజాంలోని బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. శనివారం తెల్లవారుజామున వైకుంఠపురం రైల్వేగేటు సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో కిందపడి రక్తించమని కేకలు వేశాడు. చీరాల జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది 108 వాహనం ద్వారా చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. ఇతని కుమారుడు నాగేశ్వరరావు ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే ఎస్ఐ జి.రామిరెడ్డి కేసు నమోదు చేశారు.

వరకట్నం వేధింపుల కేసు నమోదు

చీరాలటౌన్: వరకట్నం కోసం భార్యను నిత్యం వేధిస్తున్న భర్తపై చీరాల టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు కొత్తపేట సంపత్‌నగర్‌కు చెందిన షఫీ వరకట్నం తెమ్మంటూ భార్య మల్లికను వేధిస్తున్నాడు. విసుగు చెందిన బాధితురాలు చీరాల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ పున్నారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురు పేకాట రాయుళ్ళ అరెస్టు

తర్లుపాడు: మండలంలోని తుమ్మలచెరువులో పేకాట శిబిరంపై యస్ఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దాడి చేశారు. షేక్ బడేసా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 34,500 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు యస్ఐ తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట శిబిరాలు నిర్వహిస్తే, అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిందితులను సోమవారం పొదిలి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఏయస్ఐ సుబ్బమ్మ, హెడ్ కానిస్టేబుల్ అల్లాహుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

15 ఈ-చలానా కేసులు నమోదు

ముండ్లమూరు : స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట శనివారం ఎస్ఐ పి. బాలరంగయ్య వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 15 వాహనాలకు సంబంధించి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేకపోవడం వల్ల 15 ఈ-చలానా కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వాహనచోదకులు తప్పనిసరిగా పై పత్రాలు కలిగి ఉండాలని కోరారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

పీసీపల్లి : తన కుమార్తె కనిపించడం లేదంటూ దివాకరపల్లి గ్రామానికి చెందిన నూకతోటి కొండమ్మ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ డి. రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెంగళాయపల్లి పంచాయతీ దివాకరపల్లికి చెందిన నూకతోటి మాలకొండయ్య, కొండమ్మల కుమార్తె చంద్రకళ గురువారం రాత్రి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి ఇంట్లో తెల్లవారు చూసే సరికి కనిపించ లేదు. బంధువులను ఆరా తీసిన ఆమెకి తెలియకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన పీ.నాతానియేల్ అనే యువకుడు కూడా బాలిక అదృశ్యమైన రోజునుంచి గ్రామంలో లేకపోవడంతో అనుమానిస్తూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ఐ కేసు నమోదు చేశారు.

ముందు వెళ్తున్న లారీని ఢీకొన్న మరో లారీ

● క్యాబిన్‌లో ఇరుక్కుపోయి చనిపోయిన డ్రైవర్



క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మేదరమెట్ల: జాతీయ రహదారిలో పి.గుడిపాడు వద్ద ముందు వెళ్తున్న లారీని నిద్రమత్తులో మరో లారీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కొని అక్కడికక్కడే చనిపోయాడు. శనివారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో బెంగుళూరు నుండి రాజమండ్రికి కోడిగుడ్ల అట్టల లోడుతో వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టడంతో కర్నాటక రాష్ట్రం బల్లారికి చెందిన కర్మన్ చెప్ప(21) లారీ క్యాబిన్‌లో ఇరుక్కొని అక్కడికక్కడే చనిపోయాడు. నిద్రపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. సంఘటనా స్థలంలో క్యాబిన్‌లో ఇరుక్కొని చనిపోయిన డ్రైవర్‌ను బయటకు తీయడానికి పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది. మేదరమెట్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగేశ్వరరావు కేసు నమోదు చేశారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరోలారీ
డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

నార్కెట్‌పల్లి-మేదరమెట్ల రాష్ట్రీయ రహదారిలో బొడ్డువానిపాలెం వద్ద ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొనడంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. శనివారం ఉదయం నాగార్జున సాగర్ నుండి సిమెంట్ లోడుతో చెన్నై వెళ్తున్న లారీ బొడ్డువానిపాలెం వద్ద ఆగి ఉన్న మరో సిమెంట్ లారీని ఢీకొన్న సంఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన డ్రైవర్ అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

టంగుటూరు: జాతీయ రహదారిలో పేస్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. చీకట్లో మృతి చెందిన వ్యక్తి మీదగానే పలు వాహనాలు వెళ్లినందున మృతదేహం ఛిద్రం అయింది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు వెళ్లారు. మృతదేహం పక్కన రక్తంతో తడిసి పడిఉన్న చీటిని పరిశీలించగా అది రిమ్స్ ఆసుపత్రిదిగా గుర్తించారు. ఆచీటీని తీసుకొని రిమ్స్‌కు వెళ్లి రికార్డులు పరిశీలించగా మృతుడి పేరు కుంచపాటి లోకయ్య (70), తిమ్మారెడ్డిపాలెం అని, అతను శుక్రవారం ప్రమాదానికి గురి కావడంతో హైవే అంబులెన్స్ సిబ్బంది రిమ్స్‌లో చేర్చారని తెలిసింది. జిల్లాలో రెండు చోట్ల తిమ్మ రెడ్డిపాలెం అనే గ్రామాలు ఉండడంతో ఆయా గ్రామాల సమీప పోలీస్‌స్టేషన్లకు సమాచారం పంపించారు. మృతుడు శుక్రవారం రాత్రి రిమ్స్ నుండి బయటకు వచ్చి ఇక్కడ ప్రమాదానికి గురైనట్లు భావిస్తున్నారు. ఇతను రోడ్డుపై కూర్చొని ఉండగా వాహనం ఢీకొట్టినట్లు పోలీసులకు సమాచారం ఉంది.

పాటిమీదపాలేనికి కదిలిన యంత్రాంగం

● డీఎంఅండ్‌హెచ్‌ఓ, జడ్పీ సీఈవోల సందర్శన

● మెడికల్ క్యాంపు ఏర్పాటు

చీమకుర్తి : విషజ్వరాలతో పడకేసిన పాటిమీద పాలెం దళిత వాడకు అధికార యంత్రాంగం కదిలి వచ్చింది. డీఎంహెచ్‌ఓ యాస్మిన్, జడ్పీ సీఈవో సాయికుమారి శుక్రవారం గ్రామంలో పర్యటించారు. జ్వరపీడితులను పరామర్శించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులను నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. విషజ్వరాలకు కారణభూతమైన పాడుబడిన బావులను యుద్ధప్రాతిపదికపై పూడ్చి వేయాలని ఆదేశించారు. గ్రామంలో ముగ్గురికి డెంగ్యూ సోకినట్లు నిర్ధారించారు. ఇంటింటా తిరిగి రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు జర్వ పీడితులకు వైద్యసేవలు అందజేస్తామన్నారు. శనివారం గ్రామంలో ఇంటింటికి తిరిగి వైద్యసిబ్బంది 15మంది విష జర్వరాల సోకినట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల శ్రీనివాసులు, ఎంపిడిఓ ప్రసాదు, తహసిల్దార్ అశోక్‌వర్ధన్, ఈవోఆర్డీ కుసుమకుమారి, వైద్య సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



క్యాంపుని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో యాస్మిన్

బీజేపీ కార్యాలయం ప్రారంభం

గిద్దలూరు: పట్టణంలోని గణేష్‌నగర్ వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన బీజేపీ కార్యాలయాన్ని శనివారం ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు కేవీ.చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేసి మన్ననలు పొందాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ జేవీ.నారాయణ, ఎం.బాలయ్య, కాసులు, ఓబులపతి, శివపురం రవి, రెడ్డి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల అందజేత

గిద్దలూరు: పట్టణంలో స్ఫూర్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగి చిలకల నిరంజన్‌రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘం నాయకులు అక్కి. రాజశేఖర్‌రెడ్డి, బి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

బేస్తవారపేట: ఉపాధి కూలీలు అధార్ అనుసంధానం చేసుకోవాలని ఏపీవో బెల్లంకొండ కిషోర్‌కుమార్ అన్నారు. పిటికాయగుళ్ళ గ్రామంలో శనివారం జరిగిన జాతీయ గ్రామీణా ఉపాధి కూలీల సమావేశానికి సర్పంచ్ నర్రా సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఏపీవో బెల్లంకొండ కిషోర్ కుమార్ మాట్లాడుతూ జాబ్ కార్డులతో పాటు తమ బ్యాంక్ అకౌంట్‌లకు ఆధార్ అనుసంధానం చేసుకుంటేనే కూలి డబ్బులు జమ జరుగుతుందన్నారు. దీంతో పిటికాయగుళ్ళ గ్రామ కూలీలు తమ ఆధార్ కార్డుల జిరాక్స్‌లను సర్పంచ్‌కు అందజేశారు. సమావేశంలో టీఏలు అంభటి రమేష్, శ్రీను పాల్గొన్నారు.

శిక్షణకు గైర్హాజరు

కంభం: కంభం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మంచినీటి సరఫరా పథకాల నిర్వహణ విధానంపై జీపీడబ్ల్యూఎస్‌ఈ సభ్యుల శిక్షణకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవో గైర్హాజర య్యారు. శిక్షణకు రావలసిన సర్పంచ్‌లు, వాటర్ సభ్యులు కూడా ఒకరిద్దరు మినహా ఎవరూ రాలేదు.

మరుగుదొడ్లు వెంటనే నిర్మించుకోవాలి

రాచర్ల: మండలంలోని అన్ని గ్రామాలలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఎంపీడీవో కె.అరుణాదేవి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాజాగా నిర్వహించిన సర్వేలో 633 మంది మరుగుదొడ్లు నిర్మించుకుంటామని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వాటిని పరిశీలించి ఆగస్టు నెలలోపు లబ్ధిదారుల జాబితాను జారీ చేయాలన్నారు. మొదటి సారిగా జియోట్యాగింగ్ పద్ధతి ద్వారా నిర్మించుకొనేలా అధికారులు పనిచేయాలన్నారు. సమావేశంలో ఈవోఆర్డీ సయ్యద్ మస్తాన్‌వలి, ఏపీవో మహాలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమదుస్తులు అందేదెప్పుడో!

- పాఠశాలలు తెరచినా అందని యూనిఫాంలు
- విద్యాశాఖ నిర్లక్ష్యం
- విద్యార్థులకు ఇబ్బందులు

గిద్దలూరు టౌన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు ఎప్పటికీ అందుతాయోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలు తెరిచే నాటికే విద్యార్థులకు సమదుస్తులు, పాఠ్యపుస్తకాలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో ఫలితాలు సాధించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేయడం మినహా అందుకు తగిన కార్యాచరణను మాత్రం రూపొందించడం లేదు. ప్రభుత్వ పాఠశాలలు తెరచి రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అందించలేక పోవడంలో విద్యాశాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. మండలంలో మొత్తం 66 పాఠశాలలకు గాను సుమారు 7వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వీరిలో 8వ తరగతి వరకు మాత్రమే యూనిఫాంను విద్యార్థులకు అందించాలని ఆదేశాలు అందడంతో 9వేల సమదుస్తులు అవసరమని ఉన్నతాధికారులకు మండల విద్యాశాఖాధికారులు నివేదిక పంపారు. ఈ ఏడాదైనా సకాలంలో విద్యార్థులకు సమదుస్తులు అందించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


సమదుస్తులులేని విద్యార్థులు

త్వరలో అందజేస్తాం

జింకా వెంకటేశ్వర్లు, ఎంఈవో

ఈ ఏడాది ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలకు సమదుస్తులు ఎంత అవసరమో జూన్ నెలాఖరుకు విద్యార్థుల నమోదు సంఖ్యను బట్టి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. ఇండెంట్ ప్రకారం విద్యార్థులకు త్వరలో సమదుస్తులు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

వివాహిత అదృశ్యం

కంభం: తండ్రితోపాటు సరుకులు కొనేందుకు వచ్చిన మహిళ అదృశ్యమైన సంఘటన కంభంలో జరిగింది. ఈ మేరకు ఆమె తండ్రి శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రామానాయక్ కథనం ప్రకారం అర్ధవీడు మండలం అయ్యావారిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామానికి చెందిన మహిళ సరుకులు కొనేందుకు తండ్రితోపాటు శనివారం ఉదయం కంభం వచ్చింది. బ్యాంకులో రూ. 20వేలు డ్రాచేసి సుమారు రూ.10వేల వరకు సరుకులు కొని తండ్రిని బస్టాండ్ వద్ద ఉంచి తాను కూరగాయలు తెస్తానని చెప్పి వెళ్ళింది. ఆమె ఎంతకూ రాకపోవడంతో ఆందోళన చెందిన తండ్రి చుట్టుపక్కల గాలించినా ఎక్కడ కనబడకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాహుల్‌పై దాడి అమానుషం

బేస్తవారపేట: కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధి ప్రయాణిస్తున్న కారుపై రాళ్ళతో దాడి చేయడం అమానుషమని బేస్తవారపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్ళిన రాహుల్ గాంధిపై రాళ్ళ విసరడం మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు.

దిష్టిబొమ్మను దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బేస్తవారపేట: వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను గిద్దలూరులో దహనం చేసిన టీడీపీ నాయకులను పోలీసులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని బేస్తవారపేట మండల వైసీపీ నాయకులు బేస్తవారపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుచేసిన వారిలో బొల్లా బాలిరెడ్డి, కొండా రఘునాథరెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.



మారిన ఆర్టీసీ లింక్ టికెట్ల చార్జీలు

కనీస చార్జీ తగ్గింపు • స్లాబ్‌ల ఏర్పాటు

గిద్దలూరు: దూర ప్రాంతాలకు బస్సుల్లో సీటు రిజర్వేషన్ చేయించుకునే గ్రామీణ ప్రాంత ప్రయాణికులు పట్టణానికి వచ్చేందుకు ఆర్టీసీ 35 కిలోమీటర్ల దూరం వరకూ ఒకే స్లాబ్ కింద లింక్‌టికెట్ పేరిట రూ.15 చార్జి వసూలు చేస్తున్నది. అయితే, లింక్ టికెట్ ధరలు దగ్గరి గ్రామాల వారికి ఎక్కువగా ఉండటంతో ప్రయాణీల ఆదరణ కొరవడటంతో చార్జీల ధరలు భారీగా తగ్గించి స్లాబ్‌లు ఏర్పాటు చేసింది. మారిన ధరల వివరాలను స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్‌కుమార్ శనివారం వెల్లడించారు.

5 కి.మీ. వరకు రూ.6, 10 కి.మీ. వరకు రూ.8, 20 కి.మీ. వరకు రూ.10, 35 కి.మీ. వరకు రూ.15 , 50 కి.మీ. వరకు రూ.20 లింక్ టికెట్ వసూలు చేయడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలకు 20 కి.మీ. వరకు రూ.6, 35 కి.మీ. వరకు రూ.10, 50 కి.మీ. వరకు రూ.13 వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు.

రిజర్వేషన్ చేయించుకున్న గ్రామీణ ప్రాంత ప్రయాణికులు లింక్ టికెట్లను వినియోగించుకోవాలని డిపో మేనేజర్ విజయ్‌కుమార్ కోరారు.

మౌలిక వసతులు కల్పించాలి

కమిషనర్‌ను కలసి కోరిన మాజీ ఎమ్మెల్యే సాయికల్పన


ప్రజా సమస్యలను కమిషనర్‌కు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి

గిద్దలూరు: పట్టణంలోని పలు ప్రాంతాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ క్రిష్ణమూర్తిని కలిసి కోరారు. క్రిష్ణ థియేటర్ వెనుక కొండ ఆవరణలో నివసిస్తున్న ప్రజలకు రోడ్లు, కాలువలు, నీటి సౌకర్యం కల్పించాలని ఆ ప్రాంత వాసులతో కలసి వచ్చిన మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి కమిషనర్‌ను కోరారు. పక్కన ఉన్న సగిలేరు సప్లయి చానల్‌లో పూడిక తీయకపోవడంతో నీరు ముందుకు వెళ్లలేక భూగర్భ జలాలు పెరగక బోర్లకు నీరందడంలేదని, అంతేకాకుండా పూడిక వలన దోమల బాద ప్రజలు భరించలేకున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ, ఇళ్ల మధ్య మాంసం, చేపల విక్రయాలతో పాటు గొర్రెలు, మేకలను కూడా కోస్తుండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తెచ్చారు. ప్రత్యేక వధశాల, విక్రయశాల ఏర్పాటు చేయాలని కోరారు. జీపు స్టాండ్ వద్ద స్థలం కేటాయిస్తే డ్రైవర్లు వేచి ఉండేందుకు షెడ్ కోసం ఎంపీ నిధులు ఇస్తారని హామీ ఇచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే సాయికల్పన కమిషనర్‌కు వివరించారు. శాఖా గ్రంథాలయం పక్కన ఉన్న స్థలంలో చిరువ్యాపారుల సౌకర్యార్థం కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.

సాయికల్పనారెడ్డి వెంట వైసీపీ నాయకులు కె.దేవప్రభాకర్, మహానందియాదవ్, చెరుకుపల్లి లక్ష్మయ్య, పిడతల రవికుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కంభంలో జోరుగా గుట్కా అమ్మకాలు

- రూ.3 గుట్కా ప్యాకెట్‌ను బ్లాక్‌లో రూ.10 అమ్ముతున్న వైనం
- నెలకు రూ.1.50 కోట్ల వ్యాపారం

కంభం: ప్రభుత్వం నిషేధించిన పాన్‌పరాగ్, గుట్కా, ఖైనీ ప్యాకెట్లను కంభం, కందులాపురం పట్టణాలలో బహిరంగంగా విక్రయిస్తున్నారు. ముఖ్యంగా బంకుల్లో రూ.3 విలువచేసే ఖైనీ (జోడాబుల్) రూ.10 నుంచి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. కంభం పట్టణంలోనే నలుగురు హోల్‌సేల్ వ్యాపారులు బేస్తవార పేట, అర్ధవీడు మండలాలకు కూడా వాహనాలలో తరలిస్తున్నట్లు తెలిసింది. ఒక్క కంభం మండలంలోనే నెలకు రూ.1.50 కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం. ఈ గుట్కా, ఖైనీ పాన్‌పరాగ్ కట్టలు హైదరాబాద్ నుంచి వివిధ వాహనాలలో వచ్చేవి. అయితే నిషేధం విధించిన తర్వాత తెల్ల సంచులలో హైదరాబాద్ నుంచి నంద్యాలకు చేరుకొని అక్కడ నుంచి ట్రాన్స్‌పోర్టులలో కంభం చేరుతున్నాయి. స్థానిక హోల్‌సేల్ వ్యాపారులు బేస్తవారపేట, అర్ధవీడు మండలాలకు ఆటోలు, ఇతర వాహనాలలో గుట్టుచప్పుడు కా కుండా తరలిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు ఒక్కోసారి ఈ సరుకును బ్లాక్‌చేసి ఆ తరువాత చిరు వ్యాపారులకు అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు తెలిసింది.



కంభం ఆర్టీసీ బస్టాండ్, మెయిన్ బజార్, కందులాపురం సెంటర్లలో ప్రతి కిల్లీ బంకుల్లో వీటిని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఈ గుట్కా, ఖైనీ, పాన్‌పరాగ్‌లకు ఎక్కువ సంఖ్యలో యువత బానిసలుగా మారుతున్నారు. నూటికి 60 శాతం మంది యువకులు, ఇతర చిరువ్యాపారులు, ఇతరులు ఈ నిషేధిత ప్యాకెట్లు కొనుగులు చేస్తున్నట్లు తెలుస్తుంది. వీరు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- గౌతమ్‌నంద
శ్రీనివాస	- వాసుకి
వెంకటేశ్వర	- ఫిదా
నటరాజ్	- డిజె

యువతి ఆత్మహత్యాయత్నం

చీరాలటౌన్ : నిద్రమాత్రలు మింగి ఒక యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పేరాల సెంటర్లో శనివారం జరిగింది. చీరాల అవుట్‌పోస్ట్ పోలీసుల వివరాల ప్రకారం గుంటూరు జిల్లా కర్లపాలెం మండలం పేర్లి గ్రామానికి చెందిన షేక్ కేసర్ కొంతకాలంగా చీరాల మండలం తోటవారిపాలెంలోని తన అక్క షర్మిల ఇంట్లో ఉంటుంది. శనివారం బయటకు వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరింది. కొంతసేపటికే కేసర్ నిద్రమాత్రలు మింగి పేరాల సెంటర్‌లో పడిపోయి ఉన్నట్లు అక్క షర్మిలకు ఫోన్ వచ్చింది. వెంటనే అపస్మారకస్థితిలో ఉన్న తన చెల్లిని చికిత్స కోసం ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లింది. పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

చీరాలటౌన్ : బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన మైనర్ యువకుడిని చీరాల డీఎస్పీ ప్రేమ్ కాజల్ శనివారం అరెస్ట్ చేశారు. గత నెల 14న బాలికపై అత్యాచారం జరగ్గా ఈ సంఘటనపై చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం డీఎస్పీ ప్రేమ్‌కాజల్ ఆధ్వర్యంలో సిబ్బంది రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరపాలెంలో నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడిని ఒంగోలు జువెనల్ జస్టిస్‌బోర్డు ఏఎంఎం వారికి అప్పగించినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులు సమష్టిగా చేసుకోండి : ఎమ్మెల్యే

బల్లికురవ: గ్రామాల్లో వర్గాలను పక్కన పెట్టి అందరు సమన్వయంతో అభివృద్ధి పనులు చేసుకోవాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. శనివారం కూకట్లపల్లికి చెందిన బలరాం వర్గీయులు అయిన సర్పంచ్ రాపూరి నరసింహారావు, సొసైటీ అధ్యక్షుడు ఇప్పల అంజిరెడ్డి, రెండు వందల మందితో ర్యాలీగా వాహనాలలో సంతమాగులూరులో ఉన్న ఎమ్మెల్యే రవికుమార్ వద్దకు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. గ్రామంలోని టీడీపీ కార్యకర్తలను ఎమ్మెల్యేకి పరిచయం చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నిర్వాహణలో పంతాలకు పోకుండా అందరూ కలిసిమెలిసి ముందుకు వెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం నియోజకవర్గంలో కార్యకర్తలు అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని, గృహాలు, పింఛన్లు మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పావులూరి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రవికుమార్‌కు సంఘీభావం తెలుపుతున్న కూకట్లపల్లి టీడీపీ నేతలు

అగ్ని బాధితునికి ఆర్థికసాయం

చీరాలరూరల్ : చీరాల పట్టణంలోని కామాక్షి కేర్ హాస్పటల్ సమీపంలో ఇల్లు దగ్గమై నిర్వాసితులైన శీలం హీరా కుటుంబానికి తక్షణసాయం నిమిత్తం శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు రూ.5వేలు చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు డేటా నాగేశ్వరరావు, డేటా విజయ్‌కుమార్, వీఆర్వో జోషి తదితరులు పాల్గొన్నారు.

ప్రియురాలి కోసం ఆత్మహత్యాయత్నం

చీరాలటౌన్ : ప్రేమించిన అమ్మాయి దూరం అయిందని మనస్తాపం చెంది ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చినగంజాం మండలం జీడిచెట్లపాలెంలో శనివారం మధ్యాహ్నం జరిగింది. చీరాల అవుట్‌పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీడిచెట్లపాలెంకు చెందిన సీ.హెచ్.ధనుంజయ కుమారుడు చిన్నా ఒంగోలులోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. అక్కడ ఒక అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. వారం క్రితం ఆ అమ్మాయితో కలిసి ఎటో వెళ్లి పోయాడు. అయితే అమ్మాయి తల్లిదండ్రులు వారిని గాలించి మూడు రోజుల క్రితం పట్టుకున్నారు. చిన్నాను హెచ్చరించి అతని తల్లిదండ్రులకు అప్పగించి తమ అమ్మాయి జోలికి రాకుండా చూడాలని కోరారు. రెండు రోజులు ఇంట్లోనే ఉన్న చిన్నా మనస్తాపంతో శనివారం ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తండ్రి వెంటనే కుమారుడిని చికిత్స నిమిత్తం చీరాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అవుట్‌పోస్ట్ ఏఎస్ఐ భాస్కర్ వివరాలు నమోదు చేసుకున్నారు.

శింగరకొండకు పోటెత్తిన భక్తులు

శింగరకొండ(అద్దంకిరూరల్): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనృసింహస్వామి వార్ల దేవాలయాలకు శ్రావణమాసం సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంత మంతా రద్దీ నెలకొంది. ఆలయంలో వేకువ జాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆ కుపూజలు, వాహన పూజలు చేయించుకున్నారు. పొంగళ్ల నైవేద్యంతో ధ్వజస్తంభం వద్ద స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. నెల్లూరు జోనల్ ఆర్జేసీ ఈడీ మహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామివారిని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

దాతల ప్రోత్సాహం అభినందనీయం

చీరాలరూరల్ : అంగన్‌వాడీ విద్యార్థులకు కొత్తవరపు సుగుణ దుస్తులు పంపిణీ చేయటం అభినందనీయమని సీడీపీవో నాగమణి తెలిపారు. శనివారం చీరాల పట్టణం 20వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా సీమంతాలు, అన్నప్రాసనలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పేరాలలోని వ్యాయామశాల సమీపంలో ఏర్పాటు చేసిన ప్రీస్కూల్‌లో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోండి

చీరాలరూరల్ : ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమాలో తమ పేర్లను నమోదు చేసుకుని కుటుంబసభ్యులకు భరోసా కల్పించుకోవాలని వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ అనంతలక్ష్మణాచారి అన్నారు. శనివారం చీరాల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాలులో చంద్రన్న బీమా చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా మొత్తాన్ని ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇటీవల మండల పరిధిలో వివిధ రకాల కారణాలతో మరణించిన నాలుగు కుటుంబాలవారికి ఒకొక్కరికి రూ.5లక్షల చొప్పున అందించారు. మరణం సంభవించిన వెంటనే బీమామిత్ర కార్యకర్తలకు తెలియపరిస్తే వెంటనే రూ.5వేలు అందించి మిగతా మొత్తాన్ని లబ్ధిదారునికి అందజేస్తామని చెప్పారు. ఏపీఎం తేళ్ల మోహన్, సీసీలు వెంకటస్వామి, నాగరత్నం పాల్గొన్నారు.

పంటల నమోదును వేగవంతం చేయాలి

అద్దంకి రూరల్: ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసే పంటల వివరాలను ఈ క్రాఫ్ ద్వారా త్వరితగతిన నమోదు చేయాలని ఏవో రమేష్ కోరారు. అద్దంకి వెలుగు కార్యాలయంలో శనివారం ఏపీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ సమైఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ క్రాఫ్ ద్వారా పంటల నమోదు చేసే కార్యక్రమాన్ని వెలుగు సిబ్బందికి అప్పజెప్పటం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీసీలు చంద్ర, విజయరాణి, వెంకయ్య, భారతి పాల్గొన్నారు.

నూరు శాతం మరుగుదొడ్లను నిర్మించాలి : ఆర్డీవో

బల్లికురవ: గ్రామాల్లో ఈ నెలాఖరుకి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా అధికారులు పనిచేయాలని ఆర్డీవో కె.శ్రీనివాసరావు కోరారు. శనివారం బల్లికురవ ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆర్డీవో మాట్లాడుతూ జిల్లాని ఓడీఎఫ్‌గా ప్రకటించారని, గ్రామాలకి నియమితులైన స్పెషల్‌ఆఫీసర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఇంకా 3 వేల కుటుంబాలకు మరుగుదొడ్లు లేనట్లు నివేదిక ఉందని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్ ప్రసాద్, తహసీల్దార్ సుధాకర్, ఈవోఆర్డీ వెంకటస్వామి, జేఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై వేధింపులు ఆపాలి

అద్దంకి రూరల్: అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారం పెంచడమే కాకుండా అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి గంగయ్య శనివారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. అంగనవాడీ సెంటర్లను క్లబ్ చేయటం వల్ల పిల్లలు, గర్భిణులు, బాలింతలు దూరం నుంచి రాలేక పోవటాన్ని కార్యకర్తల వైఫల్యంగా భావించడం సబబుకాదన్నారు. కార్యకర్తలకు జీతాలు, అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలు, ఇతర సిబ్బంది ఖర్చులు నెలనెలా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దీనికితోడు కార్యకర్తలపై పనిభారం పెంచి వత్తిడి పెంచుతూ దుషించడం తగదని, ఇలాంటి వైఖరి మార్చుకోకుంటే ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

వర్క్‌షాపులో పాల్గొన్న కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్: స్వచ్ఛ భారత్‌పై శనివారం న్యూఢిల్లీలో జరిగిన వర్క్‌షాపులో జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ పాల్గొన్నారు. ఆ వర్క్‌షాపులో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి ఓడీఎఫ్ ప్రకటన తదితర అంశాలపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో వినయ్‌చంద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ప్రతిపాదనలు

ఒంగోలు కలెక్టరేట్: ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయిలో ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు జిల్లా నుంచి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. ఆ జాబితాను శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో విద్యాశాఖ అధికారులతో కలిసి ఆ ప్రతిపాదనలను డీఆర్వో ఎన్.ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు కోసం 20 మంది ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోగా, వాటిని పరిశీలించి రాష్ట్ర స్థాయి అవార్డులకు తొమ్మిది మందిని పంపాలని ప్రతిపాదించారు. ఆ మేరకు డీఆర్వో ప్రభాకర్ రెడ్డి ఆ ప్రతిపాదనలు పరిశీలించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు పంపాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఉపాధిలో రూ.1.50 కోట్లు దుర్వినియోగం

- త్రిపురాంతకంలో తేల్చిన సామాజిక తనిఖీ బృందం
- పనులను పరిశీలించిన త్రిమెన్ కమిటీ
- కొందరు ఉద్యోగులపై వేటుపడే అవకాశం

ఎర్రగొండపాలెం రూరల్: త్రిపురాంతకం మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీ చేసిన బృందం కోటి 50 లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు నివేదిక అందజేశారు. 2017 మార్చి వరకు జరిగిన పనుల్లో 7 కోట్ల రూపాయలు కూలీలకు చెల్లించగా, 8 కోట్ల రూపాయలు పనులు రోడ్లు, నీటి కుంటలు, చెక్ డ్యాంలకు ఖర్చు చేశారు. వీటిలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు మొదటి నుంచి ఎంపీడీవోపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న ఎంపీపీ వర్గం ఆరోపణలు చేసింది. పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశారు.

ఈ నేపథ్యంలో సామాజిక తనిఖీ బృందం కూడా ప్రతి పనిని నిశితంగా పరిశీలించి జరిగిన తీరును ఉన్నతాధికారులకు నివేదించారు. మెటీరియల్ కాంపొనెంట్ పనులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా త్రిమెన్ కమిటీని నియమించారు. ఈ కమిటీలో జిల్లా విజిలెన్స్ అధికారి, క్వాలిటీ కంట్రోలర్, ఎస్ఆర్‌పీ సభ్యులుగా ఉండి పనుల నాణ్యతను పరిశీలించారు. తనిఖీ పూర్తి అయిన తరువాత జిల్లాలో ఎక్కడా జరగని విధంగా మూడు రోజుల పాటు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహించి పూర్తి స్థాయిలో నివేదికలను తయారుచేశారు. ఇందులో భాగంగా రూ.కోటి 50 లక్షల దుర్వినియోగంపై అభియోగం తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు అందజేశారు. వీటిపై త్వరలో వ్యక్తిగత వివరణ ఇచ్చుకునేందుకు మండల అధికారులందరూ జిల్లా పీడీ కార్యాలయంలో హాజరు కావాల్సి ఉంటుంది. వీరి వివరణ ఆధారంగా తుది నిర్ణయాన్ని జిల్లా అధికారులు తీసుకోవాల్సి ఉంది.

కాగా ఎక్కువ భాగం ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లపై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభియోగాల తీవ్రతను బట్టి ఏపీవో, ఎంపీడీవోలపై కూడా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. మండలంలోని పాత అన్నసముద్రం, కొత్త అన్నసముద్రం, మేడపి, ముడివేముల, విశ్వనాధపురం, రామసముద్రం, మిట్టపాలెం, గొల్లపల్లి, లేళ్ళపల్లి, దూపాడు, సోమేపల్లి, కేశినేనిపల్లి గ్రామాలలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. వీటిలో గ్రావెల్ రోడ్ల నిర్మాణంలో గ్రావెల్ తోలకుండానే బిల్లులు చేసినట్లు, కొన్ని చోట్ల మస్టర్లపై కూలీల సంతకాలు లేకుండానే వేతనాలు చెల్లిం చినట్లు గుర్తించారు. చెక్ డ్యాం పనుల్లో నాణ్యత లేదని ఆరోపణలు చేస్తుండగా ప్రత్యేకంగా వచ్చిన త్రిమెన్ కమిటి ఇచ్చే నివేదికను బట్టి ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

మొత్తానికి సామాజిక తనిఖీ బృందం ఇచ్చిన నివేదికపై మండలంలో పనిచేసిన ఉపాధి సిబ్బంది ఇచ్చే వివరణ తరువాత పూర్తి స్థాయిలో అవినీతి లెక్క తేలి అక్రమార్కులపై వేటుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.



సభలో మాట్లాడుతున్న ఆర్జేడీ శ్రీనివాస్

తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించాలి

రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్

ఒంగోలు నగరం: తల్లిపాలపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్(ఆర్జేడీ) టీవీ.శ్రీనివాస్ కోరారు. స్థానిక రాంనగర్‌లోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ సమావేశం హాలులో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి కాగా సమాజంలో లేని అనుమానాలు, అపోహలతో నేటికి కొంత మంది పిల్లలు పుట్టిన వెంటనే తమ బిడ్డలకు పాలు ఇవ్వటం లేదన్నారు. దీంతో శిశువులకు నష్టం జరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డ పుట్టిన గంటలోపే తాగిస్తే అమృతం లాగా పనిచేస్తాయన్నారు. ఇలా బిడ్డకు పాలు పట్టటం వలన తల్లి ఆరోగ్యం కూడా బాగుంటదని ఆయన పేర్కొన్నారు. సమాజంలో తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించటంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు తమ వంత సహకారం అందించాలని ఆయన కోరారు.

స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఇన్‌చార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మిదుర్గ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 1 నుంచి తల్లి పాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యల్లో భాగంగా తల్లి పాల విశిష్టతను తెలియజేసేందుకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తోందని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా తల్లిపాలపై కొన్ని అపోహలు ఉన్నాయన్నారు. వీటిని తొలగించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.

సభలో ఇంకా మహిళా కమిషన్ సభ్యురాలు రమాదేవి, మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు అరుణ, నాళం సరసమ్మ తదితరులు కూడా ప్రసంగించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లోని కార్యకర్తలు తయారుచేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు.

పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు అమలుచేయాలి

ఒంగోలు విద్య: అప్‌గ్రేడ్ అయిన తెలుగు పండితుల స్కూలు అసిస్టెంట్లకు ఎస్సీ,ఎస్టీ పాయింట్లు ఆమలుచేయాలని బహుజన టీచర్స్ ఆసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీనివాసులు, చెక్కా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. పండిట్స్ అప్‌గ్రెడేషన్ జీవో నెం.144, 14,15 ప్రకారం కేవలం పండితులకు మాత్రమే వందశాతం ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 70శాతం ప్రమోషన్లు ఇస్తున్నారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అడిక్వసీ పూర్తయిందని అన్యాయం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

జిల్లాలో మొత్తం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పండితుల్లో ఎంతమంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు, ప్రస్తుతం ఎంతమందికి పదోన్నతులు ఇవ్వగలరో విద్యాశాఖ ప్రకటించాలని వారు కోరారు. గతంలో ఇచ్చిన తెలుగు పదోన్నతుల్లో ఎస్‌జీటీలకు కూడా అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం కేవలం తెలుగు పండితులకు మాత్రమే పదోన్నతులు ఇస్తున్నందున వంద పాయింట్ల రోష్టర్ సైకిల్‌ను పాటించాలని వారు కోరారు. అడిక్వసీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రకటించకపోతే ప్రత్యేక్ష కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు.

పండితులకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలి

ఒంగోలు విద్య: జిల్లాలోని భాషా పండితులందరికి అప్‌గ్రేడ్ పోస్టుల్లో వెంటనే పదోన్నతలు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఒరిస్సా, కార్నాటకల్లో హిందీ పండితులు శిక్షణ పొంది 2002 డీఎస్సీలో ఎంపికై కోర్టు ఉత్తర్వుల ద్వారా 2008లో ఉద్యోగం పొందిన హిందీ పండితులందరికి 2002 నుంచి సీనియారిటీ పరిగణించాలని వారు కోరారు. అదేవిధంగా 2008 డీఎస్సీలో ఎంపికై పోస్టులు ఖాళీలేక ఆలస్యంగా ఉద్యోగంలో సర్వీసులో చేరిన వారిని కూడా ఎప్పటినుంచి పరిగణించాలో డైరెక్టర్‌ను వివరణ కోరారు. డైరెక్టర్ నుంచి వెంటనే వివరణ తెప్పించి పదోన్నతులు చేపట్టాలని కోరారు.

త్వరలో నూతన పార్టీ ఆవిష్కరణ

ఒంగోలు కలెక్టరేట్: రానున్న సాధారణ ఎన్నికల నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నూతన పార్టీ ఆవిష్కరణ జరుగుతుందని ఎపి రామయ్య యాదవ్, కత్తి ధనరాజ్, విజయసింగ్‌లు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ కాలం రెండు కులాలు మాత్రమే రాజ్యాధికారం చేజిక్కించుకొని పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఎక్కువ కాలం గుప్పెట్లో పెట్టుకొని బీసీలకు నామమాత్రపు పదవులు ఇచ్చి తమ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో నూతన పార్టీ ఆవిష్కరణ తప్పనిసరిగా అవసరమని భావించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింధూ నాగేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాస్, రాఘవులు, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు, పి.పవన్‌రాజ్, మార్పు భాగ్యరాజ్, మిరియం బాబురావు, జా జుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.







వర్క్‌షాపులో పాల్గొన్న కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్: స్వచ్ఛ భారత్‌పై శనివారం న్యూఢిల్లీలో జరిగిన వర్క్‌షాపులో జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ పాల్గొన్నారు. ఆ వర్క్‌షాపులో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసి ఓడీఎఫ్ ప్రకటన తదితర అంశాలపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో వినయ్‌చంద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ప్రతిపాదనలు

ఒంగోలు కలెక్టరేట్: ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయిలో ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు జిల్లా నుంచి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. ఆ జాబితాను శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో విద్యాశాఖ అధికారులతో కలిసి ఆ ప్రతిపాదనలను డీఆర్వో ఎన్.ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు కోసం 20 మంది ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోగా, వాటిని పరిశీలించి రాష్ట్ర స్థాయి అవార్డులకు తొమ్మిది మందిని పంపాలని ప్రతిపాదించారు. ఆ మేరకు డీఆర్వో ప్రభాకర్ రెడ్డి ఆ ప్రతిపాదనలు పరిశీలించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు పంపాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీ విజయలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో రూ.1.50 కోట్లు దుర్వినియోగం

- త్రిపురాంతకంలో తేల్చిన సామాజిక తనిఖీ బృందం
- పనులను పరిశీలించిన త్రిమెన్ కమిటీ
- కొందరు ఉద్యోగులపై వేటుపడే అవకాశం

ఎర్రగొండపాలెం రూరల్: త్రిపురాంతకం మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీ చేసిన బృందం కోటి 50 లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు నివేదిక అందజేశారు. 2017 మార్చి వరకు జరిగిన పనుల్లో 7 కోట్ల రూపాయలు కూలీలకు చెల్లించగా, 8 కోట్ల రూపాయలు పనులు రోడ్లు, నీటి కుంటలు, చెక్ డ్యాంలకు ఖర్చు చేశారు. వీటిలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు మొదటి నుంచి ఎంపీడీవోపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న ఎంపీపీ వర్గం ఆరోపణలు చేసింది. పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశారు.

ఈ నేపథ్యంలో సామాజిక తనిఖీ బృందం కూడా ప్రతి పనిని నిశితంగా పరిశీలించి జరిగిన తీరును ఉన్నతాధికారులకు నివేదించారు. మెటీరియల్ కాంపొనెంట్ పనులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా త్రిమెన్ కమిటీని నియమించారు. ఈ కమిటీలో జిల్లా విజిలెన్స్ అధికారి, క్వాలిటీ కంట్రోలర్, ఎస్ఆర్‌పీ సభ్యులుగా ఉండి పనుల నాణ్యతను పరిశీలించారు. తనిఖీ పూర్తి అయిన తరువాత జిల్లాలో ఎక్కడా జరగని విధంగా మూడు రోజుల పాటు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహించి పూర్తి స్థాయిలో నివేదికలను తయారుచేశారు. ఇందులో భాగంగా రూ.కోటి 50 లక్షలు దుర్వినియోగంపై అభియోగం తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు అందజేశారు. వీటిపై త్వరలో వ్యక్తిగత వివరణ ఇచ్చుకునేందుకు మండల అధికారులందరూ జిల్లా పీడీ కార్యాలయంలో హాజరు కావాల్సి ఉంటుంది. వీరి వివరణ ఆధారంగా తుది నిర్ణయాన్ని జిల్లా అధికారులు తీసుకోవాల్సి ఉంది.

కాగా ఎక్కువ భాగం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లపై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభియోగాల తీవ్రతను బట్టి ఏపీవో, ఎంపీడీవోలపై కూడా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. మండలంలోని పాత అన్నసముద్రం, కొత్త అన్నసముద్రం, మేడపి, ముడివేముల, విశ్వనాథపురం, రామసముద్రం, మిట్టపాలెం, గొల్లపల్లి, లేళ్లపల్లి, దూపాడు, సోమేపల్లి, కేశినేనిపల్లి గ్రామాలలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. వీటిలో గ్రావెల్ రోడ్ల నిర్మాణంలో గ్రావెల్ తోలకుండానే బిల్లులు చేసినట్లు, కొన్ని చోట్ల మస్టర్లపై కూలీల సంతకాలు లేకుండానే వేతనాలు చెల్లించినట్లు గుర్తించారు. చెక్ డ్యాం పనుల్లో నాణ్యత లేదని ఆరోపణలు చేస్తుండగా ప్రత్యేకంగా వచ్చిన త్రిమెన్ కమిటీ ఇచ్చే నివేదికను బట్టి ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

మొత్తానికి సామాజిక తనిఖీ బృందం ఇచ్చిన నివేదికపై మండలంలో పనిచేసిన ఉపాధి సిబ్బంది ఇచ్చే వివరణ తరువాత పూర్తి స్థాయిలో అవినీతి లెక్క తేలి అక్రమార్కులపై వేటుపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.



సభలో మాట్లాడుతున్న ఆర్జేడీ శ్రీనివాస్

తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించాలి

రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్

ఒంగోలు నగరం: తల్లిపాలపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్(ఆర్జేడీ) టీవీ.శ్రీనివాస్ కోరారు. స్థానిక రాంనగర్‌లోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ సమావేశం హాలులో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి కాగా సమాజంలో లేని అనుమానాలు, అపోహలతో నేటికి కొంత మంది పిల్లలు పుట్టిన వెంటనే తమ బిడ్డలకు పాలు ఇవ్వటం లేదన్నారు. దీంతో శిశువులకు నష్టం జరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డ పుట్టిన గంటలోపే తాగిస్తే అమృతం లాగా పనిచేస్తాయన్నారు. ఇలా బిడ్డకు పాలు పట్టటం వలన తల్లి ఆరోగ్యం కూడా బాగుంటదని ఆయన పేర్కొన్నారు. సమాజంలో తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించటంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు తమ వంత సహకారం అందించాలని ఆయన కోరారు.

స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఇన్‌చార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 1 నుంచి తల్లి పాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యల్లో భాగంగా తల్లి పాల విశిష్టతను తెలియజేసేందుకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తోందని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా తల్లిపాలపై కొన్ని అపోహలు ఉన్నాయన్నారు. వీటిని తొలగించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.

సభలో ఇంకా మహిళా కమిషన్ సభ్యురాలు రమాదేవి, మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు అరుణ, నాళం సరసమ్మ తదితరులు కూడా ప్రసంగించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లోని కార్యకర్తలు తయారుచేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు.

పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు అమలుచేయాలి

ఒంగోలు విద్య: అప్‌గ్రేడ్ అయిన తెలుగు పండితుల స్కూలు అసిస్టెంట్లకు ఎస్సీఎస్టీ పాయింట్లు అమలుచేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీనివాసులు, చెక్కా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. పండిట్స్ అప్‌గ్రేడేషన్ జీవో నెం.144, 14,15 ప్రకారం కేవలం పండితులకు మాత్రమే వందశాతం ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 70శాతం ప్రమోషన్లు ఇస్తున్నారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అడిక్వసీ పూర్తయిందని అన్యాయం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

జిల్లాలో మొత్తం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం పండితుల్లో ఎంతమంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు, ప్రస్తుతం ఎంతమందికి పదోన్నతులు ఇవ్వగలరో విద్యాశాఖ ప్రకటించాలని వారు కోరారు. గతంలో ఇచ్చిన తెలుగు పదోన్నతుల్లో ఎస్‌జీటీలకు కూడా అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం కేవలం తెలుగు పండితులకు మాత్రమే పదోన్నతులు ఇస్తున్నందున వంద పాయింట్ల రోస్టర్ సైకిల్‌ను పాటించాలని వారు కోరారు. అడిక్వసీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రకటించకపోతే ప్రత్యేక్ష కార్యాచరణకు పూనుకుంటామని హెచ్చరించారు.

పండితులకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలి

ఒంగోలు విద్య: జిల్లాలోని భాషా పండితులందరికి అప్‌గ్రేడ్ పోస్టుల్లో వెంటనే పదోన్నతులు ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. ఒరిస్సా, కర్నాటకల్లో హిందీ పండితులు శిక్షణ పొంది 2002 డీఎస్సీలో ఎంపికై కోర్టు ఉత్తర్వుల ద్వారా 2008లో ఉద్యోగం పొందిన హిందీ పండితులందరికి 2002 నుంచి సీనియారిటీ పరిగణించాలని వారు కోరారు. అదేవిధంగా 2008 డీఎస్సీలో ఎంపికై పోస్టులు ఖాళీలేక ఆలస్యంగా ఉద్యోగంలో సర్వీసులో చేరిన వారిని కూడా ఎప్పటినుంచి పరిగణించాలో డైరెక్టర్‌ను వివరణ కోరారు. డైరెక్టర్ నుంచి వెంటనే వివరణ తెప్పించి పదోన్నతులు చేపట్టాలని కోరారు.

త్వరలో నూతన పార్టీ ఆవిష్కరణ

ఒంగోలు కలెక్టరేట్: రానున్న సాధారణ ఎన్నికల నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నూతన పార్టీ ఆవిష్కరణ జరుగుతుందని ఎపి రామయ్య యాదవ్, కత్తి ధనరాజ్, విజయసింగ్‌లు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ కాలం రెండు కులాలు మాత్రమే రాజ్యాధికారం చేజిక్కించుకొని పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఎక్కువ కాలం గుప్పేట్లో పెట్టుకొని బీసీలకు నామమాత్రపు పదవులు ఇచ్చి తమ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో నూతన పార్టీ ఆవిష్కరణ తప్పనిసరిగా అవసరమని భావిచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింధూ నాగేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాస్, రాఘవులు, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు, పి.పవన్‌రాజ్, మార్పు భాగ్యరాజ్, మిరియం బాబురావు, జా జుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహికులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్: వివిధ రంగాల్లో రాణించేందుకు ఔత్సాహికులు నైపుణ్యాన్ని పెంపొందించుకొని తద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్. వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌టీఆర్ కళాక్షేత్రంలో శనివారం సింక్రో సర్వ్ గ్లోబల్ పొల్యూషన్ నిర్వహించిన ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన మేళాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన ద్వారా నేర్చుకున్న ఉపాధి అవకాశాలు కలిగిన కోర్సులను ఆచరణలో పెట్టి ఆర్థిక స్వావలంబన పొందాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. విద్యతో పాటు నైపుణ్యత కలిగి ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను అందిపుచ్చుకొనేందుకు సాధ్యమవుతుందని తెలిపారు. స్థానిక మంగమూరు రోడ్డులోని కౌశల్ కేంద్రం ద్వారా శిక్షణ పొంది ఉత్తీర్ణత సాధించాలన్నారు.

ప్రధానమంత్రి కౌశల్ హెడ్ విద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల విభాగంలో డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్, ఎంట్రి ఆపరేటర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం బ్యూటిషియన్ కోర్సులో ప్రత్యేక కనబపర్చిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి నగర పాలక సంస్థ కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే, బ్యూటిషియన్ కోర్సులో ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ముస్తాక్ అహ్మద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రేష్మా, అశోక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీపీఎస్సీ పరీక్షలు

- ఆన్‌లైన్ పరీక్షకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

ఒంగోలు కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూపు-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చేసింది. జిల్లాలో రెండు రోజుల పాటు పంచాయతీ కార్యదర్శుల పోస్టులకు గ్రూపు-3 ప్రధాన పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లుచేశారు. ఆదివారం జిల్లాలో ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో 1911 మంది ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు రాయనున్నారు. సోమవారం ఒంగోలులోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో 934 మంది అభ్యర్థులకు పరీక్షలకు హాజరుకానున్నారు. ఆదివారం ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్, రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్ట్యూట్, క్విస్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, క్విస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్, ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కాలేజీ, చీరాల పరిధిలోని నాయునిపల్లిలోని ఆన్‌డిజిటల్ జోన్ ఐడిజడ్, చీరాల ఇంజనీరనింగ్ కాలేజీలో పరీక్షలు జరగనున్నాయి.

సోమవారం చీరాల పరిధిలోని అన్‌డిజిటల్ జోన్ ఐడిజడ్, రైజ్ కృష్ణసాయి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు కేంద్రాలు, పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగనున్నాయి.

పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా ఉండేందుకు విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు అభ్యర్థులు పరీక్షలు రాసే కేంద్రాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా చేరుకొనేందుకు ఆర్టీసీ కూడా బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పరీక్షలు జరిగే ప్రాంతాల్లో ఏపీపీఎస్సీ అధికారులుగా బాధ్యులుగా నియమిస్తూ జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడే విధంగా ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లుచేశారు.

ఒంగోలుకు విభాగపు అధికారి బి.దేవేంద్రనాథ్ 8498098281, చీరాలకు సహాయ విభాగపు అధికారి అశోక్ 8498098367, మార్కాపురంకు సహాయ అధికారిగా ఎం.నాగరాజు 9542620557 ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండనున్నారు.

మరో నాలుగు డెంగ్యూ కేసులు నమోదు

ఒంగోలు నగరం: జిల్లాలో శనివారం మరో నాలుగు డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. జిల్లాలోని బండ్లమూడి పీహెచ్‌సీ పరిధిలో రెండు, చీమకుర్తిలో ఒకటి, జరుగుమల్లిలో ఒకటి చొప్పున డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. పరీక్షల్లో డెంగీ పాజిటివ్‌గా తేలింది. దీంతో జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకు మొత్తం డెంగ్యూ పాజిటివ్ కేసులు 134కి చేరాయి.

రేపు ఏపీపీఎస్సీ చైర్మన్ రాక

ఒంగోలు కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) చైర్మన్ యు.ఉదయభాస్కర్ సోమవారం జిల్లాకు రానున్నారు. ఆరోజు ఉదయం ఏడు గంటలకు గుంటూరులో బయలుదేరి ఒంగోలుకు వస్తారు. ఈ సందర్భంగా ఏపీపీఎస్సీ పరీక్షలు జరిగే కేంద్రాలను పరిశీలిస్తారు. అనంతరం ఆయన హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.

జాయింట్ కలెక్టర్-2గా వెంకటరమణారెడ్డి

ఒంగోలు కలెక్టరేట్: జాయింట్ కలెక్టర్-2గా వి.వెంకట రమణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది కాలం నుంచి జాయింట్ కలెక్టర్-2 ఖాళీగా ఉంది. భూపరిపాలన కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రటరిగా పనిచేస్తున్న రమణారెడ్డిని జిల్లా జాయింట్ కలెక్టర్-2గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. త్వరలో ఆయన జేసీ-2గా బాధ్యతలు స్వీకరించనున్నారు.


జిల్లా విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రభావతి

ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ జిల్లా విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్‌గా ఎ.ప్రభావతి నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బదిలీ అయిన టీచర్లకు సన్మానం

ఒంగోలు విద్య: ఒంగోలు మండలం గుండాయిపాలెం ఎంపీయూపీ స్కూలులో 8 సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళుతున్న నలుగురు ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. స్వర్ణ మోహనరావు, వేంపాడు చెన్నారెడ్డి, రేవు వెంకటేశ్వరరావు, వంకాలపాటి ప్రభావతిలను ఘనంగా సన్మానించారు. వారి సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంకె వెంకటేశ్వరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

రాళ్లపాడు నీటి తరలింపును మానుకోవాలి

● ఆయకట్టు రైతు ప్రతినిధుల డిమాండ్

లింగసముద్రం: జీవో నెం.40 ప్రకారం సోమశిల నుంచి వచ్చే నీటిని చింతలదీవి కామధేను పశుక్షేత్రానికి రాళ్లపాడు ప్రాజెక్టులోని నీటిని తరలించే చర్యలు మానుకోవాలని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లును ఆయకట్టు రైతు ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆశాఖ ఉన్నతాధికారులతో కలిసి శనివారం నేకనాంపేట సమీపంలో శిలాఫలకం ఏర్పాటు చేసిన చోట నెల్లూరు, ప్రకాశం జిల్లా రైతు ప్రతినిధులతో ఆయన చర్చించారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు ఛైర్మన్ బబ్బూరి నాగేశ్వరరావు, మాజీ ఛైర్మన్ తలపనేని వరదయ్య, రాళ్లపాడు పరిరక్షణ కమిటీ ఛైర్మన్ కె.మాధవరావులు మాట్లాడుతూ జీవోనెం.40 ప్రకారం సోమశిల నుంచి వచ్చే నీటిలోనే కామధేను పశుక్షేత్రానికి నీటిని తరలించాల్సింది ఉందని అన్నారు. అలా కాకుండా రాళ్లపాడులోని నీటిని మరలా వెను కకు తీసుకెళ్లి పశుక్షేత్రానికి తరలించేలా పనులు ప్రారంభించాలనుకోవడాన్ని ఆక్షేపించారు. ఈ నీటి తరలింపు వలన రాళ్లపాడు ఆయకట్టులోని పొలా లకు, కందుకూరు నియోజకవర్గంలోని 148 గ్రామాల ప్రజలకు తాగు, సాగు నీటికి తీవ్ర ఇక్కట్లు ఏర్పడ తాయని చెప్పారు. దీంతో కొండాపురం మండలానికి చెందిన రైతు ప్రతినిధులు బొట్లగుంట హరిబాబు, గంట నరసింహంలు మాట్లాడుతూ కామధేను పశుక్షేత్రం జాతీయ ప్రాజెక్టు అని దీనిని కేంద్రమాజీ మంత్రి


రాష్ట్ర ఐడీసీ జేఎండీ వెంకటేశ్వరరావుతో మాట్లాడుతున్న ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతు ప్రతినిధులు

ఎం.వెంకయ్యానాయుడు, ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావులు మంజూరు చేయించారని చెప్పారు. కామధేను పశుక్షేత్రంలోని సుమారు 2వేల పశువులకు 3వేల ఎకరాలలోని గడ్డిమేతకు ఈ నీటిని తరలిస్తారని చెప్పారు. ఈ నీరు సాగునీటికి వినియో గించడం లేదని, ఈ పనులను అడ్డుకోవడం సరికాద ని వారు ఐడీసీ అధికారులకు, రాళ్లపాడు ఆయకట్టు ప్రతినిధులకు చెప్పారు. దీంతో కొండాపురం మం డలం, రాళ్లపాడు ఆయకట్టు రైతు ప్రతినిధులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. రాళ్లపాడు నుంచి కామధేను పశుక్షేత్రానికి ఏడాదికి కేవలం 8 ఎంసి ఎఫ్‌టిల నీరు మాత్రమే సరఫరా చేయడం జరుగు తుందని ఈ నీరు 60 ఎకరాల వరిపైరుకు అందించే నీటితో సమా నమని దీని వలన రాళ్లపాడు ఆయకట్టు రైతులకు ఇబ్బందులు ఉండవని ఐడీసీ డీఈ కె.వేణుగోపాల్ చెప్పారు. దీంతో ఇరువర్గాలకు చెందిన రైతు ప్రతిని ధులు సోమశిల నుంచి నీటిసామర్థ్యాన్ని పెంచేందుకు రెండు జిల్లాల ప్రజాప్రతినిధులతో పాటు తాము కూడా కృషి చేస్తామని గంటా నరసింహం, హరి బాబులు చెప్పారు.

మంత్రికి సమస్యను వివరిద్దాం...

రైతు ప్రతినిధుల ఇరువర్గాల వాదనలు విన్న రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయిం ట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింతలదీవి కామధేను పశుక్షేత్రం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ఈ క్షేత్రంలో 2వేల పశువులు, 3వేల ఎకరాల భూమి ఉందన్నారు. ఈ పశువులకు తాగునీటికోసం ప్రభుత్వం రాళ్ళ పాడు లోని నీటిని జీవో నెం.40 ద్వారా ఏడాదికి 8 ఎంసి ఎఫ్‌టిల నీటిని తరలించాల్సి ఉన్నందుకు గడి చిన మూడు సంవత్సరాల నుంచి పశుసంవర్థకశాఖ ద్వారా కేంద్రానికి ప్రతి పాదనలు పంపగా నాబార్డు ద్వారా ఈ పథకంను మంజూరు చేశారని చెప్పారు. ఈ ప నులను అడ్డుకోవద్దని తాను కూడా సోమశిల జలాలు అదనంగా మరో 15 ఎంసిఎఫ్‌టీల నీటిని అదనంగా విడుదల చేయాలని ప్రతిపాదనలు పంపుతామ న్నారు. తాము, ప్రజాప్రతినిధులు, రైతు ప్రతి నిధులు సంయుక్తంగా భారీనీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావును కలిసి సమస్యను వివరి ద్దా మని అన్నారు. ఇరు జిల్లాల రైతులు చిన్నచిన్న అపో హాలు, మనస్పర్థలు పెట్టుకోకుండా సంయుక్తంగా అదనపు నీటిని తెచ్చుకునేందుకు కృషి చేయా లన్నా రు. ఈ కార్యక్రమంలో ఐడీసీ కడప సర్కిల్ ఎస్ఈ చిన్న శివారెడ్డి, ఈఈ వై.వెంకటేశ్వర్లు, డీఈ వేణుగో పాల్ , ఏఈ శ్రీనివాసరెడ్డి తదితరులు

గుండ్లకమ్మ రిజర్వాయరు వద్ద పర్యాటకాభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు

మద్దిపాడురూరల్: మండలంలోని గుండ్లకమ్మ రిజర్వాయరు ప్రాజెక్టు వద్ద పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం మూడు కోట్లరూపాయలు ఖర్చు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనివారం ప్రాజెక్టు వద్ద గతంలో ఏపీటీడీసికి స్వాధీనం చేసిన పదమూడు ఎకరాల స్థలాన్ని జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. అధికారుల వెంట భవన నిర్మాణ నిపుణులున్నారు. సదరు స్థలంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో పర్యాటకులకు అవసరమయిన హోటల్, ఆడిటోరియం, రెస్టారెంట్లు, పిల్లలకు అవసరమయిన పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. పర్యాటకులను ఆ


గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద అధికారుల సమాలోచనలు

కర్షించేందుకు అవసరమయిన చర్యలను చేపట్టేందుకు సత్వర చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారుల్లో డీఆర్డీఏ పీడీ ఎంఎస్ మురళి, ఆర్‌డీఓ కె.శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూష ణం, స్టెప్ సీఈవో రవికుమార్, వీఆ ర్వో రాఘవ, టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, స్థానిక నేతలు ఉన్నారు.

ఏపీటీసీఏ జిల్లా అధ్యక్షుడిగా జయకుమార్

● నేడు ప్రమాణ స్వీకారం

ఒంగోలు విద్య : ఆంధ్రప్రదేశ్ ట్యుటోరి యల్స్ అండ్ కాన్వెంట్స్ అసోసియేషన్ (ఏపీటీసీఏ) జిల్లా శాఖ నూతన అధ్యక్షు డిగా పామూరు సెయింట్ మార్క్సు స్కూలు అధినేత ఎం.జయకుమార్, కార్యదర్శిగా పి.పరమేశ్వరరెడ్డి, కోశాధికారిగా పిడుగు జాలిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం 10 గం టలకు స్థానిక రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యఅతిథిగా డీఈవో విజయ భాస్కర్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, రైజ్‌విద్యాసంస్థల అధినేత శిద్దా వెంకటేశ్వరరావు, ఏపీటీసీఏ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రకాష్‌బాబు, పూర్వ అధ్యక్షుడు కె.వి. శేషగిరిరావు, ప్రముఖ విద్యావేత్త సిహెచ్.జి. కృష్ణరాజు, వి.వి.రమణ, ఎ.వి.రమ ణారెడ్డి, పి.చెంచిరెడ్డి, ఎ. బ్రహ్మయ్య పాల్గొంటారని, సంఘ సభ్యులందరూ పాల్గొనాలని పేర్కొన్నారు.

గ్రంథాలయానికి పలు గ్రంథాల బహూకరణ

ఒంగోలు కల్చరల్: జిల్లా కేంద్ర గ్రం థాలయానికి ప్రకాశం జిల్లా రచయితల సంఘం శనివారం పది గ్రంథాలను బహూకరించారు. ఎంతో విలువైన ఈ గ్రంథాలు అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గ్రంథాలయానికి అంద జేస్తున్నట్లు తెలిపారు. రచయితలు గ్రంథాలను బహూకరించటం ఆనందంగా ఉందని కార్యదర్శి సజ్జా మధుసూదనరావు అన్నారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి పొన్నూరి వేంకట శ్రీనివాసులు,కోశాధికారి కొండారెడ్డి పాల్గొన్నారు.



నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి 'బత్తిన'

ఒంగోలు కలెక్టరేట్ : నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఒకే పార్టీలో పనిచేసిన వ్యక్తి బిజెపి సీనియర్ నా యకులు స్వర్గీయ బత్తిన నరసింహారావు అని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ కార్యదర్శి వై.రాఘవులు పేర్కొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం బత్తిన నరసింహారావు సంతాప సభకు జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా బత్తిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాఘవులు మాట్లాడుతూ


బత్తినకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

గత 40 ఏళ్ళ నుంచి భారతీయ జనతా పార్టీలోనే వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. రాజకీయాల్లో విలువలతో పనిచేసిన మహో న్నతమైన వ్యక్తి బత్తిన అని కొనియాడారు. రాజకీయ పదవుల కోసం, వారి స్వార్థం కోసం పార్టీలు మారుతున్న ప్రస్తుత తరుణంలో కూడా బత్తిన నరసింహారావు బీజేపీలోనే సుదీర్ఘకాలం పాటు ఉండి పార్టీ కోసం పని చేసిన వ్యక్తి అని అన్నారు. ఆయ నను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షేక్ ఖలీ పాతుల్లా బాషా, కె.రాఘవులు, సాంబశివరావు, విన్నకోట సురేష్, వై.లక్ష్మీ నారాయణ, శెగ్గం శ్రీనివాసరావు, అమ్మనమ్మ, ఎన్.సుబ్బారావు, బాబురావు, వినోద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



అలంకారప్రాయంగా రక్షిత పథకాలు

అందుబాటులో లేని నీటి వనరులు
మూలనపడిన ఓవర్‌హెడ్ ట్యాంకులు
అద్దంకి ప్రాంతంలో ప్రజలకు తప్పని అవస్థలు

అందరికి తాగునీటి వసతి కల్పించాలన్న ఉద్దేశంతో మంచినీటి పథకాల నిర్మాణం చేపట్టినా అచరణలో అమలుకు నోచుకోవడం లేదు. అద్దంకి నియోజకవర్గంలో అత్యధిక గ్రామాలలో మంచినీటి పథకాలు నిరుపయోగంగా మారాయి. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌లు దిష్టిబొమ్మల్లా మారి వెక్కిరిస్తున్నాయి. కొన్ని చోట్ల నీటి వసతి లేక, మరికొన్ని చోట్ల మంచినీటి పథకాలకు, నీటి వనరులకు అనుసంధానం చేయక, ఇంకొన్ని చోట్ల పైపు లైన్ నిర్మాణం సక్రమంగా చేపట్టక ఇలా రక్షిత పథకాలు మూలన పడ్డాయి. దీంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు.

అద్దంకి: బల్లికురవ మండలం ఉప్పుమాగులూరులో కోటి రూపాయలతో మంచినీటి పథకం నిర్మాణం చేపట్టినా ఫలితం లేకుండా ఉంది. సోమవరప్పాడులో 25 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేసినా నీటి వనరులు అందుబాటులో లేవు. కొప్పెరపాలెంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించినా సజ్జాపురం నుంచి నీటి సరఫరా జరగాల్సి ఉండటంతో నీరు సరఫరా జరగడం లేదు. చెన్నుపల్లి, కొండాయపాలెం మంచినీటి పథకం కోటి రూపాయలతో నిర్మించినా ఫలితం శూన్యం. వల్లాపల్లిలో 50 లక్షలు, కొత్తూరు లో 70 లక్షల రూపాయలతో నిర్మించిన పథకాలు నిరుపయోగంగా ఉన్నాయి. వైదనలో రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన మంచినీటి పథకం వైదన వరకే పరిమితమయ్యింది. కొప్పెరపాడు, గుడిపాడు, రామాంజనేయపురం, సూరేపల్లి గ్రామాలకు నీటి సరఫరా జరగడం లేదు. కొణిదెన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీరు అడుగంటాయి. అంబడిపూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీరు కలుషితం కావడంతో నాలుగు గ్రామాల ప్రజలు వినియోగించడం లేదు. సంతమాగులూరు మండలం ఫత్తేపురంలో పైపులైన్లు మరమ్మతులకు గురి కావడంతో మంచినీటి పథకం పని చేయడం లేదు. అడవిపాలెంలో రంగు మారిన నీటితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అద్దంకి మండలం ధర్మవరం మంచినీటి పథకం పరిధిలో 12 గ్రామాలు ఉండగా ఏళ్ల తరబడి ధర్మవరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీరు లేక నిరుపయోగంగా మారింది. అన్ని గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో గోపాలపురం, చక్రాయపాలెం, శింగరకొండపాలెంలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మిగిలిన గ్రామాల్లో ప్రజలు తాగు నీటి కోసం ఆర్వో ప్లాంట్‌లపై ఆధారపడుతున్నారు. అదే సమయంలో పునరావాస కాలనీలైన బలరామకృష్ణాపురం, వేలమూరిపాడు కాలనీ, తదితర గ్రామాలకు మంచినీటి సరఫరా జరగడం లేదు. పంగులూరు మండలం ముప్పవరం మంచినీటి పథకం వినియోగంలోకి రాకపోవడంతో ముప్పవరం, బైటమంజులూరు, భగవాన్ రాజుపాలెం, కొండమూరు గ్రామాల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ఆ యా గ్రామాల్లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌లు అలంకార ప్రాయంగా మిగిలాయి.



శింగరకొండపాలెంలో నిరుపయోగం ఉన్న నీటి ట్యాంకు



ఎండిపోయిన నడిగడ్డ ఎస్ఎస్ ట్యాంకు

గొంతెండుతున్న మార్కాపురం

● గ్రామాలలో మొదలైన దాహం కేకలు
● నీటి కోసం రోడ్డెక్కుతున్న మహిళలు


మార్కాపురం: మార్కాపురం డివిజన్‌లోని అన్ని మండలాల్లో ప్రజలకు ట్యాంకర్ల ద్వారానే నీటి సరఫరా చేస్తున్నారు. జూన్, జులై మాసాలలో వర్షాలు కురవకపోతాయా, పల్లెల్లోని డీప్ బోర్లలో నీరు రాకపోతుందా అని అందరూ ఎదురు చూశారు. జూన్ నెలలో కొద్దిపాటి వర్షం కురిసిన తరువాత కొన్ని గ్రామాలలో ట్యాంకర్లను తగ్గించే ఏర్పాట్లు చేయాలని అధికారులు చూశారు. తగ్గించటం దేవుడెరుగు ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ట్యాంకర్లకు కూడా నీరు దొరకని పరిస్థితి ఎదురవుతుంది. డివిజన్‌లోని ఎర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలో దాదాపుగా 4 వేల ట్రిప్పుల నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం మండలాల్లో పరిస్థితి అధ్వానంగా కనిపిస్తుంది. ఎర్రగొండపాలెం పట్టణంతోపాటు 12 గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రపంచ బ్యాంకు నిధులతో ఏర్పాటు చేసిన నడిగడ్డ ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా పడకేసింది. దూపాడు ప్రాజెక్ట్‌లోఉన్న నీటి ద్వారానే నడిగడ్డ ప్రాజెక్ట్ గ్రామాలకు కూడా నీరు అందించారు. దూపాడు ద్వారా నీరు రావాల్సిన దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని గ్రామాలకు మాత్రం నీరు ఇవ్వటం లేదు. ఇదీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పనితీరు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎర్రగొండపాలెంలో రోజు రోజుకు నీటి సమస్య అధికమై పలువురు మహిళలు అంబేద్కర్ బొమ్మ వద్ద రోడ్డుపై ధర్నాకు దిగడం ఇందుకు నిదర్శనం. పుల్లలచెరువు మండలంతోపాటు త్రిపురాంతకం, ఎర్రగొండపాలెంలోని కొన్ని గ్రామాలు కలిపి 43 పల్లెలకు తాగునీరు అందించాల్సిన ముటుకుల ప్రాజెక్టు కూడా కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యానికి నీరందించకుండా పోయింది. దోర్నాల మండలంలోని రామచంద్రకోట, చింతల అగ్రహారం, బొమ్మలాపురం, జమ్మిదోర్నాల, దోర్నాల పట్టణంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. తర్లుపాడు మండలంలోని అన్ని గ్రామాలలో నీటి సరఫరా ట్యాంకర్లతో చేపడుతున్నప్పటికి గ్రామాలలో ఒక్క డీప్ బోరు కూడా నీరు రాకపోవటంతో ట్యాంకర్లకు పొలాల్లోని బోర్ల ద్వారా నీరు నింపుతున్నారు. ఈ బో ర్లు కూడా ఒట్టిపోతే పరిస్థితి ఏమిటనే ఆందోళనలో అధికారులు, ప్రజలు ఉన్నారు.

మార్కాపురంలో గడ్డు పరిస్థితి


మార్కాపురం పట్టణంలో ఏ రోజుకారోజు గడిస్తే గండం గట్టెక్కినట్లేన్న విధంగా అధికారులు, మున్సిపల్ పాలక వర్గం ఉంది. పట్టణానికి తాగునీరు అందించే దూపాడు ఎస్ఎస్ ట్యాంకులో నీరు అడుగంటిపోవటంతో ఇప్పటి వరకు 300 ట్రిప్పుల నీటిని ట్యాంకర్లతో సరఫరా చేసిన మున్సిపల్ అధికారులు మరో 500 ట్రిప్పులను పెంచి మొత్తం 800 ట్రిప్పుల ద్వారా పట్టణ ప్రజలకు నీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కాని ట్యాంకర్ల వద్ద మహిళలు నీరు దక్కించుకునేందుకు పోటీ పడి గొడవలకు దిగటంతో నిత్యం నీటి కోసం యుద్ధాలు జరుగుతున్నాయి.



వైపాలెంలో బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు



అడుగంటిన ఒంగోలులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు



జటిలం

● జిల్లాలో తీవ్ర రూపం దాల్చుతున్న తాగునీటి సమస్య
● పూర్తిగా ఎండిన చెరువులు
● నేడో రేపు అన్నట్లుగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు
● మంచి నీరు మహాప్రభో అంటున్న ప్రజలు

వర్షాలు ముఖం చాటేశాయి. భూగర్భజలాలు రోజు రోజుకు అందనంత లోతుకు వెళ్తున్నాయి. గుక్కెడు నీటి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. దాహం తీర్చమంటూ ప్రజలు బిందెలతో రోడ్డెక్కుతున్నారు. అరకొరగా ఇచ్చేవి సరిపోవడం లేదని నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో అధిక శాతం ప్రజలు ట్యాంకర్లపైనే ఆధారపడి కాలం నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు ఆ ట్యాంకర్ల నీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇక జిల్లా కేంద్రం, కార్పొరేషన్ అయిన ఒంగోలులో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ప్రజలకు నాలుగు రోజులకొకసారి నీరు ఇవ్వాల్సిన దుస్థితి ఏర్పడింది. సాగర్ జలాలు వచ్చే అవకాశం లేకపోవడంతో ఆ నీటిపై ఆధారపడిన జల్లా వాసులకు తిప్పలు తప్పేలా లేవు.

ఒంగోలుకు కటకట

స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు నెలరోజులకు మాత్రమే
సాగర్ జలాలపై సన్నగిల్లిన ఆశలు
డెడ్ స్టోరేజ్‌కు చేరిన వేసవి చెరువులు
నాలుగురోజుల కొకసారి నగరానికి నీరు

(ఒంగోలు - కార్పొరేషన్)
వర్షాకాలంలో ఎండలు మండుతున్నాయి. తాగునీటికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ఒంగోలు నగరాన్ని తాగునీటి ఎద్దడి తరుముకొస్తోంది. ఇప్పటికే సాగర్ జలాల రాకపై ఆశలు సన్నగిల్లగా, ఉన్న నీటితో ఎలా నెట్టుకు రావాలో అర్థం కాక అధికారులు తలపట్టుకుంటున్నారు. నగరంలోని రెండు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుల్లో ప్రస్తుతం ఉన్ననీరు మరో నెల రోజులు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా నగరంలో నీటి సరఫరా దినదినగండంగా మారుతోందన్న సంకేతాలు అధికారులనుంచి వస్తున్నాయి. దీంతో పట్టణంలో నీటి సరఫరా వేళల్లో మార్పులకు శ్రీకారం పలుకుతున్నారు. ఇప్పటి వరకు మూడు రోజుల కొకసారి నీరు సరఫరా చేస్తుండగా, ఇక నుంచి నాలుగు రోజులకొకసారి విడుదల చేసేందుకు అవసరమైన కసరత్తు చేస్తున్నారు.

ఇక 4 రోజులకొకసారి నీటి సరఫరా !

ప్రస్తుతం మూడు రోజులకొకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. అలా ఇస్తే 30 రోజులకు మాత్రమే సరిపోతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. సమస్య తీరాలంటే ఇక నుంచి నాలుగు రోజుల కొకసారి తాగునీరు ఇవ్వాలనే ఆలోచనలో యంత్రాంగం ఉంది. నేతల నిరాసక్తత, అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఏడాదీ తాగునీటి కోసం తంటాలు తప్పేలా లేదు. సమస్యను అధిగమించేందుకు గుండ్లకమ్మ నుంచి ఒంగోలుకు నీటి విడుదలకు చేపట్టిన పైపు లైను పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఇప్పట్లో గుండ్లకమ్మ నీటిపై ఆశలు అంతంత మాత్రమే అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అలసత్వం వహిస్తే అగచాట్లు తప్పవు

నగరంలో తాగునీటి సమస్య రోజు రోజుకూ మరింత తీవ్ర రూపం దాల్చుతోంది. గుక్కెడు నీటితో గొంతు తడుపుకునేందుకు ప్రజలు అల్లాడుతున్నారు. బిందెడు నీటి కోసం బారులు తీరుతున్నారు. శివారు కాలనీల్లో మంచినీళ్ల కోసం మహిళలు కుస్తీలు పడుతున్నారు. పేరుకు కార్పొరేషన్ హోదా లభించినా, అందుకు తగిన విధంగా నగర జనాభా పెరిగినా తాగునీటి అవసరాలు తీరడం లేదు. దీంతో జిల్లా కేంద్రమైన నగరంలోనే కాకుండా విలీనమైన గ్రామ పంచాయతీల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. మునిసిపాలిటీ ఏర్పడి నాటి పైపులైనులే అధిక శాతం ఉండగా, పలుప్రాంతాల్లో నూతనంగా పైపులైను పనులు మొదలయ్యాయి.

చుక్కనీరు రాని చేతి పంపులు

నగరంలో తాగునీటి ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రత్యామ్నాయంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన చేతి పంపులు చుక్కనీరు విదల్చడం లేదు. ప్రతి వార్డులో పదుల సంఖ్యలోనే ఉండగా వాటి నిర్వహణకై ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆయన పర్యవేక్షణలో మరో ఆరు మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే నిత్యం బోరింగ్ (చేతిపంపు)లు మరమ్మతులతో బిజీగా ఉన్నట్లు యంత్రాంగం కనిపిస్తున్నా ఎక్కడా అవి పనిచేస్తున్న దాఖలాలు లేవు. ఒంగోలులోనే దాదాపు 850 చేతి పంపులు కార్పొరేషన్ రికార్డుల్లో ఉండగా, వాటి మరమ్మతులు, కొత్తవి ఏర్పాటు కోసం రూ. 10 లక్షలు మంజూరు అయినా అవి ఏమౌతున్నాయో అధికారులకే తెలియాలి.

ఏటా అరకొర ట్యాంకర్లే దిక్కు

ఒంగోలు ప్రాంత పరిధిలు పెరిగాయి. నగర జనాభా పెరిగింది. శి వారు కాలనీలు, విలీన గ్రామాల స్థితి గతులు మాత్రం మారలేదు. జిల్లా కేంద్రమైన ఒంగోలుకు మాత్రమే తొలిసారిగా కార్పొరేషన్ హోదా లభించింది. అందుకు అనుగుణంగా నీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వ ట్యాంకర్లు లేవు. గతంలో 3 ఉండగా అవి ప్రస్తుతం మరమ్మతులలోనై నిరుయోగంగా ఉన్నాయి. దీంతో 30 ప్రయివేటు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారు. ఇదిలా ఉండగా కార్పొరేషన్‌లో మరో పది పంచాయతీలు విలీనం కావడంతో ఉన్న అరకొర ట్యాంకర్లే దిక్కయ్యాయి. దాంతో అటు శివారు కాలనీలు, ఇటు గ్రామ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు.

● తీర ప్రాంతంలో తాగునీటికి ●
తప్పని తిప్పలు



నీటికోసం అల్లాడుతున్న జీవాలు

చీరాల : ఈ ఏడాది ఖరీఫ్ తొలినాళ్లలో కురిసిన వర్షాలకు అందరూ హర్షం వ్యక్తం చేశారు. వరుస వర్షాలకు శుభసూచికగా భావించారు. అయితే అది మూణ్ణాళ్ల ముచ్చట అయ్యింది. దీంతో తాగునీటికి ప్రజలు పెద్దగా ఇబ్బంది పడటం లేదుకానీ మూగ జీవాలు,గేదెలు ఇబ్బంది పడుతున్నాయి. చీరాల నియోజకవర్గం పరిధిలో తీరప్రాంత గ్రామాల్లో కొంత మేర తాగునీటి సమస్య ఉంది. విజయలక్ష్మీపురం, పచ్చమొగిలి గ్రామాల్లో నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. చీరాల మండలం రామకృష్ణాపురంలో ఓవర్‌హెడ్ ట్యాంకు వినియోగంలో లేదు. దీంతో ఆ గ్రామ వాసులు కొంత ఇబ్బంది పడుతున్నారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది వేటపాలెం మండలం లక్ష్మీపురం ప్రాంతం నుంచి ఆటోల ద్వారా సరఫరా చేసే నీటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. బిందె రూ.5 లెక్కన కొనుగోలు చేస్తున్నారు. ఇక బబుల్స్ వాడే సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. ఇదిలా ఉంటే జీవాలు,గేదెలు చేలల్లో మేపునకు వెళ్లినపుడు గుంతల్లో, వాగుల్లో నీరు లేక ఇబ్బంది పడుతున్నాయి. పశుపోషకులు ఎక్కడన్నా గుంతల్లో ఉన్న కొద్దిపాటి నీటిని పశువులు,జీవాలు తాగేందుకు వినియోగిస్తున్నారు.

ట్యాంకర్ల నీరే దిక్కు

గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గంలో నామమాత్రంగా వర్షాలు పడుతుండటంతో భూగర్భ జలమట్టం ఏ మాత్రం పెరగలేదు. ఫలితంగా వర్షాకాలంలో కూడా ప్రజలకు నీటికి వెతలు తప్పడం లేదు. చాలీ చాలని ట్యాంకర్ నీటితోనే కాలం గడుపుకోవలసి వస్తున్నది. గిద్దలూరు పట్టణంలోని సగం మంది ఇంకా నీటికష్టాలు పడుతూనే ఉన్నారు. నల్లమల అడవిలో కురిసిన వర్షాలకు రెండు మూడుసార్లు సగిలేరులో కొద్దిగా నీరు పారడంతో పట్టణంలోని కొన్ని బోర్లకు నీరు అందుతుండగా ఎక్కువ శాతం బోర్లకు నేటికీ నీరు అందటంలేదు. పట్టణంలో 141 డీప్ బోర్లు ఉండగా కేవలం 45 బోర్లు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. మిగతా బోర్లకు నీరందకపోవడంతో వాటి పరిధిలోని ప్రజలు రెండు మూడు రోజులకు వచ్చే మున్సిపల్ ట్యాంకర్ల మీద ఆధారపడుతున్నారు. వాడుక నీటి కోసం బిందె 3 రూపాయలు చెల్లించి ప్రైవేట్ ట్యాంకర్ల దగ్గర కొనుగోలు చేస్తూ ఇక్కట్లకు గురవుతున్నారు. మిగతా మండలాల్లో సైతం ముప్పైకి పైగా గ్రామాలలో నీటి సమస్య తాండవిస్తున్నది. కొమరోలు మండలంలో తాటిచెర్ల, దద్దవాడ, గుండ్రెడ్డిపల్లి, అల్లీనగరం, బాదినేనిపల్లి, గోపానిపల్లిలో భూగర్భ జలాలు అడుగంటాయి. ఆయా గ్రామాలలో నేటికీ ట్యాంకర్ నీరే దిక్కయింది. కంభం మండలంలో కందులాపురం, సైదాపురం, లింగోజిపల్లి, ఔరంగాబాద్, జంగంగుంట్ల, బేస్తవారిపేట రాచర్ల మండలాల్లోని పలు గ్రామాల్లో నేటికీ చాలీ చాలని ట్యాంకర్ నీటితోనే కాలం గడుపుతున్నారు.



దర్శిలో దాహం..దాహం

అడుగంటిన దర్శి ఎన్ఏపీ చెరువు

అడుగంటిన దర్శి, చందవరం-2 ఎన్ఏపీ చెరువులు
పనిచేయని ఫిల్టర్‌బెడ్లు
పూర్తిగా ఎండిపోయిన కురిచేడు, చందవరం-1 చెరువులు

దర్శి : దర్శి నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. దర్శి, చందవరం-2 ఎన్ఏపీ చెరువు అడుగంటాయి. ఈ స్కీముల పరిధిలోని గ్రామాలకు మూడు రోజులకు ఒకసారి అరకొరగా మంచినీరు సరఫరా చేస్తున్నారు. కురిచేడు, చందవరం-1 చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. ఫిల్టర్ బెడ్ల వద్ద బోర్లు వేసి ఆ నీటిని కొంతమేరకు స్కీం పరిధిలోని గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. భూగర్భజలాలు అడుగంటడంతో బోర్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. ఈ నేపథ్యంలో అనేక గ్రామాల ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. దర్శి ఎన్ఏపీ స్కీం కింద 127 గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం మూడురోజులకు ఒకసారి నీరు విడుదల చేస్తున్నారు. చెరువులో నీరు అడుగంటడంతో ముందు జాగ్రత్త చర్యగా సర్దుబాటు చేస్తున్నారు. ఎన్ఏపీ చెరువులో కేవలం 200 మిలియన్ లీటర్ల నీరుమాత్రమే నిల్వ ఉంది. స్కీం పరిధిలోని గ్రామాలకు రోజుకు 10 మిలియన్ లీటర్ల నీరు అవసరం అవుతుంది. ఈ లెక్కన చెరువులో నిల్వ ఉన్న నీరు కేవలం 20 రోజులకు మాత్రమే వస్తుంది. దర్శి ఎన్ఏపీ నీరు శుభ్రం చేసే ఫిల్టర్‌బెడ్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. చెరువులో అడుగంటిన నీరు రంగు మారినప్పటికి ఫిల్టర్ కాకపోవడంతో అలాగే సరఫరా అవుతోంది. గంగపాలెం, అబ్బాయిపాలెం గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. పెద ఉయ్యాలవాడ, చిన ఉయ్యాలవాడ, త్రిపురసుందరీపురం గ్రామాలకు రామతీర్థం జలాశయం ద్వారా నీరు పంపిణీ చేయవలసి ఉన్నప్పటికి నెలరోజులుగా సరఫరా కావడం లేదు. పై గ్రామాల ప్రజలు పూర్తిగా బోరువాటర్‌పై ఆధారపడి మంచినీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. కురిచేడు చెరువు పూర్తిగా ఎండిపోయింది. స్కీం పరిధిలోని 14 గ్రామాలకు తాగునీటి సమస్య తీవ్రమైంది. ఫిల్టర్‌బెడ్ల వద్ద బోర్లు వేసి అరకొరగా నీరు అందిస్తున్నారు. పడమర గంగవరం, గంగదొనకొండ గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. చందవరం-1 చెరువు పూర్తిగా ఎండిపోయింది. అధికారులు ఫిల్టర్ బెడ్ల వద్ద బోర్లు వేసి దొనకొండ పట్టణానికి మంచినీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో 21 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. చందవరం-1 చెరువు కూడా నీరు అడుగంటడంతో స్కీం పరిధిలోని కనిగిరి, మార్కాపురం తదితర ప్రాంతాలకు అరకొరగా నీరు సరఫరా చేస్తున్నారు. వారం రోజుల్లో ఆ చెరువు కూడా ఎండిపోయే అవకాశం ఉంది. తాళ్లూరు మండలంలోని గ్రామాలకు రామతీర్థం జలాశయం ద్వారా 4 రోజుల కొకసారి మంచినీరు సరఫరా చేస్తున్నారు. మంచినీరు సరఫరా కానీ రోజుల్లో బోరు వాటర్‌పై ఆధారపడుతున్నారు. విఠలాపురంలో రూ.12లక్షలతో నిర్మించిన మినరల్‌వాటర్ ప్లాంట్ ఫిల్టర్ బెడ్లు చెడిపోయి మూలనపడింది. ముండ్లమూరు మండలంలోని గ్రామాలకు కూడా మూడురోజులకు ఒకసారి మాత్రమే మంచినీరు సరఫరా అవుతోంది. దర్శి ఎన్ఏపీ చెరువులో నీరు ఖాళీ అయితే ఆ మండల ప్రజలు కూడా తీవ్ర తాగునీటి సమస్య ఎదుర్కోవలసి వస్తుంది.

ఎండిపోయిన కురిచేడు, చందవరం ఎన్ఏపీ చెరువు



2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్జె కౌంటీని పుషు నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్ల ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకొనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.

అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి

మయోనైజ్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్,



మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.

● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: **పరిశ్రమ సామర్థ్యం:** గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు


What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.
Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.

Days	P	Q
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
   (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
   (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
   (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
   (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
   (1) 134.50 (2) 135 (3) 135.30
   (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
   (1) 138 (2) 87 (3) 127 (4) 327
   (5) None of these
15. 62 74 98 134 182 ?
   (1) 232 (2) 233 (3) 222 (4) 223
   (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
   (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
   (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
   (1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
   (5) None of these
18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
   (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
   (3) 12 litres/min (4) 16 litres/min
   (5) $\frac{27}{2}$ litres/min



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   $\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
   $\Rightarrow 175 - 320 + ? = 60$
   $\Rightarrow ? = 320 + 60 - 175 = 205$
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   $\Rightarrow ? = 7839 \div \frac{7}{100} \times 880 + 618$
   $= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
   $= 127.25 + 618 = 745.25 \approx 744$
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
   $\approx 50 \times 27 \div 30 = 45$
4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
   $\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
   $= \frac{1}{7}(6785 + 996.44)$
   $= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   $\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
   $\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
   $\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.
7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.
8. (2) Required average
   $= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
   $= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.
9. (4) Required average
   $= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km
10. (2) Required difference
   $= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
   16 37 75 140 **247** 416
   +21 +38 +65 +107 +169
   +17 +27 +42 +62
   +10 +15 +20
12. (1) The number series is :
   $1^3 + 7^2 = 50$
   $2^3 + 6^2 = 44$
   $3^3 + 5^2 = 52$
   $4^3 + 4^2 = 80$
   $5^3 + 3^2 = 134$
   $6^3 + 2^2 = 220$
   $7^3 + 1^2 =$ **344**
13. (4) The number series is :
   1115 608 355 229 166.5 **135.75**
   –507 –253 –126 –62.5 –30.75
   +254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
   $220 + (1)^3 = 219$
   $219 + (2)^3 = 223$
   $223 + (-3)^3 = 196$
   $196 + (4)^3 = 212$
   $212 + (-5)^3 =$ **87**
15. (5) The number series is :
   62 + 12 = 74
   74 + (12 × 2) = 98
   98 + (12 × 3) = 134
   134 + (12 × 4) = 182
   182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
   ∴ Amount of milk = 40 litre & water = 16 litre
   He replaces 21 litre milk and water mixture.
   Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
   New amount of milk = (40 – 15) = 25 litre
   New amount of water = (16 – 6) = 10 litre
   He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
   Amount of milk added = 9 litre
   Amount of water added = 6 litre
   Amount of honey added = 6 litre
   New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
   It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
   Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
   So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
   $\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
   $\Rightarrow a : b = 1 : 1$
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
   Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600
   Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
   = ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
   Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
   Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
   $\Rightarrow 8(2a - b) = 60$
   $\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
   Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
   Thus, the flow rate of outlet becomes greater than the inlet.
   $\Rightarrow 1.5\, b \geq 2\, a$
   $\Rightarrow b \geq \frac{4a}{3}$
   Thus, minimum $b = \frac{4a}{3}$
   Substituting in equation (i)
   $\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow a = \frac{45}{4}$ litres/min
   $= 4 \times \frac{45}{12} = 15$ litres/min
   Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఎ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: **77**
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **50**
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఎ/ బిసిఎ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

రామచంద్రకోటలో పశువైద్య శిబిరం

పెద్ద దోర్నాల: రామచంద్రకోట గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు నందన, రాము పశువులకు పరీక్షలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందన మాట్లాడుతూ రామచంద్రకోట గ్రామాన్ని దత్తత తీసుకున్నందున నెలలో మొదట శనివారం పశువులకు, మేకలకు, గొర్రెలకు వైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్న ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నీటి సమస్య ఉన్న గ్రామాల గుర్తింపు

డ్వామా పీడీ పోలప్ప

ఎర్రగొండపాలెం : నీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించాలని డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పోలప్ప ఎంపీడీవో, తహసీల్దార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలను ఆదేశించారు. తాగునీటి సమస్యపై శనివారం మండల పరిషత సమావేశం హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీప్ బోర్లులో భూగర్భ జలాలు అడుగంటి పోయిన గ్రామా లను గుర్తించి గ్రామాల వారీగా జనాభాను బట్టి ట్యాంకర్లతో నీటిని సరఫరాకు మండల కమిటీ తీర్మానించి జిల్లా కార్యాలయానికి పంపించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవరెడ్డి మాట్లాడుతూ మండల కమిటీ తీర్మానం పంపించిన వెంటనే ట్యాంకర్ల సరఫరాకు అనుమతి ఇస్తామని తెలిపారు. వరల్డ్ బ్యాంక్ తాగునీటి పథకం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఖాళీ అయిన విషయం ముందుగా స్థానిక ఏఈలు, కాంట్రాక్టరు సమాచారం ఇ వ్వలేదని, ముందుగా సమాచారం ఇస్తే నీటి సమస్య నివారణకు ట్యాంకర్లు ఏర్పాటు చేసేవారమన్నారు. సర్పంచులు, కార్యదర్శులు గ్రాయాలరే ఎన్ని ట్యాంకర్ల నీరు అవసరమో జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఎర్రగొండపాలెం గ్రామ పంచాయతీకి 130 ట్యాంకర్లు నీరు అవసరం ఉంటుందని వారు తెలిపారు. అనంతరం 15 వార్డులో నీటి ట్యాంకరును ఎస్ఈ సంజీవరెడ్డి, పీడీ పోలప్ప ప్రారంభించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీడీ వెంటేశ్వర్లు, దోర్నాల ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి పనుల నిర్వహణ, బిల్లులు చెల్లింపు సక్రమంగా జరగాలని, కొలతల ప్రకారం పనులు చేపట్టాలని లేకుంటే ఫీల్డ్ ఉద్యోగులు, సాంకేతిక సహాయకులపై చర్యలు తప్పవని డ్వామా పీడీ పోలప్ప హెచ్చరించారు. ఉపాధి పనులపై ఆయన ఆ శాఖ ఉద్యోగులతో సమీక్షించారు.



ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఈ సంజీవరెడ్డి, పీడీ పోలప్ప

తల్లిపాల వారోత్సవాలు

త్రిపురాంతకం: డీవీఎన్ కాలనీలో తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాలు ప్రాముఖ్యత, పౌష్టికాహారం, వ్యాధినిరోధక టీకాలపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్త జడ్. వజ్రమ్మ, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులపై కేసులు

ఎర్రగొండపాలెం: హైవే రోడ్డుపై శనివారం సీఐ డీ.మల్లికార్జునరావు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ.1500 జరిమానా విధించారు. వాహనాలకు అవసరమైన పత్రాలు లేకపోవడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడంపై కేసులు నమోదు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీఐ తెలిపారు.

చంద్రన్న బీమా అందజేత

త్రిపురాంతకం : దువ్వలి గ్రామానికి చెందిన కన్నెబోయిన రమేష్ చంద్రన్న బీమాలో పేరు నమోదు చేసుకొని అనారోగ్యంతో మృతి చెందటంతో వెలుగు ఆధ్వర్యంలో రూ.5 వేల చంద్రన్న బీమా నగదును బీమా మిత్ర గురవమ్మ బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. మిగిలిన నగదును త్వరలో అందజేస్తామని ఆమె తెలిపారు.

భవన కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

త్రిపురాంతకం : 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.3 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండు చేశారు. త్రిపురాంతకంలోని బలిజ అన్నదాన సత్రంలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మికుల శిక్షణా తరగతుల్లో శనివారం వారు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న విజయమని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు గ్రాడ్యుటీ లక్ష ఇవ్వాలన్నారు. కార్మిక సంఘం పోరాటాలు చేస్తుందని ఈ సంఘం ద్వారా అనేక సంక్షేమ పథకాలు సాధించుకున్నామని, రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికులు ఉంటే ఇప్పటికి 17.50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుగా చేరారని, మిగిలిన 32.50 లక్షల మంది సభ్యులుగా చేర్చాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున, ట్రైనింగ్ నిర్వాహకులు ఆవుల యోగయ్య, ఎం.శ్రీనివాసులు, మాబు, లాలుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పెద్దారవీడు: పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం వృక్ష సంపదను పెంచాలని ఎంఈవో సీహెచ్‌పీ వెంకటరెడ్డి అన్నారు. పెద్దారవీడు, దేవరాజుగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వై. సత్యనారాయణ, వై.వెంకట రామిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంఈవో వెంకటరెడ్డి, ఫారెస్టు రేంజి ఆఫీసర్ డి.రోహిణి కుమారి, డిప్యూటీ ఫారెస్టు ఆఫీసర్ లక్ష్మి తులసి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 33 శాతం అడవులను పెంచటానికి అందరూ కృషి చేయాలన్నారు. లేకుంటే భవిష్యత్‌లో ఎడారిగా మారుతుందన్నారు. అనంతరం పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి శేఖర్‌రెడ్డి, ఎస్.వేణు, వెంకటేశ్వర్లు, ఎం.ఏసోబు, నారు వెంకటేశ్వర్లు, నారు రామచంద్రారెడ్డి, ఎంఐఎస్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

9 నుంచి కాంప్లెక్స్ సమావేశాలు

త్రిపురాంతకం: ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు, ఈ నెల 9, 10 తేదీల్లో, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు 11వ తేదీన కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎంఈవో కేటీ మల్లికార్జున్ నాయక్ అన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి గణన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని దీనిలో భాగంగా మండలంలో ప్రజాసాధికార సర్వేలో ఉండి బడులలో లేని విద్యార్థుల సంఖ్య 1924గా ఉందన్నారు. వీరందరి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ పాఠశాలలకు యూనిఫాంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో సూచించారు. మొదటి ఫార్మెటివ్ టెస్ట్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలో మొక్కలు నాటించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించాలన్నారు. ఆధార్ సీడింగ్ మళ్లీ ఓపెన్ చేశారని, విద్యార్థుల వివరాలను వెంటనే నమోదు చేయాలని అన్నారు. బదిలీలో వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు పాఠశాలలోని బకాయిలను చెల్లించి చార్జిని అప్పగించాలన్నారు.

అనంతరం రెమిడియల్ టీ చింగ్ పుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖరరెడ్డి, బీమ శేఖరరావు, సుబ్బారావుతోపాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

భవన కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

త్రిపురాంతకం : 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.3 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. త్రిపురాంతకంలోని బలిజ అన్నదాన సత్రంలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మికుల శిక్షణా తరగతుల్లో శనివారం వారు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న విజయమని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు గ్రాడ్యుటీ లక్ష ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున, ట్రైనింగ్ నిర్వాహకులు ఆవుల యోగయ్య, ఎం.శ్రీనివాసులు, మాబు, లాలుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథునికి పూజలు

పెద్దారవీడు: రాజంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ గొడ్రాలి కొండ తిరుమలనాథ స్వామికి శనివారం అర్చకులు భవాని ప్రసాదు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

794 కుటుంబాలకు ప్రధానమంత్రి గృహాల మంజూరు

పుల్లలచెరువు : ప్రజాసాధికార సర్వే ఆధారంగా ఇళ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మండలంలోని రచకొండ, ముటుకుల గ్రామ పంచాయతీల్లో 794 కుటుంబాలకు గృహాలు మంజూరు కానున్నట్లు హౌసింగ్ ఏఈ రమణ మూర్తి తెలిపారు. శనివారం మండలంలోని రచకొండ, ముటుకుల గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారుల ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల మంజూరు చేస్తుందని పేదలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్ళ నిర్మాణం చేపడుతామని అన్నారు. రాచకొండలో 370 మందికి గాను 360, ముటుకులలో 453కి 434 మందిని బహిరంగ కార్యక్రమంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోఎంఆర్ఐ సుబ్బారావు, ఎంపీడీవో సూపర్‌డెంట్ గంగాధర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు,ముటుకుల సర్పంచి ఈదెయ్య, ఎంపీటీసీ నర్సమ్మ, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ర్యాలీ

త్రిపురాంతకం : చైనా వస్తువులకు వ్యతిరేకంగా మండల కేంద్రమైన త్రిపురాంతకంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. సమరసత ఫౌండేషన్, హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. చైనా వస్తువుల బహిష్కరణ, భారత్‌కు రక్షణ విదేశీ వస్తువులు వద్దు- స్వదేశీ వస్తువులు ముద్దు అనే నినాదాలు చేస్తూ ప్రకార్డులను ప్రదర్శించారు. అనంతరం తహశిల్దార్ జి. జయపాల్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో హిందు ధర్మపరిరక్షణ ట్రస్ట్ జిల్లా సభ్యులు వై. ధనుంజయరావు, యస్‌యస్‌యఫ్ ధర్మ ప్రచారక్ కె.వి. రమణారెడ్డి, కార్యకర్తలు డి. బ్రహ్మం, కోటి, శేషు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెద్దారవీడు: తోకపల్లి గ్రామం వద్ద కారు - ఆటోను ఢీకొన్న సంఘటన శనివారం జరిగింది. ఈ సంఘటనలో లింగాల లింగమ్మ, డుమాముల నర్స మ్మకు గాయపడ్డారు. తోకపల్లి నుంచి కొచ్చర్లకోటకు వెళ్తున్న ఆటోను కంభం పాడు నుంచి మార్కాపురం వస్తున్న కారు ఢీకొట్టగా వారు గాయపడ్డారు.

గ్రామ సభలకు పిలవడం లేదు

పుల్లలచెరువు :దళిత ప్రజాప్రతినిధులమని పంచాయతీలో జరిగే గ్రామ సభలకు అభివృద్ధి కార్యాక్రమాలకు తమను పిలువడంలేదని రచకొండ ఎంపీటీసీ బి. ఠాగూర్‌నాయక్,సర్పంచి కె. సుబ్బమ్మ లు ఆరోపించారు.శనివారం చరకొండ పంచాయతీలో జరిగిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామ సభలకు స్థానిక ఎంపీటీసీ,సర్పంచికి ఆహ్వానం లేకుండానే సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు అందుబాటులో వున్న మండల అభివృద్ధి అధికారి కనిసం సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ జరుపడం తమను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రేషన్‌కార్డులు, మరుగుదొడ్ల, తాగునీరు, రోడ్లు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోవడంలేదని అన్నారు.తమకు జరిగిన అవమానం పై అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సామూహిక సీమంతాలు

పెద్దారవీడు: బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని రూరల్ సీడీపీవో రమిజాభాను అన్నారు. శనివారం చట్లమిట్ల, ప్రగళ్ళపాడు, రామాయపాలెం అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిపాల విశిష్ఠతను తెలిపారు. ఆరు నెలలపాటు పాలు ఇవ్వాలన్నారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం.అన్నపూర్ణ, ఐవీఎన్ కృష్ణవేణి, కార్యకర్తలు, ఆ యాలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

తర్లుపాడు: స్థానిక హిందు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీటీసీ సభ్యుడు షేక్ అక్బర్ అలీ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగారు. జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో ఏజెన్సీలు వారానికి 3 గుడ్లు పెట్టేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, హిందు పాఠశాలలో మధ్యాహ్న భోజనం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నందిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలు పరులపాలు

- **లబ్ధిదారులకు తప్పని సంచార జీవనం**

తర్లుపాడు: ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టినా అవి సక్రమంగా సద్వినియోగం కాకపోవడంతో లబ్ధిదారుల జీవనం మారడం లేదు. భూముల పంపిణీ, అసైన్డ్ భూముల అభివృద్ధి తదితర పథకాల ద్వారా పేదలకు చేయూతనివ్వడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలించడం లేదు.

ఒకొక్కరికీ 3 ఎకరాల పొలం ఉన్నా వాటిని సాగులోకి తెచ్చే సౌకర్యం లేక సంచారులు తిరిగి పాత జీవనం వైపు మొగ్గుతున్నారు. మండలంలోని నాగెళ్ళముడుపులో 300 గంగిరెద్దుల కుటుంబాలు ఉన్నాయి. వీరు నిరుపేదలు. డుండుం బసవన్న ఆటే వారికి బతుకుబాట. వీరి సంచార జీవనాన్ని నిలిపివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 3 ఎకరాల చొప్పున సుమారు 100



బీడు భూములు, నిరుపయోగంగా ఉన్న బోరు (ఇన్‌సెట్‌లో)

కుటుంబాల వారికి భూ పంపిణీ చేశారు. 2004లో నెదర్లాండ్ పథకం ద్వారా సుమారు రూ.25 లక్షలతో భూముల అభివృద్ధి చేశారు. వీరి భూములలో 16 బోర్లు వేసి విద్యుత్ లైనును, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలో తిరుమల బాలయ్య, తిరుమల పెద్ద నాగయ్య, నల్లబోతుల వీరస్వామి, నల్లబోతుల చిన్న వీరస్వామి, మద్దిలేటి, నల్లబోతుల చిన్న నాగభూషణం, సుబ్బయ్య, దుర్గమ్మ, తిరుమల పిచ్చయ్య, చిన్న లింగయ్య తదితర భూములలో బోర్లు వేశారు. అప్పట్లో వ్యవసాయం చేసినప్పటికీ కరువు కాటకాలతో పంటలు పండక, పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర రాకపోవడంతో గంగిరెద్దుల ఆటే లాభసాటిగా ఉండటంతో తిరిగి వీరు సంచారాన్ని ప్రారంభించారు. ఇదే అదునుగా భావించిన కొందరు దుండగులు పైపులైన్లను, విద్యుత్ తీగలను, విద్యుత్ మోటార్లను అపహరించుకుపోయారు. మరలా గంగిరెద్దుల వారు గ్రామానికి వచ్చి తమ భూముల్లో ఏర్పాటు చేసిన బోర్లు లేకపోవడంతో వీరికి పంపిణీ చేసిన భూములు బీడు భూములుగా మారిపోయాయి. ప్రభుత్వ ధనం కూడా బూడిదలో పోసిన పన్నీరు అయింది.

చేయూతనిస్తే సాగు చేస్తాం

ప్రభుత్వం చేయూతనిస్తే సంచార జీవనం మాని భూములు సాగులోకి తెస్తాం. ఉపాధి పనుల ద్వారా భూములను అభివృద్ధి చేసి విద్యుత్ లైన్లు, మోటార్లు ప్రభుత్వం మంజూరు చేస్తే బంజరు భూములను సాగు చేసి జీవనం సాగిస్తాం. సాగిస్తామన్నారు.

- నల్లబోతుల వీరస్వామి

నేటి నుంచి గురు రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

మార్కాపురంవన్‌టౌన్: గురు రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసి ఉన్న రాఘవేంద్ర స్వామి 346వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం నుంచి నిర్వహిస్తున్నట్లు బృందావన సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కొత్తా లక్ష్మినారాయణ, మొగిలి లక్ష్మి సుబ్బయ్యలు శనివారం ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ ఆదివారం సాయంత్రం గణపతిపూజ, గోపూజ, 7న చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేస్తారని తెలిపారు. 8న పూర్వారాధన, 9న మధ్యారాధన, 10న రథోత్సవం, 11వ తేదీ సుజ్ఞానేంద్ర తీర్థాల ఆరాధన సందర్భంగా అన్న సంతర్పణ నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

రేపు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

మార్కాపురంవన్‌టౌన్: పట్టణ పెన్షనర్లు, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఈ నెల 7వ తేదీ విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్ష, అసోసియేట్ అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి బాల సుబ్బారావు, పి.జయరావు శనివారం ప్రకటనలో తెలిపారు.

పోటీ పరీక్షల్లో పాల్గొనాలి

మార్కాపురంవన్‌టౌన్: విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనటం ద్వారా సృజనాత్మకత, పోటీతత్వం పెంపొందించుకోవచ్చునని జీఎంఆర్ పాఠశాల కరస్పాండెంట్ జీవీ మల్లికార్జునరెడ్డి అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మానవ మనుగడ, వృక్షాల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఫారెస్టు బీట్ ఆఫీ సర్లు షేక్ ఫక్రుద్దీన్, షేక్ మహమ్మద్ అన్వర్, టి. బాలాకుమారి, బీట్ ఆఫీసర్లు రవికుమార్, గురవయ్య, నాగమణి, సోమశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

పొదిలి : గురవాయపాలెం సమీపంలో మూసీ వాగు వద్ద పేకాట ఆడుతున్న నలుగురిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎస్. సుబ్బారావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3,500 నగదు స్వాధీనం చేసుకున్నారు.

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస - వైశాకం
రాధాకృష్ణ - డిజె
సాయిబాలాజి - ఫిదా
విశ్వేశ్వర - దండుపాళ్యం-2
జగదీశ్వరీ - గౌతమ్‌నంద
విజయా - నిన్ను కోరి

పొదిలి

వెంకటేశ్వర - ఫిదా
హరికృష్ణ - గౌతమ్‌నంద
రాఘవేంద్ర - పటేల్ ఎస్ఐఆర్

పేదల సంక్షేమమే ధ్యేయం

చంద్రన్న బీమా ప్రీమియం చెల్లించిన మాజీ ఎమ్మెల్యే కందుల



మాట్లాడుతుడన్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం: ప్రజలంతా సంతోషంగా ఉండాలనే ధ్యేయంతోనే తెలుగుదేశం పార్టీ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మెప్మా కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కందులకు సన్మానసభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని లక్షా 32 వేల మందికి చంద్రన్న బీమా ఇన్సూరెన్సు ప్రీమియం మొత్తాన్ని ఆయన చెల్లించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు శాసనాల వీరబ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కందుల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరాలన్న లక్ష్యంతో తాను పనిచేస్తున్నానన్నారు. చంద్రన్న బీమాపై అవగాహన లేక, దాని ఆవశ్యకత తెలియక అతి స్వల్ప ప్రీమియాన్ని సైతం కట్టడం లేదని, పేదలకు ఎంతో భరోసా ఇచ్చే ఈ పథకంలో అర్హుల తరఫున ప్రీమియం మొత్తాన్ని తాను చెల్లిస్తున్నానని తెలిపారు. రైతుల సమస్యలపై కూడా దృష్టి పెట్టి వారికి రావాల్సిన 18.68 లక్షల పంట నష్ట పరిహారం కూడా ఇప్పించేందుకు కృషి చేశామన్నారు. ఇటీవల ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాబ్‌మేళాలో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా త్వరలో వరుణ యాగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం 12 మందికి బీమా చెక్కులను ఆయన పంపిణీ చేశారు. చంద్రన్న బీమా చెల్లించిన కందులను మహిళలు సత్కరించారు. సభలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్, టీడీపీ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, గఫార్ ఖాన్, షేక్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు మరువద్దు

మార్కాపురంవన్‌టౌన్: ఫ్యాషన్ల మోజులో పడి బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం మరవవద్దని ప్రముఖ గైనకాలజిస్ట్, 3వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అన్నారు. 3వ వార్డులోని పాఠశాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శనివారం అర్బన్ సీడీపీవో లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ తల్లిపాలలో పోషకవిలువలు అధికమన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు రమిజాబీ, నీలోఫర్, ప్రధానోపాధ్యాయులు రాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, రజని, ఆయాలు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరిస్తా

మార్కాపురంవన్‌టౌన్: పట్టణంలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు వెయ్యి అడుగుల లోతుకైనా బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున, కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. మార్కాపురం చెరువులో నూతనంగా వేస్తున్న 19 బోర్లను శనివారం పరిశీలించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మార్కాపురంవన్‌టౌన్: ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్, మెకానికల్ విద్యార్థులకు ఆటో క్యాడ్, జీఈఎస్ అంశాలపై రెండు రోజుల వర్క్‌షాపు శనివారం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఏఆర్ఐ లిమిటెడ్ సీనియర్ ట్రైనర్ ఎం.యాకోబు శిక్షణ ఇస్తూ విద్యార్థులు ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఆచరణలో వాటిని అమలు చేయాలన్నారు. ఏ విషయమైన ఆసక్తి పెంచుకుంటే అవగాహన దానంతట అదే వస్తుందన్నారు. త్రీడి, మాడలింగ్స్, ఈఎస్, గూగుల్, మ్యాప్స్ ఏ విధంగా తయారు చేయాలి, వాటిని ఏవిధంగా ఇన్‌సెర్ట్ చేయాలి, రియల్ టైమ్ ప్రాజెక్ట్స్ ఎలా రూపొందించాలి మొదలగు విషయాలపై కంప్యూటర్ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ నాగ శ్రీనివాస్, సివిల్, మెకానికల్ విభాగాధిపతులు డి.త్రిమూర్తినాయక్, వి.పురుషోత్తం, అధ్యాపకులు కిట్స్, జార్జి, ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చైనా వస్తువులు బహిష్కరిద్దాం

మార్కాపురంవన్‌టౌన్: చైనా వస్తువులను బహిష్కరించాలని పిలుపునిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. దేశ రక్షణ కోసం చైనా వస్తువుల బహిష్కరణకు యువత ముందుకు రావాలని నాయకులు సతీష్ రెడ్డి, శ్రీనివాసులు, అశోక్‌రెడ్డి అన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ ఆరోపణలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పొదిలి : మండలంలో జరగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఆరోపణలు దిగ్గుతున్నారని పలువురు మండల టీడీపీ నాయకులు ఆరోపించారు. శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే మార్కాపురం టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి కృషి చేస్తుంటే తాము చేస్తున్నామంటూ వైసీపీ నాయకులు డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

పొదిలి ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు కందుల చొరవ తీసుకొని సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు కోసం రూ.96కోట్లతో ప్రతిపాదనలు చేయించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆరోపించడం అర్థరహితమన్నారు. పార్టీలకు అతీతంగా పక్కాగృహాలు, పెన్షన్లు మంజూరు చేశామని చెప్పారు. సమావేశంలో టీడీపీ అధ్యక్షుడు కాటూరి పెదబాబు, మాజీ అధ్యక్షుడు వై. వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శులు ఎ.యలమంద, కామనూరి వెంకటనరసింహం, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు డాక్టర్ ఇమాంసా, రసూల్, ముల్లా ఖుద్దూస్, పట్టణ అధ్యక్షుడు షేక్ జిలానీ, మండల నాయకులు యాసిన్, కల్లూరి సోమయ్య, తలమళ్ళ వెంకట్రావు, పులి వెంకటేశ్వరరెడ్డి, అన్నవరం చంద్ర పాల్గొన్నారు.

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం



అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!

జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.


2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

నవ్వుల్ నవ్వుల్

సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

```
f r l e n d s k f l n s
o t o g e t h e r u s n
r o m r w a a b v y u i
e g j l l t r u s t r e
v h m u r t e v f w q b
e b v t e h j n r e p u
r p o l h c b n l d i d
l i s n y a u c o z z d
p r e w n r d m v v c y
l o y e l i s t e n s s
b e c z i n s h a m u l
t t l a u g h t e r n e
```

a cupcake for the teacher

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

ఒంగోలు నుంచే తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. అందుకే ఆయన ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనట్లు తెలియగానే యావత్ ప్రజానీకం రాజకీయాలకతీతంగా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది.

వెంకయ్యనాయుడు స్వగ్రామం నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతం అయినప్పటికీ ఒంగోలు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయడం ద్వారా ఆయన ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం జరిగింది. అప్పటి నుంచి తన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఆయన జిల్లాతోనూ, ఇక్కడి ప్రజలతోనూ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. తొలినుంచి ఆర్ఎస్ఎస్‌లో పనిచేస్తూ ఏబీవీపీ నేతగా తొలుత నెల్లూరులోనూ, ఆ తర్వాత విశాఖపట్నం యూనివర్శిటీలోనూ గుర్తింపు పొందిన వెంకయ్యనాయుడు జైఆంధ్ర ఉద్యమంలో పాల్గొని ఎమర్జెన్సీలో జైలు జీవితం గడిపారు. జైలు నుంచి వచ్చిన అనంతరం 1977లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వెంకయ్యనాయుడు ఒంగోలు పార్లమెంటు స్థానం నుంచి జనతా పార్టీ తరఫున పోటీ చేశారు. అప్పటికే జై ఆంధ్ర ఉద్యమ నాయకుడిగా, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా ప్రజల్లో ఉన్న గుర్తింపునకుతోడు తన వాగ్దాటితో ప్రజలను ఆకట్టుకున్నారు. వివిధ కారణాలతో ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి చెందినప్పటికీ తన రాజకీయ భవిష్యత్‌కు గట్టి పునాది వేసుకున్నారు. అనంతరం 1978, 1983లలో ఉదయగిరి ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంకయ్యనాయుడు బీజేపీలో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అనేక పదవులు నిర్వహించారు. ఆ సమయంలో తరచూ జిల్లాలో పర్యటించారు. ఈ క్రమంలో మరోసారి 1989లో బాపట్ల పార్లమెంట్‌కు టీడీపీ మద్దతుతో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పట్లో బాపట్ల పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో మన జిల్లాలోని చీరాల, పర్చూరు, మార్టూరు, అద్దంకి నియోజకవర్గాలు ఉండగా టీడీపీకి చెందిన ఆ ప్రాంత నేతలు, కార్యకర్తలు వెంకయ్య విజయం కోసం శ్రమించి పని చేశారు. నాటి రాజకీయ పరిస్థితుల్లో ఆయన ఓటమి చెందారు. అయినప్పటికీ జిల్లా ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. ఇటీవల కన్నుమూసిన బీజేపీ నేత బత్తిన నరసింహారావుకు వెంకయ్య నాయుడు అత్యంత సన్నిహితంగా ఉండేవారు. అలాగే జిల్లాలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ముఖ్యులందరితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. వెంకయ్యనాయుడుతో పాటు 1978లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికైన జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ కరణం బలరాం మధ్య సాన్నిహిత్యం కొనసాగుతోంది. టీడీపీ జిల్లా అధ్యక్షుడైన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కుటుంబంతో వెంకయ్య బంధుత్వం ఉంది. ఎమ్మెల్సీ మాగుంట శ్రీనివాసులరెడ్డితోనూ ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి.

బీజేపీ నేతగా ఉన్నా, ప్రభుత్వంలో కీలక మంత్రి స్థానంలో ఉన్నా జిల్లా అభివృద్ధికి వెంకయ్య నాయుడు తనవంతు సహాయ సహకారాలు అందించేవారు. రెండు మాసాల క్రితం కేంద్రమంత్రి హోదాలో వెంకయ్య నాయుడు జిల్లాలో పర్యటించారు. కిమ్స్ వైద్యశాల ప్రారంభంలో పాల్గొన్నారు. సబ్‌కాత్-సబ్‌వికాస్ కార్యక్రమానికి హాజరు కావడమే కాక ఇక్కడి ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించి సంబంధిత వ్యక్తులను అందరినీ కలుసుకున్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో వెంకయ్యనాయుడుకు ఘన సన్మానం జరిగింది. కాగా ఒంగోలు నుంచి ప్రత్యక్ష రాజకీయాలు ప్రారంభించి బీజేపీ జాయతీ స్థాయి నేతగా ప్రత్యేక గుర్తింపు పొందిన వెంకయ్య నాయుడు తాజాగా భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం పట్ల జిల్లా ప్రజలందరిలోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో నిబద్ధత,నిరంతర శ్రమతో వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగారని ఎమ్మెల్సీ కరణం బలరాం పేర్కొన్నారు. రాజకీయాలలో కొనసాగే నేటి తరానికి వెంకయ్యనాయుడు అదర్శనీయమన్నారు. వెంకయ్యనాయుడుకు బలరాం శుభాకాంక్షలు తెలిపారు.



ఒంగోలులో వెంకయ్య నాయుడు పౌరసన్మానంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు (ఫైల్‌ఫొటో)

శిద్దా శుభాకాంక్షలు

ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్య నాయుడు ఎన్నికపై రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు వ్యక్తి, ప్రత్యేకించి జిల్లాతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న వెంకయ్య నాయుడు ఆ పదవికి ఎన్నిక కావడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.


శస్త్ర చికిత్స చేయించుకున్న మహిళను పరీక్షిస్తున్న వైద్యాధికారి డాక్టర్ నాగభూషణం

అద్దంకిలో ప్రారంభమైన కు.ని. ఆపరేషన్‌లు

అద్దంకి : అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రారంభమయ్యాయి. ఏడాదిగా ఇక్కడ శస్త్ర చికిత్సలు నిలిచిపోయి మహిళలు పడుతున్న ఇబ్బందులపై ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో 'వసతులు ఫుల్.. ఆపరేషన్‌లు నిల్' అన్న శీర్షికన ఈనెల 2న కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు ఆపరేషన్‌ల పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నాగభూషణం, డాక్టర్ శశికాంత్, దర్శి ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డాక్టర్ రాధాకృష్ణ శనివారం ఓ మహిళకు కు.ని ఆపరేషన్ చేశారు. వైద్యశాలలో ఓపీల సంఖ్య ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టనున్నట్లు డాక్టర్ నాగభూషణం తెలిపారు. త్వరలో ఆసుపత్రికి మరో ఇద్దరు వైద్యులు వస్తారన్నారు. ఆ తర్వాత ప్రతి రోజూ శస్త్ర చికిత్సలు చేస్తామని చెప్పారు.

మూగ జీవాలకు మందుల్లేవ్!

ఒంగోలు నగరం : వాతావరణంలో మార్పులతో పశువులు వివిధ రకాల జబ్బుల బారిన పడుతున్నాయి. వైద్యశాలలకు వచ్చే పశువుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అందుకు అనుగుణంగా మందులు అందుబాటులో లేకపోవడం సమస్యగా మారింది. సాధారణంగా పశు వైద్యశాలలకు ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి మందులు సరఫరా చేస్తుంది. ఇలా ఈ ఏడాది మార్చిలో మందులు వచ్చాయి. ఐదు నెలలవుతున్నా తిరిగి సరఫరా చేయలేదు. బడ్జెట్ విడుదలలో జాప్యం కావడం ఇందుకు కారణమైంది. దీంతో వైద్యశాలల్లో మందుల నిల్వలు నిండుకున్నాయి. దీంతో పశువులకు ఏ చిన్న జబ్బు వచ్చినా వైద్యులు చీటీ రాసి ఇచ్చి బయట కొనుగోలు చేయండని సెలవిస్తున్నా



రు. ఇది పశుపోషకులకు భారంగా మారింది.

జిల్లాలో తొమ్మిది వెటర్నరీ డిస్పెన్సరీలు, 27 ఏరియా వైద్యశాలలు, 126 పశు వైద్యశాలలు 126 ఉన్నాయి. వీటితోపాటు మరో 72 రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లు నడుస్తున్నాయి. వీటికి మూడు నెలలకు ఒకసారి రూ. 56 లక్షల విలువైన మందులు సరఫరా జరగాల్సి ఉంది. గతంలో ప్రభుత్వం ఇదేవిధంగా నిధులు కేటాయించింది వీటితో మందులు కొనుగోలుచేసి ఆసుపత్రులకు సరఫరా చేసేవారు. కానీ ఈ ఆర్థిక సంవత్సరం మందుల బడ్జెట్‌లో భారీ కోత విధించారు. గతంలో మూడు నెలలకు రూ. 56 లక్షల బడ్జెట్ ఉండగా దాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 35లక్షలకు తగ్గించారు. ఈ నిధులు కూడా ఆలస్యంగా విడుదలయ్యాయి. దీంతో మందుల కొరత ఏర్పడి పశుపోషకులు బయట కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పశువులు, గొర్రెలు, మేకలకు ఎక్కువగా ఈ సీజన్‌లో జబ్బులు వస్తుంటాయి. దీంతో పశు వైద్యశాలలకు తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఉదయం 8 గంటలకే వైద్యశాలల ముందు పశువులు, జీవాలను తోలుకు వచ్చి పోషకులు వైద్యం కోసం ఎదురు చూస్తున్నారు. వైద్యులు అందుబాటులో ఉన్నా మందులు లేక పోవటంతో పశుపోషకులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రకాల మందులు బయట దుకాణాల్లో రూ. వందల్లో ఉండటంతో వాటి కొనుగోలు భారంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన మందులను సరఫరా చేయాలని పశుపోషకులు కోరుతున్నారు.



తాళం తీస్తే తెలిసిపోతుంది!

ఇంటి దొంగలకు పోలీసుల కళ్లెం

ఒంగోలు, చీరాలలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ప్రారంభం

వివరాలు వెల్లడించిన ఎస్పీ సత్య ఏసుబాబు

ఒంగోలు క్రైం : సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో పోలీసు శాఖ మరో అడుగు ముందుకేసింది. ఇంటి దొంగల ఆట కట్టించేందుకు ఆధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్నెట్ ద్వారా ఇంటి భద్రత కల్పించేందుకు జిల్లాలో ఏపీ పోలీస్ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ఎంఎస్) అమలుకు శ్రీకారం చుట్టింది. తొలుత ఒంగోలు, చీరాలలో దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. యాప్ డౌన్ లోడ్ నుంచి సిస్టం మానిటరింగ్ వరకు పోలీసు శాఖ ఉచితంగా సేవలు అందిస్తుంది.

రాష్ట్రవ్యాప్తంగా తాళం వేసిన ఇళ్లను దొంగలు టార్గెట్ చేస్తున్నారు. చోరీలకు తెగబడుతున్నారు. ఈ నేపథ్యంలో సాంకేతిక పరి జ్ఞానం ద్వారా దొంగల భరతం పట్టడంతోపాటు, ఇళ్లకు భద్రత కల్పించేందుకు పోలీసు శాఖ సిద్ధమైంది. అనంతపురం జిల్లాలో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను తొలుత అమలు చేసింది. అక్కడ ఉత్తమ ఫలితాలు రావడంతో అన్ని జిల్లాల్లో ఈ విధానం అమలుకు ఉపక్రమించింది.

రిజిస్ట్రేషన్ ఇలా..

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అవసరమైన వారు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో మొబైల్ అప్లికేషన్ ద్వారా ముందు పేరు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటికి తాళం వేసే ముందు ఆండ్రాయిడ్ మొబైల్‌లోని గూగుల్ ప్లేస్టోర్‌కు వెళ్ళి ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తరువాత ఇంటి అడ్రస్, సెల్ నెంబరు నమోదు చేయాలి. ఈ ప్రక్రియ అంతా సంబంధిత ఇంటి లోపల ఉండే చేయాలి. బయట ఉండి చేయకూడదు. ఆ తర్వాత వారి ఫోన్‌కు ఓటీపీ నంబర్‌తో యూజర్ ఐడీ వస్తుంది. ఎప్పుడైనా ఊర్లకు, యాత్రలకు వెళ్లే సమయంలో ఈ యూజర్ ఐడీతో యాప్‌లోని రిక్వస్ట్ పోలీస్ వాచ్ ద్వారా మీరు ఏ రోజు ఊరు వెళ్తున్నది తెలియజేస్తే వెంటనే పోలీసులు మీ ఇంటికి వస్తారు. సీసీ కెమెరాలు, మోడమ్ ఏర్పాటు చేస్తారు. దాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు.


ఎల్‌హెచ్ఎంఎస్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ ఏసుబాబు, పోలీసు అధికారులు

పని తీరు ఇలా..


ఇంట్లో మొబైల్ బాడీ వాన్ కెమెరాను ఏర్పాటు చేసి దాన్ని ఇంటర్‌నెట్‌కు అనుసంధానం చేస్తారు. ఈ కెమెరా కేవలం మనిషి కదలికలను మత్రమే పసిగడుతుంది. అందువలన ఏవరైనా దొంగలు ఆ ఇంట్లోకి ప్రవేశిస్తే వెంటనే జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూం, సంబంధిత పోలీస్ స్టేషన్, యజమాని ఫోన్‌లకు అలర్టు మెసేజ్ వస్తుంది. అంతే కాదు ఆప్రాంతంలోని వీడియో క్లిప్పింగ్స్ కూడా వెంటనే చేరతాయి. దీంతో పోలీస్ అప్రమత్తమై దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుంది.

చీరాల, ఒంగోలుల్లో అమలు ఎస్పీ సత్యఏసుబాబు

లాక్ హౌస్ మొబైల్ సిస్టం (ఎల్‌హెచ్ఎంఎస్)ను ప్రయోగాత్మకంగా జిల్లాలోని చీరాల, ఒంగోలు ప్రాంతాల్లో తొలుత అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎస్పీ బూసారపు సత్య ఏసుబాబు తెలిపారు. శనివారం డీపీవోలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నూతన విధానం గురించి ఆయన వివరించారు. ఎల్‌హెచ్ఎంఎస్ సేవలు పూర్తి ఉచితంగా అందుతాయన్నారు. ప్రస్తుతం ఒంగోలులో 35, చీరాలలో 15 కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వారం రోజుల్లోపు ఎక్కువ మంది ప్రజలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే సేవలు సత్వరమే అందుబాటులోకి వస్తాయన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఉదయరాణి, ఒంగోలు డీఎస్పీ జి. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ యు. నాగరాజు, డీసీఆర్‌బీ డీఎస్పీ మరియదాస్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం ఉత్కంఠ విజయం

● ప్రకాశం జట్టుపై ఒక్క పరుగు తేడాతో గెలుపు
● లేఖజ్‌రెడ్డి సెంచరీ వృథా



5 వికెట్లు పడగొట్టిన మహ్మమద్‌కమల్ (అనంతపురం)

ఒంగోలు కార్పొరేషన్: ఒంగోలులోని శర్మ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న అండర్-16 గ్రూప్ బి అంతర్ జిల్లాల మ్యాచ్‌లో ప్రకాశం జట్టుపై అనంతపురం ఉత్కంఠ విజయం సాధించింది. కేవలం ఒక పరుగు తేడాతో గెలిచింది. గత మూడు రోజుల నుంచి అనంతపురం, ప్రకాశం జట్ల మధ్య హోరాహోరీగా మ్యాచ్ కొనసాగింది. అనంతపురం మొదటి ఇన్నింగ్స్‌లో 68.4 ఓవర్లకు 211 పరుగులు సాధించగా, ప్రకాశం జట్టు 102.2 ఓవర్లకు 209 పరుగులకే ఆలౌట్ అయ్యింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో అనంతపురం 58.2 ఓవర్లకు 181 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన రెండు పరుగులు కలపడంతో 183 పరుగుల ఆధిక్యత లభించింది. 184 పరుగుల లక్ష్యాన్ని ప్రకాశం జట్టు ముందు ఉంచింది. అయితే ప్రకాశం బ్యాట్స్‌మెన్ 53.2 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌట్ అయ్యారు. కేవలం ఒక్క పరుగు తేడాతో గెలుపు దూరమైంది. ఇరు జట్లు వీరోచితంగా పోరాడినా చివరికి విజయం అనంతపురం జట్టును వరించింది.

సెంచరీ కొట్టిన లేఖజ్‌రెడ్డి

ప్రకాశం జట్టులోని లేఖజ్‌రెడ్డి సెంచరీ వృథా అయ్యింది. 157 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్సర్‌లు కొట్టి 110 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అదేవిధంగా జి.రోహిత్ 45, పరుగులు చేసినా బ్యాట్స్‌మెన్ లు ఎవరూ రెండెంక ల స్కోరు చేయకపోవడం ఓటమికి కారణమైంది. ఇదిలా ఉండగా అనంతపు రం జట్టు బౌలింగ్‌లో సత్తా చాటింది. ఎస్.మహ్మమద్‌కమల్ 51 పరుగులకు 5 వికెట్లు తీసి విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఎన్.హరినాథ 2, బి.యోగానంద్ 2 వికెట్లు పడగొట్టారు. దీంతో విజయం సాధించిన అనంతపురం జట్టుకు 6 పాయింట్‌లను కేటాయించినట్లు న్యాయనిర్ణేతలు తెలిపారు.



లేఖజ్‌రెడ్డి 110 నాటౌట్

ఎయిడెడ్ పదోన్నతులకు పచ్చజెండా

కారుణ్య నిమాకాల నిషేధం ఎత్తివేత ● సీనియారిటీ ప్రాదికపదికన పదోన్నతులు కల్పించాలని ఆదేశం

ఒంగోలు విద్య: ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఎయిడెడ్ పాఠశాలల్లో గత 15 ఏళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు, పదోన్నతులు నిలిచి పోయాయి. నియామకాలు, పదోన్నతులపై వివిధ కోర్టుల్లో వివాదాలు నడిచాయి. ఈ నేపథ్యంలో ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలకు, పదోన్నతలకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులన్నింటినీ ఉపసంహరించారు. ఎయిడెడ్ పాఠశాలల్లో కారుణ్య నియామకాలను నిషేధిస్తూ 2005లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కూడా తాజాగా ఉపసంహరించారు. దీంతో ఎయిడెడ్ పాఠశాలల్లో కారుణ్య నియామకాలకు కూడా అవకాశం లభించింది. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో అర్హులైన వారికి పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

మార్గదర్శకాలివీ..

- ఎయిడెడ్ పోస్టుల్లో పనిచేస్తూ ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల వలే సంబంధిత పోస్టుకు తగిన విద్యార్హత ఉన్నవారికి పదోన్నతులు కల్పించమన్నారు.
- ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులకు పాఠశాలలను యూనిట్‌గా పరిగణిస్తారు. ఒకే యాజమాన్యంలో అనేక పాఠశాలలు ఉన్నపుడు అవన్నీ ఒకే యూనిట్‌గానే లెక్కిస్తారు. అయితే ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఆ పాఠశాలలన్నీ ఒకే యూనిట్‌గా ఉన్నాయని వాటిలో నియామకాలు, సీనియారిటీ నిర్వహిస్తున్నట్లు ఆధారాలను చూపించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
- అర్హులైన ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపదికగా పదోన్నతులు కల్పించాలి. అయితే పదోన్నతులు పొందే ఉపాధ్యాయులపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు పెండింగ్‌లో ఉండరాదు
- ఎయిడెడ్ పోస్టుల్లో పదోన్నతులను 2:1 నిష్పత్తిలో పోస్టులు భర్తీ చేయాలి. ఒక పాఠశాలలో 3 పోస్టులు ఉంటే 2 పోస్టులను పదోన్నతుల ద్వారా ఒక పోస్టును అబ్జాప్షన్/ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలి.
- ఒక కేడర్‌లో ఒకే పోస్టు ఉంటే రెండుసార్లు పదోన్నతుల ద్వారా ఆ పోస్టును భర్తీ చేసి ఒకసారి అబ్జాప్షన్ / రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయవచ్చు.
- పదోన్నతులకు పీడర్ కేటగిరిలో అర్హులైన ఉపాధ్యాయులు లేనప్పుడు బోధనేతర సిబ్బందిలో ప్రమోషన్ పోస్టుకు తగిన అన్ని అర్హతులు ఉంటే వారికి పదోన్నతులు కల్పించమని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.
- స్కూలు ఆసిస్టెంట్ పోస్టుకు తగిన అకడమిక్ విద్యార్హతలు కలిగి ఉండాలి. అదేవిధంగా ట్రైనింగ్‌లో సంబంధిత సబ్జెక్టు మెథడాలజీ తప్పనిసరిగా కలిగి ఉండాలి.
- పదోన్నతుల ప్రక్రియను ఈనెల 7 లోపు పూర్తి చేయమని ఉత్తర్వులో పేర్కొన్నారు.
- పాఠశాలల కరస్పాండెంట్ / మేనేజర్ పోస్టులు ఖాళీగాను, వివాదాలతో ఉన్నచోట్ల వారిని పక్కన బెట్టి ప్రత్యేకాధికారి లేదా జిల్లా విద్యాశాఖాధికారి పదోన్నతలు ప్రక్రియను చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు.
- పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఈనెల 14 లోపు తాము ప్రస్తుతం పనిచేస్తున్న పోస్టు నుంచి రిలీవ్ అయ్యి ప్రమోషన్ పోస్టులో బాధ్యతలు స్వీకరించాలి.
- పదోన్నతలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా పాఠశాల విద్య ఆర్జేడీలు, డీఈవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో నిబంధనలు పాటించని పాఠశాలలు, యజమాన్యాలపై ఆంధ్రప్రదేశ్ విద్యాచట్టం 1982 ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆదేశించారు.
- పదోన్నతుల ప్రక్రియ మొత్తం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం పూర్తి చేయాలని ఈనెల 20లోపు దానిపై కమిషనర్‌కు నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.
- పదోన్నతలు ప్రక్రియకు రాష్ట్రస్థాయి పరిశీలకులుగా ఆర్ఎంఎస్ఎ అదనపు డైరెక్టర్ (ఎండిఎం), జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్) వ్యవహరిస్తారు.

కోర్టు కేసుల్లో ఉన్నవారికి శుభవార్త ..

కోర్టు కేసుల్లో ఉన్నవారిని పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియమించేందుకు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. డబ్ల్యూపీ నెం.9503 / 2005 కోర్టు కేసులో ఉన్నవారికి మాత్రమే ఈ అవకాశం కల్పించారు. ఈ రిట్ పిటీషన్ కేసులోని ఉపాధ్యాయులను మాత్రమే పర్మినెంట్ ఉపాధ్యాయులుగా నియమిస్తారు. కోర్టు కేసులో అనుమతించినప్పటికి జీవో 40లోని ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి తగినంతగానే ఉంటేనే ఆ పోస్టులు భర్తీ చేయాలి. 2016 డిసెంబర్ 31 నాటికి ఆయా పాఠశాలల్లోని ఆధార్ సీడెడ్ ఎన్‌రోల్‌మెంట్‌నే ప్రామాణికంగా తీసుకోవాలని ఆదేశించారు. జీవో నెంబరు1లోని నిబంధనల ప్రకారం పాఠశాల యూనిట్‌గా రిక్రూట్‌మెంట్ చేయాలి. ఉపాధ్యాయుల నియామకాల్లో కచ్చితంగా రోస్టర్ పద్ధతిని పాటించాలి. పాఠశాలల్లో ప్రమోషన్లు, అబ్జాప్షన్లు పూర్తయిన తరువాతే కొత్త ఉపాధ్యాయులతో ఖాళీలను భర్తీ చేయాలి. ఉపాధ్యాయుల నియామకానికి అనుమతి పొందిన యాజమాన్యాలు రేషనలైజేషన్‌పై గతంలో ఏమైనా కేసులు వేసి ఉంటే వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలి. నూతన ఉపాధ్యాయుల నియామకాలు ఈనెల 5నుంచి 13లోపు పూర్తి చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.



వినాయక విగ్రహాలకు జీఎస్టీ సెగ

● పెరిగిన ముడిసరుకుల ధరలు
● అమ్మకాలపై పడనున్న ప్రభావం



చీమకుర్తి పట్టణంలో రూపుదిద్దుకుంటున్న వినాయక ప్రతిమలు

చీమకుర్తి: గణేష్ నవరాత్రి మహోత్సవాలకు ముహూర్తం ముంచుకొస్తోంది. మండపాల్లో కొలువు దీరే గణనాథుల విగ్రహాల తయారీ ఊపందుకుంది. గత ఏడాది బొమ్మల తయారీ చేసే వారికి లాభాలు మిగలక పోగా నష్టాలు మూటగట్టు కోవాల్సి వచ్చింది. అయితే ఈసారైనా నష్టాలు పూడ్చుకొందామన్న విగ్రహ తయారీదారులు ఆశలకు నిరాశ ఎదురైంది. కొత్తగా వచ్చిన జీఎస్టీ ప్రభావం గణేష్ విగ్రహాలపై పడనుంది. విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు తదితరాలు అవసరం. అయితే టన్నుకు రూ.500 వరకు జీఎస్టీ ప్రభావంతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ధర పెరిగింది. అలాగే వీటి రవాణా తెలంగాణా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జరుగుతుంది. ఈనేపథ్యంలో తయారీ ఖర్చు పెరిగింది. తదనగుణంగా బొమ్మల ధరలు పెంచాల్సి ఉంది. అదే జరిగితే భక్తలు విగ్రహాలను కొనుగోలు చేస్తారో లేదో అన్న టెన్షన్ తయారీదారులకు పట్టుకుంది.

ఆరు నెలల శ్రమ

వినాయకుడి విగ్రహాల తయారీ ప్రక్రియ వినాయకచవితికి ముందు ఆరు నెలలు ముందు నుంచి ప్రారంభమవుతుంది. చీమకుర్తిలో గత తొమ్మిదేళ్లుగా పెద్దపవనికి చెందిన వస్తాన్ కుటుంబం ఇక్కడ మకాం పెట్టి విగ్రహాల తయారీ చేపడతారు. గత ఏడాది 110 బొమ్మలను తయారు చేశారు. దాదాపు అన్ని అమ్ముడయ్యాయి. కాని చివరి రోజు వరకు బొమ్మలు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వచ్చింది. దీంతో నష్టాలు మూట కట్టుకోవాల్సి వచ్చింది. పెరిగిన ముడిపదార్థాలతో ఈ సారి పరిస్థితి ఎలా ఉంటుందో అని టెన్షన్ పడుతున్నారు. ఈసారి బొమ్మలు తయారీ వినూత్నంగా చేస్తున్నారు. రకరకాల మోడల్స్‌లో వినాయకుడి ప్రతిమలను తీర్చిదిద్దుతున్నారు. ఎటువంటి విభిన్నాలు కలగకుండా లాభాలు చేకూరాలని గణేషుడిని తయారీదారులు ప్రార్థిస్తున్నారు.



ముడిసరుకుల ధరలు పెరిగాయి

జీఎస్టీ ప్రభావం వల్ల విగ్రహాల తయారీ ముడిసరుకుల ధరలు పెరిగాయి. బొమ్మల రేట్లను గతం కన్నా ఎంతో కొంత పెంచకపోతే గిట్టుబాటు కాదు.
- సీహెచ్.మస్తాన్, తయారీదారుడు, పెద్దపవని

ఆంధ్రజ్యోతి 13
ఒంగోలు
ప్రకాశం ● ఆదివారం 6 ఆగస్టు 2017

రేపు అభ్యసన మోడల్ పాఠశాల ప్రారంభం

ఒంగోలు విద్య : మద్దిపాడు మండలం దొడ్డవరం (డీపీఈపీ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉదయం 10 గంటలకు ఆనందలహరి అభ్యసన మోడల్ పాఠశాల ప్రారంభిస్తున్నట్లు డీఈవో బి.విజయభాస్కర్, ఎస్.ఎస్.ఎ ప్రాజెక్టు అధికారి ఎం.వి.సుధాకర్‌లు తెలిపారు. కలెక్టర్ వి.వినయ్‌చంద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు.

ముద్రగడ పాదయాత్రను అనుమతించాలి

ఒంగోలు కలెక్టరేట్ : కాపులను బీసీ జాబితాలలో చేర్చుతామన్న టీడీపీ ఎన్నికల హామీని అమలు చేయాలని మాజీ మంత్రి పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు చంద్రబాబు ప్రభుత్వం అనుమతించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక సమితి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను చంద్రబాబు ప్రభుత్వం పోలీసుల బలగాలతో అణిచి వేసేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. దళిత ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య కాపులను బీసీలో చేర్పించి రిజర్వేషన్ కల్పించారని, కానీ, ఆ తర్వాత దానిని రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దారా అంజయ్య, గోసాల హనుమంతరావు, మేకల హరిబాబు, గోగులమడి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో రక్షాబంధన్

ఒంగోలు కలెక్టరేట్ : భాగ్యనగర్‌లోని నెల్లూరి వారి రవీంద్రభారతి స్కూలులో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రెడ్డి ప్రవీణ్, ప్రిన్సిపాల్ వెంకట రమణ, ఐఐటీ ఇన్‌చార్జి హబీబుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎం సభ్యత్వానికి రాజీనామా

ఒంగోలు కలెక్టరేట్ : సీపీఎం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు సీఐటీయూ అనుబంధ సంస్థ ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు ఉంగరాల శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్లనే సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

7న విఖనసాచార్య జయంతి

ఒంగోలు కల్చరల్: శ్రీ విఖనసాచార్య జయంతి ఉత్సవం 7వ తేదీన సోమవారం జరుగుతుందని శ్రీ వైఖానస సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణం శ్రీనివాసాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం పది గంటల నుంచి ఒంగోలు వేమూరి లక్ష్మణ కల్యాణ మండపంలో జయంతి ఉత్సవం జరుగుతుందని చెప్పారు.

అందాల నగరానికి సహకరించాలి

- నెలాఖరు నాటికి పోస్టర్ రహితం
- ఇకపై నాలుగురోజులకోసారి నీరు
- విలీన గ్రామాల్లో పన్ను పెంపు

ఒంగోలు కార్పొరేషన్ : స్మార్ట్ సిటీలో భాగంగా ఒంగోలు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందని నగర కమిషనర్ సంకుర్తి వెంకట కృష్ణ తెలిపారు. శనివారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒంగోలు నగర అభివృద్ధి కోసం వివిధ ప్రణాళికలు రూపొందించామన్నారు. చర్చి సెంటర్ నుంచి సంఘమిత్ర ఆసుపత్రి వరకు గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దానికోసం సెంటర్ డివైడర్‌లను ఆధునికీకరించి పచ్చని రంగులద్దుతున్నట్లు తెలిపారు. డివైడర్ల మధ్య పచ్చని మొక్కలు, ఆ ప్రాంతంలో రహదారికి ఇరువైపులా అన్నీ దుకాణాల బోర్డులను పచ్చని రంగుతో ఉంచాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ నెలాఖరు నాటికి నగరాన్ని పోస్టర్ రహిత నగరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా పోస్టర్లు అంటిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నగర ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించామన్నారు. సాగర్ జలాల రాక ఆలస్యమవుతున్న నేపథ్యంలో ఉన్న నీటిని సద్వినియోగం చేసేందుకు ఇకపై నాలుగు రోజులకొకసారి తాగునీటి సరఫరా చేస్తామని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలతో పారిశుధ్యం మెరుగుపరిచినట్లు తెలిపారు. ఒంగోలు విలీన గ్రామాల్లో పన్ను పెంచుతున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి కార్యాలయ సిబ్బంది ఆయా గ్రామాల్లో కొలతలు వేసి గజిట్ ప్రకారం ఎంత పెంచాలనేది నిర్ణయిస్తారన్నారు. దాని ద్వారా కార్పొరేషన్‌కు మరో రూ.కోటి వరకు ఆదాయం వస్తుందన్న అంచనా ఉన్నట్లు తెలిపారు.


కమిషనర్ వెంకటకృష్ణ

రాహుల్‌పై దాడి హేయం

- కాంగ్రెస్ నాయకుల ధ్వజం

ఒంగోలు కలెక్టరేట్ : గుజరాత్ రాష్ట్రంలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్ళిన అఖిల భారత కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ నాయకులు రాళ్లతో దాడి చేయడం దారుణంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ గుర్రాల రాజ్ విమల్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీసీసీ అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగానికి అడుగడుగునా తూట్లు పొడుస్తూ అవమాన పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.రాజ్‌విమల్ మాట్లాడుతూ వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన రాహుల్‌గాంధీపై మతోన్మాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం, పీసీసీ కార్యదర్శులు యాదాల రాజశేఖర్, గాదె లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మస్తాన్ వెంకయ్య, జయప్రకాష్, సురేష్, షేక్ నాయబ్ రసూల్, ఖాసీం, సుదర్శి రవి, ఎద్దు కోటేశ్వరరావు, బొడ్డు సతీష్, వెంకటేశ్వర్లు, దావీదు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

రాజనీతి ప్రబోధమే ఉద్యోగపర్వం

- ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు రాజేశ్వరశర్మ

ఒంగోలు కల్చరల్: రాజనీతిని గురించి సవివరంగా వివరించే గొప్ప అధ్యాయం మహాభారతంలోని ఉద్యోగ పర్వమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎస్.వి.ఆర్.రాజేశ్వరశర్మ అన్నారు. ఎర్రన సాహిత్య పరిషత్, నీలంరాజు ధర్మ సంస్థల సంయుక్తంగా శనివారం లాయరుపేటలోని సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన మహాభారతంలో ఉద్యోగ పర్వం అనే అంశంపై ఆయన ప్రసంగించారు. పాండవులు 13 సంవత్సరాలు అరణ్యవాసం పూర్తిచేసుకుని తమకు అర్ధరాజ్యం ఇవ్వమని అడిగినప్పుడు అందుకు దుర్యోధనుడు తిరస్కరించిన ఘట్టం మొదలు కురుక్షేత్ర సంగ్రామం వరకు ప్రతి ఘట్టంలోనూ రాజనీతిజ్ఞతను వేదవ్యాసుడు మనకు మహాభారత ఉద్యోగపర్వంలో దర్శింపజేస్తారన్నారు. పద్దెనిమిది పర్వాలున్న మహాభారతంలో ఉద్యోగ పర్వం ఐదవది అతి ముఖ్యమైనదని, కురుక్షేత్ర సంగ్రామంలో తమకు మద్దతు తెలవవలసినదిగా అర్జునుడు, దుర్యోధనుడు శ్రీకృష్ణుని కోరే ఘట్టాన్ని రసరమ్యంగా వివరించారు. ఎర్రన సాహిత్య పరిషత్ జిల్లా కన్వీనర్ మైనంపాటి సాయికుమార్ మాట్లాడుతూ మహాభారతం వంటి గొప్ప గ్రంథంపై ఉపన్యాసాన్ని ఏర్పాటు చేయుటకై సహకరించిన నీలంరాజు పార్థసారథికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజేశ్వరశర్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్కృత పండితులు జానకిరామ శర్మ, సాయిబాబా మందిర కమిటీ అధ్యక్షురాలు మల్లాది సుబ్బలక్ష్మి, మద్దులూరి రాంబాబు, అంజయ్య, మరుధూరి శాయిబాబు తదితరులు పాల్గొన్నారు.


ఆధ్యాత్మిక ప్రసంగంలో మాట్లాడుతున్న రాజేశ్వరశర్మ

హర్షిణీ కాలేజీలో అవగాహన సదస్సు

ఒంగోలు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం హర్షిణి డిగ్రీ కాలేజీలో ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు ఎంప్లాయిమెంట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా ఈఎస్‌సీని ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేయాలి, విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయడం, ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ తదితర అంశాలపై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ షేక్ మీరావలి వివరించారు. గుంటూరు ఆచార్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈఎస్‌సీ సెంటర్‌ను స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. అందుకు ప్రతి కాలేజి యాజమాన్యం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని విద్యార్థులను ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు బి.సూర్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు గోరంట్ల రవికుమార్, గుండారెడ్డి, స్టైప్ మేనేజర్ సత్యనారాయణ, కార్పొరేషన్ సిబ్బంది సంజీవరావు, ఫిరోజ్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న మీరావలి

శ్రీరామమూర్తి కుటుంబాన్ని ఆదుకుంటాం

ఒంగోలు కలెక్టరేట్ : గుండెపోటుతో మృతిచెందిన జర్నలిస్టు శ్రీరామమూర్తి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని సమాచార పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్‌లో ఎడిటర్స్ అండ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం శ్రీరామమూర్తి సంతాప సభకు అసోసియేషన్ అధ్యక్షుడు మన్నం మాధవరావు అధ్యక్షత వహించారు. సభలో వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. హిందూ ధర్మ ప్రచార జిల్లా అధ్యక్షుడు ఆలహరి చెంచలరావు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం శ్రీరామమూర్తి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాప్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, ప్రెస్ క్లబ్ కన్వీనర్ ఎన్.వెంకట్రావు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు దాసరి కనకయ్య, మారెళ్ల మురళీ, హిందూ ధర్మ పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు పల్నాటి నాగేశ్వరరావు, దాసరి వెంకట రామారావు, పఠాన్ ఖాన్, సుధాకర్, బెంజిమెన్, కొండలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

దశరాజుపల్లి దళితులకు నివాస స్థలాలు ఇవ్వాలి

ఒంగోలు రూరల్: దశరాజు పల్లి దళిత కాలనీ వాసులకు నివాస స్థలాలు ఇవ్వాలని ఆ కాలనీ వాసులు కోరారు. కరవది, దశరాజుపల్లి గ్రామాల్లో శనివారం నివాసగృహాలు నిర్మించుకొనే లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు జరిగాయి. ఈ గ్రామసభలలో దశరాజుపల్లి కాలనీవాసులు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో ఒక్కొక్క ఇంట్లో రెండు, మూడు కుటుంబాల వారు ఉంటున్నారని, స్థలం ఇచ్చి గృహాలు నిర్మించాలని కోరారు. కరవదిలో మొత్తం 680 మంది ప్రజాసాధికార సర్వేలో నివాసగృహాలు లేని వారు ఉన్నారని, ఎంతమంది నిర్మించుకుంటారో తేల్చి చెప్పాలని ఆర్ఐ వేణుగోపాల్‌ని, లబ్ధిదారులను కోరారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామసభలో ఎంపిక చేయబడిన వారికి గృహ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఎ.బాలచెన్నయ్య, కరవది పీఏసీఎస్ అధ్యక్షుడు పోలవరపు వెంకట్రామయ్య, గ్రామసర్పంచ్ పాలేటి శ్రీనివాసరావు, గ్రామకార్యదర్శులు రాధాకృష్ణ, శ్రీదేవి, గృహనిర్మాణ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నీతి ఆయోగ్ సిఫార్సులకు మేరకు ఫ్లోరైడ్ ప్రాంతాలకు నిధులు

ఒంగోలు కలెక్టరేట్ : నీతి ఆయోగ్ సిఫార్సులకు అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి రమేష్‌చందప్ప జిగాజనగి రాత పూర్వక సమాధానం ఇచ్చారని ఒంగోలు ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్సెనిక్, ఫ్లోరైడ్ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు నీతి ఆయోగ్ ఏ రకమైన ఆర్థిక సహాయంతో ఆదుకుంటుందని ఎంపీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి ఆ మేరకు రాతపూర్వక సమాధానాన్ని ఇచ్చారు. గత ఏడాది వివిధ రాష్ట్రాలకు రూ.800 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఒక్కొక్కరికి ఎనిమిది నుంచి పది లీటర్ల తాగునీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. తాత్కాలిక ఉపశమనం కింద కమ్యూనిటీ వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ 21 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అందులో ప్రకాశం జిల్లాలో 56 వాటర్ ప్లాంట్లకు రూ.2.12 కోట్లు విడుదల చేసినట్లు సమాధానం ఇచ్చారని ఎంపీ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
4
అద్దంకి
ప్రకాశం ● ఆదివారం
6 ఆగస్టు 2017
అద్దంకి । మేదరమెట్ల । బల్లికురవ । పంగులూరు । సంతమాగులూరు

నేడు అద్దంకిలో హ్యాపీసండే కార్యక్రమాలు

అద్దంకిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అద్దంకి నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బంగ్లారోడ్డులో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు హ్యాపీసండే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ చైర్‌పర్సన్ దయామణి, కమిషనర్ నారాయణ రావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రీయ నృత్యాలు, పాటలు, పద్యాలు, వినోద విజ్ఞానాల వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన మార్పు కోసం చేసే ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రవికుమార్
- పుట్టావారిపాలెంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



సబ్‌స్టేషన్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

సంతమాగులూరు: నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. శనివారం సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం జంక్షన్‌లో రూ.1.5కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలోని రైతులందరికీ ఎటువంటి లోవోల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. గత రెండేళ్లుగా సరైన వర్షపాతం లేక రైతులందరూ అధికశాతం బోర్లపైనే ఆధారపడుతున్నారని, అందుకనుగుణంగానే సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మరికొద్ది రోజుల్లో ఏల్చూరులో 132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం చేయబోతున్నట్లు వెల్లడించారు. ఇది పూర్తయితే అద్దంకి నియోజకవర్గం మొత్తం విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యుత్ కన్‌స్ట్రక్షన్ డీఈ తోట శ్రీనివాసరావు, ఏడీఈ ఉదయ్‌కుమార్, ఏడీ వీ.నాగేశ్వరరావు, ఏఈ దీపక్‌రెడ్డి, ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, ఓరుగంటి కోటిరెడ్డి, చింతా రామారావు, తహసీల్దార్ కాంతారావు, డీఈ వీరరాఘవయ్య, ఎంపీడీవో హేమాద్రినాయుడు, చేవూరి వాసిరెడ్డి, అడవి శ్రీను, తేలప్రోలు వెంకట్రావు, దూపాటి ఏసోబు, దూళిపాళ్ల మురళీకృష్ణ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిలో ఎంతో ముఖ్యమైనది చంద్రన్న బీమా అని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలో ఇటీవల మరణించిన వారి కుటుంబసభ్యులకు మొత్తం 58మందికి రూ.35,10,158లు బీమా చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం పరిటాలవారిపాలెంకు చెందిన పుట్టా సుబ్బారావుకు రూ.1,98,600, గుంటూరు వీరయ్యకు రూ.1,72,600, కొరిటాల సుబ్బారావుకు రూ.3,47,220, కొరిటాల లక్ష్మీనారాయణకు రూ.1,09,610, పరిటాల వెంకయ్యకు రూ.2,08,610, తాతనబోయిన కోటయ్యకు రూ.3,47,220, మామిళ్లపల్లి కాకాని నాగేంద్రకు రూ.2,97,200, కుందుర్రు వల్లెపు వెంకటరత్నంకు రూ.2,97,220, ఏల్చూరు ఎడవల్లి వెంకటలక్ష్మికు రూ.2,97,220, కొమ్మాలపాడు వైదన మస్తాన్‌వలికు రూ.3,47,220 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రవికుమార్ పంపిణీ చేశారు. ఇప్పటికీ చంద్రన్న బీమా చేయించుకోని వారు ఎవరైనా ఉంటే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చంద్రన్న బీమా చేయించుకోవాలని రవికుమార్ కోరారు. అనంతరం కేవీఎంసీ అతిథిగృహంలో గ్రామాల వారీగా నాయకులతో అభివృద్ధి పనులపై చర్చించారు.

మోటార్‌సైకిళ్ల దొంగల అరెస్టు

- 6 వాహనాల స్వాధీనం

పంగులూరు: భగవాన్ రాజుపాలెం గ్రామం వద్ద మోటార్‌సైకిళ్లు అపహరిస్తున్న ఇద్దరు బాలురులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ నాగరాజు శనివారం తెలిపారు. ఇరువురి వద్ద నుంచి 6 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో చోరీలకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. జె పంగులూరు మండలంలో 2, గుంటూరు జిల్లా పిడుగురాళ్ల, చిలకలూరిపేట, కావూరు, ఒంగోలులో మొత్తం 6 వాహనాలను తస్కరించినట్లు ఆయన వెల్లడించారు.

వైసీపీ గ్రామ కమిటీల ఏర్పాటు

పంగులూరు: వైసీపీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బాచిన చెంచుగరటయ్య అన్నారు. పంగులూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26, 27 తేదీల్లో నియోజక వర్గస్థాయిలో ప్లీనరీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, స్టీరింగ్ కమిటీ సభ్యులు సాంబశివ, బాచిన ఆంజనేయులు, బాచిన రామారావు, అడ్డగడ ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి : ఎంపీపీ



సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అరుణ

గోపాలపురం(అద్దంకి రూరల్): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీపీ కరి అరుణ పేర్కొన్నారు. శనివారం గోపాలపురం ప్రాథమిక పాఠశాలలో రూ.15వేల వ్యయంతో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహం, రూ.7 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన అంగన్‌వాడీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం హెచ్‌ఎం టీవీ.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ దాతలు సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. చిన్నారులు, గర్భిణులు రక్తహీనతతో బాధపడకుండా ఉండేందుకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు పోలిరెడ్డి, హనుమంతరావులను శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రా మహేష్, ఎంఈవో విజయ్‌కుమార్, హెచ్‌ఎంలు కేవీ.శ్రీనివాసరావు, కె.వెంకట్రావు, సీడీపీవో మల్లీశ్వరి, సూపర్‌వైజర్ కె.సుజాత, ఎస్ఎంసీ చైర్మన్ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షణ కూడా చేపట్టాలి : చైర్‌పర్సన్



మొక్కలను నాటుతున్న దయామణి

అద్దంకి: మొక్కలు నాటడంతో పాటు వారి సంరక్షణ పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పరిమి దయామణి పేర్కొన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శనివారం నంబూరివారిపాలెంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దయామణి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ స్థానికుల భాగస్వామ్యం ఉంటే మొక్కల సంరక్షణ సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిన్ని శ్రీనివాసరావు, కౌన్సిలర్ రాములమ్మ, టౌన్‌ప్లానింగ్ అధికారి సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్, మామిడి రాంబాబు, నెహ్రూ కాన్వెంట్ ప్రిన్సిపాల్ కిషోర్ పాల్గొన్నారు.

తల్లిపాల నుంచే బిడ్డకు అన్ని పోషకాలు



అద్దంకిలో సీమంతం చేస్తున్న సుజాత

శ్రీరామ్‌నగర్(అద్దంకిటౌన్): ప్రతి తల్లి తన బిడ్డకు 6 నెలల వరకు కచ్చితంగా తల్లి పాలు ఇవ్వాలని, తద్వారా బిడ్డకు అన్ని పోషకాలు అంది వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సూపర్‌వైజర్ సుజాత చెప్పారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం అద్దంకి పట్టణం శ్రీరామ్‌నగర్ ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రులకు తల్లిపాల ప్రముఖ్యతను గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి బిడ్డకు రెండేళ్ల వరకు తన పాలు ఇవ్వవచ్చని, దీనివల్ల వారి అనుబంధం పెరగడంతో పాటు బిడ్డకు, బిడ్డకు ఎడం ఏర్పడుతుందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొజ్జ ఆంజనేయులు, కరి శివపార్వతి, అంగన్‌వాడీ కార్యకర్త జయలక్ష్మి, ఏఎన్ఎం సంపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాలువలు సొంత ప్రయోజనాలకా..? : కమిషనర్



బోరు వేయడాన్ని నిలిపివేస్తున్న కమిషనర్



సైడుకాలువపై అరుగులు తీయిస్తున్న అధికారులు

అద్దంకి: మురుగుకాలువలపై ఇష్టానుసారం కట్టడాలు నిర్మించకూడదని నగర పంచాయతీ కమిషనర్ నారాయణరావు స్పష్టం చేశారు. అద్దంకి పట్టణంలోని కొత్తపేటలో సైడ్‌కాలువపై బోరు ఏర్పాటు చేస్తున్నట్లు స్థానికుల నుంచి సమాచారం అందటంతో కమిషనర్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. బోరు డ్రిల్లింగ్ పనులు జరుగుతుండటంతో తక్షణమే నిలిపి వేయించారు. మురుగుకాలువను ధ్వంసం చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేప్రాంతంలో కాలువపై అరుగులు ఏర్పాటు చేస్తుండటాన్ని గుర్తించి అప్పటికే జరిగిన నిర్మాణాన్ని తొలగింపజేశారు. మురుగుకాలువలు స్వప్రయోజనాల కోసం కాకుండా మురుగు ప్రవాహానికి వీలుగా ఉంచాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్, టీపీఎస్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలకు విశేష స్పందన

సంతమాగులూరు: సంతమాగులూరు జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ఆలూరి సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాలకు చెందిన ప్రముఖ నేత్ర వైద్యులు శనివారం 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. గత నెలలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి పరీక్షలు చేయటం జరిగిందని, ఈనెల 20న కళ్లజోళ్ల పంపిణీ చేస్తామని ఆలూరి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు కమరన్, చిరత్, ఇన్‌చార్జి సైదులుబాబు తదితరులు పాల్గొన్నారు.

180 మందికి వైద్యపరీక్షలు

సతమాగులూరు: కొమ్మాలపాడు గ్రామంలో శనివారం ఒంగోలుకు కిమ్స్ వైద్యశాలకు చెందిన ప్రముఖ వైద్యుడు నందకిషోర్ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

తల్లులకు అవగాహన

సంతమాగులూరు: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మిన్నేకల్లు, తంగేడుమల్లి, చవిటిపాలెం, గురిజేపల్లి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు సూపర్‌వైజర్ శశిదేవి, సంతోషకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్ - ఫిదా
శ్రీరామ - నక్షత్రం
మినీ వివిఎన్ఎస్ - గౌతమ్‌నంద

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - నక్షత్రం

వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలలో స్వచ్ఛపక్వాడ్

చీరాల : ఏఎన్‌యూ ఆదేశాల మేరకు చీరాల వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛపక్వాడ్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రమణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలను, ఆవరణలోని పిచ్చిచెట్లు తొలగించి శుభ్రం చేశారు. ఈనెల 15వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి శ్రీలత, అధ్యాపకులు జ్యోతి, శైలజ, రాణి, పూర్ణకుమారి, సంతోష్‌కుమారి, బాలత్రిపురసుందరి, ప్రహర్షిత, సుజాత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

భయపెడుతున్న చీరాల బైపాస్

● అధ్వానంగా రహదారి ● రోడ్డు పక్కనే మట్టికుప్పలు, వ్యర్థాలు ● ఇబ్బందిపడుతున్న వాహనదారులు

చీరాలటౌన్ : చీరాల బైపాస్ రహదారిపై ప్రయాణం ప్రమాదభరితంగా మారుతోంది. రహదారి మధ్యలో గుంతలు వాహనచోదకులను భయపెడుతున్నాయి. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా అంతే సంగతులు. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ నుంచి వేటపాలెం స్ట్రయిట్‌కట్ వరకు 15ఏళ్ల క్రితం బైపాస్ రహదారి నిర్మించారు. అయితే చీరాల పట్టణ ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగపడుతున్న బైపాస్ రహదారి మరమ్మతులపై నిర్లక్ష్యధోరణి పెరుగుతోంది. రహదారి మధ్యలోనే గుంతలు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనాల వేగ నియంత్రణ కష్టమవుతున్నది. ముఖ్యంగా రాత్రిపూట బైపాస్‌లో వెళ్లడానికి వాహనచోదకులు భయపడే పరిస్థితి ఉంది. ఆరేడు చోట్ల అడుగులోతు పైగా ఏర్పడిన గుంతలను తక్షణమే తారుతో పూడ్చాల్సి ఉన్నా పట్టించుకోవటం లేదు. దీంతో పాటు బైపాస్ రహదారికి ఇరువైపులా ఉన్న మార్జిన్లు కూడా సురక్షితంగా లేవు. రహదారిని ఆనుకునే మట్టిదిబ్బలు ప్రమాదాలకు సంకేతాలుగా మారాయి. భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు మట్టిదిబ్బలు ఎక్కి అవి బోల్తా పడే అవకాశం కూడా ఉంది. చీరాల వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల సమీపం నుంచి వేటపాలెం వరకు బైపాస్ రహదారికి ఇరువైపులా ఉన్న పెద్దపెద్ద చెట్ల దుంగలతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పాటికే వీటి వల్ల రెండుసార్లు ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం కలిగింది. బైపాస్ రహదారి పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. ముఖ్యంగా వర్షం పడినప్పుడు చెత్త కుళ్లి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బైపాస్‌లో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.



బైపాస్‌రోడ్డు మార్జిన్‌లో ప్రమాదకరంగా ఉన్న మట్టిదిబ్బలు



రహదారి మధ్యలో ఏర్పడిన గుంత

ఇంటర్వ్యూ....

పశువులకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి

కె.కాంతారావు, ఏడీ, చీరాల మండలం



మీ పరిధిలో ఎన్ని వుండ లాలున్నాయి ?

నా పరిధిలో చీరాల పట్టణం, మండలం, వేటపాలెం ప్రాంతాలు ఉన్నాయి. ఈ మండలాల్లో 33,200 గేదెలు, 28,500 గొర్రెలపై ఆధారపడి వేలాదిమంది జీవనం సాగిస్తున్నారు.

మూగజీవాలకు ఎలాంటి వైద్యసేవలు అందిస్తున్నారు ?

డాక్టర్ స్థాయి వైద్యశాలలు 6, పారాసిబ్బంది స్థాయి వైద్యశాలలు 2 ఉన్నాయి. అన్ని రకాల మందులు పశువులకు అందిస్తున్నాం. అలాగే సీజనల్ వారీగా గొంతువాపు, గాలికుంటు రాకుండా ఇచ్చే వ్యాక్సిన్ కూడా వేస్తున్నాం.

మందుల కొరత ఉన్నట్లు తెలుస్తోం ది?

ప్రభుత్వం ఏటా నాలుగుసార్లు మందులు అందిస్తుంది. ఏప్రిల్-జూన్ క్వార్టర్ మందులు కొన్ని అందుబాటులో ఉన్నాయి. రెండో క్వార్టర్ కింద పూర్తిస్థాయిలో మందులు రానున్నాయి.

ఎద ఇంజక్షన్లు పనిచేయటం లేదని అంటున్నారు ?

10 పశువులకు ఎద ఇంజక్షన్లు వేస్తే వాటిలో 6 నుంచి 7 పశువులు గర్భం దాలుస్తాయి. మిగతా పశువులను మళ్లీ తేవాలి. ఏదైనా గర్భ సమస్యలు ఉంటే తగ్గటానికి మందులున్నాయి.

ఏ పరిస్థితుల్లో అవి పని చేయవు ?

సాధారణంగా మేతలో తేడా ఉన్నా, వాటి ఆరోగ్యం బాగా లేకున్నా ఇంజక్షన్లు పని చేయవు. ఇలాంటప్పుడు రైతులు పశువును వైద్యశాలకు తీసుకువస్తే వైద్యసేవలు అందిస్తాం.

చీరాల ఆసుపత్రి ప్రాంగణ పునరుద్ధరణ ఎప్పుడు ?

ఆసుపత్రి ప్రాంగణం మరమ్మతుల కోసం రూ.50వేలతో ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరు కాగానే బాగు చేయిస్తాం.

-చీరాలటౌన్

రాహుల్‌గాంధీపై దాడి అప్రజాస్వామికం

చీరాల : కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీపై గుజరాత్‌లో జరిగిన దాడి అప్రజాస్వామికమని ఆ పార్టీ చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను శనివారం ఖండించారు. బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. సమావేశంలో ఆదినారాయణ, సయ్యద్ అలీం బాబు, కరీముల్లా, గుంటి శశికళ,బషీర్, సుబ్బారెడ్డి, వినయ్, జిలాని, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	ఫిదా
సంగం	గౌతమ్‌నందా
సాయిప్యాలెస్	నక్షత్రం
శాంతి	దర్శకుడు

విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాల వితరణ



ఆదినారాయణపురంలో పుస్తకాలను అందజేస్తున్న దాతలు



ఈపురుపాలెంలో బ్యాగులు,నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో లక్ష్మీనారాయణ

చీరాల : చీరాల మండలం ఆదినారాయణపురం ఏ.ఆర్.ఉన్నతపాఠశాలలో 1984-89 బ్యాచ్ పూర్వవిద్యార్థులు శనివారం ఆ స్కూల్ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టూటౌన్ ఎస్ఐ పున్నారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. హెచ్ఎం బద్రిరెడ్డి మాట్లాడుతూ త్వరలో స్కూల్‌లో కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తోటపల్లి సుబ్బారావు, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకటరావు, శ్రీనివాసులరెడ్డి, సబీహాబేగం, రామంజనీదేవి, ధనలక్ష్మి, హజరత్ పాల్గొన్నారు.

ఈపురుపాలెం ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మెహనాజ్ సమకూర్చిన బ్యాగులు, నోటు పుస్తకాలను ఎంఈవో లక్ష్మీనారాయణ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులు ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం మొక్కలు నాటారు. టీచర్ బొజ్జా సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : తహసీల్దార్

చీరాలరూరల్ : మండల పరిధిలోని అర్జీ దారులు చేసిన విన్నపాలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం సాయంత్రం చీరాలలోని తన కార్యాలయంలో వీఆర్వోలతో సమీక్షా నిర్వహించారు. నిర్దేశించిన సమయంలో పనులు పూర్తికావడం లేదని, చివర రోజున హడావుడిగా చేస్తున్నారని, ఈ విధానం మార్చుకోవాలని తహసీల్దార్ హితవు పలికారు. జిల్లాలో మండలం ముందుండే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సమావేశంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

వేటపాలెం: తల్లిపాలు బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని సూపర్‌వైజర్ శ్యామల పేర్కొన్నారు. శనివారం సర్వోదయ కాలనీలో వేటపాలెం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ముందుగా తల్లిపాల విశిష్టత గూర్చి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సూపర్‌వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాపించడం వల్ల వారితో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. బిడ్డలకు సంవత్సరం వరకు తల్లి పాలు తప్పనిసరిగా తాగించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

జగన్‌కు పిచ్చి ముదిరింది : ఎమ్మెల్సీ సునీత



లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాలరూరల్ : ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు పిచ్చి ముదిరిందని, ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చివేయాలంటూ వ్యాఖ్యలు చేయటం ఆయన మతిస్థిమితం తప్పిందనడానికి నిదర్శనమని ఎమ్మెల్సీ పోతుల సునీత విమర్శించారు. శనివారం చీరాలలోని తన నివాసంలో ఓ చిన్నారి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి విడుదలైన చెక్కును ఎమ్మెల్సీ అందజేశారు. గత నెలలో ఒక ఆపరేషన్ చేయించుకున్న ఈపురుపాలెంకు చెందిన బూదాటి అజయ్‌కృష్ణకి ఈ నెల 10వ తేదీన మరో ఆపరేషన్ చేయించడానికి అవసరమైన సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షలు విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం విలేఖరుల సమావేశంలో సునీత మాట్లాడుతూ జగన్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, బీసీ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా కోటయ్య

దొనకొండ : బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా దొనకొండ మండలం, ఎన్ఎన్‌పల్లె గ్రామానికి చెందిన గుడిమెట్ల కోటయ్యను ఎంపికయ్యారు. ఈ మేరు దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.చెన్నయ్య నుంచి నియామకపు ఉత్వర్వులు అందినట్లు కోటయ్య తెలిపారు. బీజెపీ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.చెన్నయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగేళ్లుగా నిరుపయోగం

- భవనం, సౌకర్యాలు ఉన్నా నిర్వహణ శూన్యం
- వైద్యుడు లేక నిలిచిన సేవలు
- ఇదీ.. దొనకొండలోని హోమియో వైద్యశాల పరిస్థితి



అలంకారప్రాయంగా ఉన్న దొనకొండ హోమియో వైద్యశాల

దొనకొండ : మండల కేంద్రం దొనకొండలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో నిర్మించిన హోమియో వైద్యశాల నిరుపయోగంగా మిగిలింది. దాదాపు నాలుగేళ్లుగా హోమియో వైద్యుడు లేక వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

ఐదేళ్ల క్రితం ఆరోగ్యకేంద్రంలోనే హోమియో వైద్యశాలను ఒక గదిలో ఏర్పాటుచేశారు. డాక్టర్ కోట్ల.వెస్లీ హోమియో వైద్యుడిగా నియమితులయ్యారు. దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి, ఇంగ్లీషు మందులపై నమ్మకం లేని ఎందరో సుధూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి డాక్టర్ వెస్లీ వద్ద వైద్యం పొందేవారు. రోజూ అధిక సంఖ్యలో ఓపీ నమోదయ్యేది.

అనివార్య కారణాలతో డాక్టర్ వెస్లీ వైద్యశాలను వదలి వెళ్లారు. ఆ తర్వాత అధికారులు లక్షల వ్యయంతో హోమియో వైద్యశాల నిర్మించారే గానీ నేటికీ వైద్యుడి నియమించక పోవడంతో ఆస్పత్రి నిర్లక్ష్యపు నీడలో కునారిల్లుతుంది. లక్షల వ్యయంతో నిర్మించి, ఆధునిక సౌకర్యాలు కల్పించిన హోమియో వైద్యశాలలో ప్రస్తుతం నాడి పట్టే నాథుడే లేక దయనీయ స్థితిలో దర్శనమిస్తుంది. హోమియో వైద్యంపై అపారనమ్మకంతో ఎందరో రోగులు వై.పాలెం వెళ్లి డాక్టర్ వెస్లీ వద్ద వైద్యం పొందుతున్నారు. మండల ప్రజలు, ఇతర ప్రాంతాలకు చెందిన వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు ఇంగ్లీషు మందులు గిట్టక, హోమియో వైద్యం కోసం వచ్చినా వైద్యుడు లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు.

పాలకులు, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా హోమియో వైద్యశాలకు వైద్యుడు కరువయ్యాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉదాసీన వైఖరిని విడనాడి హోమియో వైద్యం అం దేలా చర్యలు తీసుకోవాలనిప ప్రజలు కోరుతున్నారు.

50 శాతం మంది వైద్యం పొందేవారు..



మండలంలోని గ్రామాల్లో దాదాపు 50 శాతం మంది అప్పట్లో హోమియో వైద్యం పొందేవారు. ఇతర ప్రాంతాల నుంచి సైతం ప్రజలు ఇక్కడి వచ్చేవారు. అలాంటి వైద్యశాల నేడు వెలవెలబోతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హోమియో డాక్టర్‌ను నియమించాలి.

- ఎం.రవికుమార్, ఒబ్బాపురం, దొనకొండ

హోమియో వైద్యంపై ప్రజలకు అపార నమ్మకం..



గతంలో డాక్టర్ వెస్లీ అందజేసిన సేవలతో ప్రజలకు హోమియో వైద్యంపై అపార నమ్మకం కలిగింది. అధికారులు లక్షలు ఖర్చు చేసి వైద్యశాలను నిర్మించి, వాడుకలోకి తేకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-బి.రాజు, 10వ వార్డు మెంబర్, దొనకొండ

నేడు పోలేరమ్మ ఆలయంలో ప్రతిష్ఠ మహోత్సవం



రమణారెడ్డిపాలెంలో ముస్తాబైన పోలేరమ్మ ఆలయం

రమణారెడ్డిపాలెం (ముండ్లమూరు) : మండలంలోని రమణారెడ్డిపాలెంలో రూ. 25 లక్షలతో నిర్మించిన పోలేరమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రతిష్ఠ మహోత్సవం జరగనుంది. పోలేరమ్మ తల్లి, అంకమ్మతల్లి, గంగమ్మతల్లి, పోతురాజు, శాతలాంబ, బొడ్డురాయి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. గ్రామస్థులు ఐక్యంగా నిర్మించిన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడు రోజుల నుంచి పూజ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతిష్ఠ రోజున పూజా కార్యక్రమాలతో పాటూ అన్నదానం జరగనుంది.

తల్లిపాల వారోత్సవాలు

పెద ఉల్లగల్లు, పసుపుగల్లు, భీమవరం (ముండ్లమూరు) : బిడ్డకు తల్లిపాలు భగవంతుని వరప్రసాదం వంటివని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.ఇందిరమ్మ అన్నారు. శనివారం మండలంలోని పెద ఉల్లగల్లు కొత్తూరు, పసుపుగల్లు, అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వార్సోతవాలు జరిగాయి. కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్కే మస్తాన్‌వలి మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు ఎముకల పుష్టి, మెదడు బాగా పెరిగి ఆరోగ్యశక్తి ఏర్పడుతుందన్నారు. తల్లికి కూడా గర్భసంచి, రొమ్ము క్యాన్సర్, గుండెజబ్బులు దూరం అవుతాయన్నారు. సర్పంచ్ జిల్లెళ్ల మూడి పార్వతీచౌదరి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని సూచించారు. భీమవరంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో సూపర్‌వైజర్ కుసుమకుమారి పాల్గొని గర్భిణులకు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమంల్లో పసుపుగల్లు సర్పంచ్ ఇందూరి వెంకటనర్సమ్మ, అంగన్‌వాడీ టీచర్లు చైతన్యభారతి, గాలెమ్మ, ప్రసన్నలక్ష్మి, వెంకటరమణ, విజయలక్ష్మి, రేణుక, కామేశ్వరి, వసుంధర, లక్ష్మీప్రసన్న, జాన్సన్, రాధప్రియ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న సర్పంచ్ పార్వతీ తదితరులు

చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్‌ఎం ఉషారాణి, సిబ్బంది

పెద ఉల్లగల్లు (ముండ్లమూరు) : ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని, పనిచేసిన కాలంలో విద్యార్థులు ఎదుగుదలకు చిత్తశుద్ధితో కృషిచేసినప్పుడే తల్లిదండ్రులతో పాటూ గ్రామస్థుల చేత మంచి ఉపాధ్యాయులుగా గుర్తింపు ఉంటుందని పెద ఉల్లగల్లు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.ఉషారాణి పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఝాన్సీరాణి కారంచేడు మండలం కుంకులమర్రు, కె.శ్రీరాములు దర్శి మండలం రామచంద్రాపురంనకు బదిలీపై వెళుతున్న సందర్భంగా శనివారం వారికి సన్మానం నిర్వహించారు. దుశ్శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేశారు. ఉపాధ్యాయుడు తిప్పిశెట్టి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిప్పిశెట్టి శ్రీనివాసరావు, మందలపు సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేస్తున్న దృశ్యం

దర్శి : దర్శి మాజీ సర్పంచ్ మునగా కోటిరత్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ నార్త్ 100 మంది పాఠశాల విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో రఘురామయ్య మాట్లాడుతూ అన్ని దానాల కంటే విద్యాదానం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మునగా నాగేశ్వరరావు, మునగా ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంసీహెచ్ నాగిరెడ్డి, ఉపాధ్యాయులు ఎం.నారాయణ, జి.వేణు, ఎం.జక్రియ్య, కె.నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

నిబంధనల ప్రకారం కాలువల నిర్మాణం



ఎ.నాగేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ, దర్శి

ప్రశ్న: దర్శి పట్టణంలో మురికికాలువల నిర్మాణం నిబంధనల మేరకు నిర్మిస్తున్నారా?

జవాబు: మురికికాలువల నిర్మాణం అంచనాల్లో పొందిపర్చిన మేరకు నిబంధనల ప్రకారం నిర్మిస్తున్నాం. దర్శి-తూర్పు చౌటపాలెం రోడ్డులో రూ. 2 కోట్లతో మురికికాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాం. దర్శి-అద్దంకి రోడ్డులో రూ. 1.6 కోట్లతో మురికి కాలువలు నిర్మిస్తున్నాం. పొదిలి-కురిచేడు రోడులో రూ. 1.87 కోట్లతో కాలువ నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చాం.

ప్ర: రోడ్డు మార్జిన్‌లో ఆక్రమణలు తొలగింపులో వివక్ష చూపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి?

జ: గతంలో మురికి కాలువలు నిర్మించిన ప్రదేశంలో అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించాం. గతంలో కాలువలు నిర్మించని చోట ఆర్‌అండ్‌బీ స్థలం ఉన్నంత వరకు తీసుకున్నాం.

ప్ర: బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్, వైఎస్ఆర్, దివంగత ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలు రోడ్డు మార్జిన్‌లో ఉన్నాయి కదా?

జ: ఆ విగ్రహాలు మురికికాలువల నిర్మించే ప్రదేశానికి దూరంగా ఉన్నాయి. నాయకుల విగ్రహాలు యధాతథంగా ఉంచుతాం.

- దర్శి

ప్రజల సంక్షేమమే ధ్యేయం

మార్కాపురం : ప్రజలంతా సంతోషంగా ఉండాలనే ధ్యేయంతోనే టీడీపీ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మార్కాపురం మాజీ ఎ మ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మెప్మా కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కందులకు సన్మాన సభ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని లక్షా 32 వేల మందికి చంద్రన్న బీమా పథకం కోసం లబ్ధిదారులు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను ఆయన ఇచ్చినందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నట్టు తెలిపారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ టీడీపీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే అవకాశం దక్కిందన్నారు. సభలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, కౌన్సిలర్ వక్కలగడ్డ మల్లికార్జున్, సత్యనారాయ ణ, గఫార్ ఖాన్, షేక్ షెక్షావలి పాల్గొన్నారు

సినిమాలు

దర్శి

వెంకటేశ్వర	- ఫిదా
శ్రీనివాస	- నక్షత్రం
శివశంకర్	- గౌతమ్‌నంద
భాస్కర్	- బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్

అన్నప్రాసన

దర్శి : మండలంలోని లక్ష్మీ నారాయణపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ సీహెచ్ స్వప్న మాట్లాడుతూ చిన్నారులకు క్రమం తప్పకుండా తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. గర్భిణులు బరువైన పనులు చేయకూడదని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కరుణ, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పొదుపు మహిళలను నోడల్ స్టోర్‌లో సభ్యులుగా చేర్చండి



నోడల్ స్టోర్ సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్ఆర్‌సీ ప్రాజెక్ట్ మేనేజర్ వీరయ్య

దొనకొండ : ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు తక్కువ ధరలకే నిత్యావసర వస్తువులను అందించేందుకు మండల కేంద్రం దొనకొండలో ఏర్పాటు చేసిన మండల నోడల్ స్టోర్‌లో గ్రామాల్లోని పొదుపు గ్రూపుల మహిళలను సభ్యులుగా చేర్చాలని జిల్లా ఆర్ఆర్‌సీ ప్రాజెక్ట్ మేనేజర్ కె.వీరయ్య పేర్కొన్నారు. దొనకొండలోని నోడల్ స్టోర్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. వ్యాపార లావాదేవీలు తీరును పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో కిరాణా షాపు నిర్వహించే ప్రతి మహిళా రూ. 5100 చెల్లించి సభ్యులుగా చేరి తక్కువ ధరకు లభించే నాణ్యమైన వస్తువులు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్టోర్ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మాణిక్యరావు, మండల కోఆర్డినేటర్ ఎస్.వందనం,కంప్యూటర్ ఆపరేటర్ నాని, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జరిగే వరకూ పోరాటం



రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దర్శి : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించే వరకూ పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర దళిత సేన అధ్యక్షుడు కె. మార్కు స్పష్టం చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 5వ రోజు శనివారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలకు న్యాయం జరగాలంటే వర్గీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయకపోతే 2019 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గండి మోషే, నాయకులు ఆర్. కోటేష్, ఆర్.యోహాను, దేవయ్య, గుంటూరు యువరాజు, కె.ఏసుబాబు, బి.యోబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరగాలి

తాళ్లూరు : తల్లీ బిడ్డ క్షేమంగా ఉండాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలని సీడీపీవో కేవీపీ రాజకుమారి అన్నారు. శనివారం మండలంలోని రమణాలవారిపాలెం, బెల్లంకొండవారిపాలెం గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారం, ఐరన్ మాత్రలు తప్పని సరిగా వాడాలన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశాజనకంగా మెట్టపైర్లు

● వర్షంతో కంది, పెసర, సజ్జలకు జీవం



వేములలో కళకళలాడుతున్న పెసర పైరు

ముండ్లమూరు : మండలంలోని నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని మోదేపల్లి, రజానగరం మేజర్ల కింద మాగాణి భూముల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగుచేసిన మెట్టపైర్లు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో దిగుబడులు గణనీయంగా వస్తాయని రైతులు ఆనందపడుతున్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో కంది, పెసర, సజ్జ పైర్లు కళకళలాడుతున్నాయి. వరుసగా మూడు సంవత్సరాల నుంచి సాగర్ నీరు రాకపోవడంతో ఆయకట్టు పరిధిలోని మాగాణి భూములన్నీ మెట్టభూములుగా మారాయి. వర్షపునీటితో రైతులు సాగుచేసుకుంటూ వస్తున్నారు. మండలంలోని వేముల, కమ్మవారిపాలెం, ఈదర, భీమవరం, రమణారెడ్డిపాలెం, అయోధ్యనగర్, వేములబండ, చింతలపూడి, పసుపుగల్లు, పెదఉల్లగల్లు, రెడ్డినగర్, పులిపాడు, సింగనపాలెం గ్రామాల్లో మెట్టపైర్లు వేశారు. ప్రస్తుతం పెసర కాయదశలో ఉంది. సజ్జ, కంది ఏపుగా పెరుగుతున్నాయి. అంతర పంటలగా కందిలో సజ్జ, పెసరలో కంది పంటలను సాగుచేశారు. మండలంలో కంది 2,230 హెక్టార్లు, సజ్జ 230, పెసర 218, పత్తి 450 హెక్టార్లు వేశారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. పెసర ఎకరానికి 5 నుంచి 8 క్వింటాల దాగా వచ్చే సూచనలు కనబడుతున్నాయి.

పచ్చదనానికి ప్రత్యేక చర్యలు

● ప్రతీ పంచాయతీలో రహదారికి ఇరువైపులా కి.మీ. పొడవున మొక్కల పెంపకం ● స్వయం సహాయక సంఘాలకు సంరక్షణ బాధ్యతలు ●ముండ్లమూరు మండలంలో 7,500పైగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు



శంకరాపురంలో మొక్కల నాటుతున్న దృశ్యం (ఫైల్)

ముండ్లమూరు : పట్టణాలతో పాటు పల్లెలూ కాంక్రీటు అరణ్యాలుగా మారుతున్నాయి. స్వార్థం పడగలో పచ్చని చెట్లను నేలకూలుస్తున్నారు. తరిగిపోతున్న వృక్షసంపద కారణంగా వాతావరణ సమతుల్యం లోపిస్తుంది. సకాలంలో వర్షాలు పడక ఆహార ఉత్పత్తులను ప్రభావితం చేస్తుంది. దీంతో పచ్చదనం లోటు భర్తీకి సర్కార్ నడుము బిగించింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వమే చర్యలు చేపట్టింది. ప్రజల్లో చైతన్యం తీసుకొరావడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా పర్యవేక్షణ చేపట్టనుంది. భవిష్యత్‌లో పల్లెలు పచ్చదనంతో వికసించనున్నాయి. రహదారుల వెంట ఇరువైపులా పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచనున్నాయి. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు రంగంలోనికి దిగుతున్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధమైంది.

గతంలో జాతీయ ఉపాధి హామీ, అటవీ శాఖలు మొక్కలు నాటిన వీటి సంరక్షణ పట్టించుకోకపోవడంతో అవి ఎక్కువ మొత్తంలో చనిపోయాయి. వనం-మనం, కార్తీక వన మహోత్సవం తదితర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇస్తుంది. అయితే ఇప్పడు ప్రభుత్వం సరికొత్త పదాను కొనసాగిస్తుంది. నాటిన ప్రతి మొక్కనూ చెట్టుగా మార్చేంత వరకు పర్యవేక్షణ బాధ్యత వెలుగు పథకం వారు చూడవలసి ఉంది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతో వీటి సంరక్షణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల సభ్యులు(వృక్షసేవక్) చేపట్టనున్నారు. ఇప్పటికే మండలంలో 19 పంచాయతీలు ఉండగా శంకరాపురం పంచాయతీలోని నూజిళ్ళపల్లి, కంభంపాడు రహదారికి మొక్కలు నాటారు. మిగతా 18 పంచాయతీల్లో కూడా మొక్కలు నాటేందుకు గుంతలు తీశారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక కిలోమీటర్‌కు తగ్గకుండా రహదారికి ఇరువైపులా 400 మొక్కలు వంతున నాటనున్నారు. ఇందులో 80 శాతం నీడనిచ్చే మామిడి, నేరేడు, చింత, సీమబాదం, వెలగ, ఊసిరి, సీమచింత పండ్ల మొక్కలు ఉంటాయి. మిగతా 20 శాతంలో వేప, గనుగ, మర్రి, తెల్లమద్ది వంటి ఆకర్షియణీయ పూలమొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పంచాయతీ నుంచి తీర్మానాలు తీసుకొని పనుల ప్రక్రియ ఆరంభించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల రోడ్ల పక్కన శుభ్రం చేసి గోతులు తవ్వించే పనులు చేపట్టారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేసేందుకు మండలంలోని వెలుగు సిబ్బంది సిద్ధమవుతున్నారు. ఉపాధిహామీ పథకానికి అనుసంధానంగా స్వయం సహాయక సంఘాల నుంచి ఎంపిక అయిన వృక్షసేవకులు వీటి సంరక్షణ చేపట్టనున్నా రు. వీరికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అండగా ఉంటున్నారు. సర్పంచులు తీర్మానాలు కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంతా సక్రమంగా జరిగితే పల్లెలు పచ్చదనంతో ఆహ్లాదం పంచుతాయి.



శంకరాపురంలో పంచాయతీ సిబ్బంది పెంచుతున్న మొక్కలు

మొక్కలు నాటేందుకు అనుకూల వాతావరణం..



మొక్కలు నాటేందుకు వాతావరణం సానుకూలంగా ఉంది. వర్షాలు పడుతుండడంతో నాటిన ప్రతి మొక్క బతికేందుకు అవకాశం మెరుగ్గా ఉంది. పంచాయతీ అనుమతితో మొక్కలు నాటేందుకు రోడ్లను గుర్తించాం. వాటి సంరక్షణ చూసే వృక్షసేవకుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేశాం. పిచ్చిచెట్లు తొలగించి శుభ్రం చేస్తున్నాం. గోతులు తీసి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాం. మూడేళ్ల పాటు వీటి సంరక్షణ బాధ్యత స్వయం సహాయక సంఘాల సభ్యులు చూస్తారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు వ్యయం చేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరం సంతోషపడుతున్నాం.

- జ్యోతిప్రసాద్‌బాబు, వెలుగు ఏపీఎం, ముండ్లమూరు

లక్కవరం, నాగంబొట్లపాలెంలో వైద్యశిబిరాలు

తాళ్లూరు : జ్వరాలతో విలవిల్లాడుతున్న నాగంబొట్లపాలెం, లక్కవరం గ్రామాల్లో శనివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. నాగంబొట్లపాలెంలో తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యుడు శివరామప్రసాద్, లక్కవరంలో బ్రహ్మతేజ నేతృత్వంలో జ్వరపీడితులకు పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే జరిపి రక్తనమూనాలు సేకరించారు. గృహల వద్ద ఎబేట్ పిచికారి చేశారు. పంచాయతీ సిబ్బంది చేత పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఎంపీడీవో ఎన్.సత్యం పనులు పరిశీలించారు.



జ్వరపీడితులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉపాధ్యాయులకు సత్కారం

తాళ్లూరు : తాళ్లూరులో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. శివపార్వతి, ఉమ, పోలంరెడ్డి సుబ్బారెడ్డిలను పాఠశాలలో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో హెచ్ఎం బండి శ్రీనివాసరావు, కాసాగోపాలరెడ్డి, శాంతిప్రభ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్ఎం

డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం... సమాజాన్ని కాపాడుదాం...

మాదకద్రవ్యాలతో జీవితాలు ఛిద్రం

ఒంగోలు: మాదక ద్రవ్యాలతో మత్తుకు బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. తమతో పాటు తమ కుటుంబాలను అనాథలుగా మారుస్తూ కొందరు ఆర్థికంగా దెబ్బతిన్న మరి కొందరు రోడ్డున పడుతున్నారు. నిషేధించిన కొన్ని మాదకద్రవ్యాలతో కొందరు బానిసలుగా మారితే ప్రభుత్వం నిషేధించని మాదకద్రవ్యాలతో ఎందరో బానిసలుగా మారి అశువులు బారుతున్నారు. మత్తుతో అనారోగ్యం, అనుమానం, విచిత్రభావన, మానసిక సమస్యలు అధికమవుతాయి. నిషేధించిన మాదకద్రవ్యాలు కెనాచిన్ (గంజాయి), కొకైన్, హెరైన్, యాంపిటమిన్స్, పార్ట్‌విన్ ఇంజక్షన్స్, ఎల్ఎస్‌డీ (లైసెసర్జిక్ యాసిడ్ డీ హైడ్రమెన్) తదితరులు ఉండగా వీటిని వాడితే చట్టరీత్యా నేరం. రుజువైతే మూడు నుంచి ఏడు సంవత్సరాల శిక్షపడే అవకాశం ఉంది. నిషేధించని వాటిలో మద్యం (ఆల్‌కాహాల్), టొబ్యాకో, నిద్ర మందులతో పాటు కాఫీ, టీలుకూడా నిషేధంచని మాదకద్రవ్యాలతో ఉన్నాయి. నిషేధించిన మాదక ద్రవ్యాలకంటే కూడా నిషేధించని వాటిలోని కొన్ని తీవ్ర ప్రమాదకరంగా ఉన్నాయి. నిషేధించిన, నిషేధించని మాదకద్రవ్యాలు ఏవి వాడినా అనారోగ్య సమస్యల బారిన పడడం ఖాయం. ప్రధానంగా వీరిలో మెదడు, లివర్, గుండెలతో పాటు క్రమం గా అన్ని అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉంది. మత్తుకు బానిసలైతే అనుమానం అధికం కావడం, అనుచిత ప్రవర్తన, ఆవేశం, కక్ష పూరితమైన చర్యలు, రేప్‌లు, సూసైడ్‌లకు కారణాలు అవుతాయి. మాదకద్రవ్యాలు బానిసలు కాకుండా దూరంగా ఉండాలంటే కుటుంబంలో సన్నిహితం, ప్రేమపూరిత వాతావరణం, సమాజంలో వాటిని విరివిగా దొరకకుండా నిషేధించడం, విద్యార్థి దశ నుంచే యువకుల్లో అవగాహన పెంచడం తదితర చర్యలు చేపట్టాలి. అప్పటికే మాదకద్రవ్యాలకు బానిసలైన వారు మానసిక వైద్య నిపుణులను సంప్రదించి తగు వైద్య సేవలను పొందితే వారిని అనారోగ్య బారిన పడకుండా వాటి ప్రభావాలకు లోను కాకుండా వీలవుతుంది.

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు

- 16లక్షల అవినీతిగా గుర్తింపు
- ఆగ్రహించిన ఏపీడీ

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు శనివారం జరిగిన ప్రజావేదికలో సామాజిక తనిఖీ అధికారులు వెల్లడించారు. మండలంలోని 21 పంచాయతీలో గత ఏడాది జూన్ 1వ తేదీ నుండి ఈ ఏడాది మే నెలాఖరు వరకు 8కోట్ల 4లక్షల 36వేల 719లు ఖర్చు చేశారు. ఆ నిధులను 2,600ల పనులకు వినియోగించారు. ఆ పనులపై సామాజిక తనిఖీ అధికారులు ఆడిట్ నిర్వహించారు. ఉపాధిలో 16లక్షలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ అధికారులు గుర్తించారు. లక్షన్నర మాత్రమే రికవరీ చూపించారు. పలు గ్రామాలలో పనికి వెళ్ళని వారు పేరుమీద భోగస్ మస్టర్లు వేసి అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. చనిపోయిన మొక్కలను కూడా బతికి ఉన్నట్లు చూపించి సంరక్షణ నిధులు డ్రా చేసినట్లు వారు తెలిపారు. మరి కొన్ని గ్రామాలలో నీటికుంటల్లో వ్యత్యాసాలు బయటపడ్డాయి. పూర్తి స్థాయిలో పనులు చేయకుండానే చేసినట్లు రికార్డులలో నమోదు చేసి నిధులు డ్రా చేశారు. మరుగుదొడ్లు నిర్మించకుండానే బిల్లులు చేసినట్లు సామాజిక తనిఖీ అధికారులు వెల్లడించారు. ఫారంఫాండ్ నీటికుంటలు, నాడెప్ కంపోస్టు తొట్టెలు తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు చేసినట్లు తనిఖీలో వెల్లడైంది. ఇంకు డుగుంతలు నిర్మించకుండానే నిర్మించినట్లు బిల్లులు చేశారని సామాజిక తనిఖీ అధికారులు చెప్పారు. రైతులు తమ పొలాల్లో నాటుకున్న మామిడి మొక్కలు చనిపో యినప్పటికి బి ల్లులు ఇచ్చారుకానీ మరికొంత మందికి మొక్కలు బతికించుకుంటామని చెప్పినా బిల్లులు చేయలేదని తెలిపారు. సామాజిక అధికారులు వెల్లడించిన అక్రమాలపై అడిషనల్ పీడి రమేష్ ఉపాధిహామీ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రమేష్‌తో పాటు ఏపిడిలు మస్తాన్‌రావు, రాజేష్, ఎస్ఆర్‌పి నాగేశ్వరరావు, ఎంపిడిఓ విజయ్ కుమార్, మాలకొండ దేవస్థానం ఛైర్మన్ చెరువుపల్లి మాల్యా ద్రి, వైస్ ఎంపిపి వడ్లమూడి వెంక టేశ్వర్లు, ఘట్టమనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోవాలి

ఉలవపాడు: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎండిఓ కార్యాలయంలో ఎండిఓ ప్రభాకర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మండలంలోని పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. విద్యుత్‌శాఖ అధికారి జక్రయ్యను మీరు మండల విద్యుత్ అధికారిగా వచ్చినపుడు మండలంలో కరెంటు సమస్య తీవ్రతరం అవుతుందని కరెంటు పోయిన ఆ సమస్యను మీ దృష్టికి తీసుకొచ్చిన మీరు పరిష్కరం లేదని రంజాన్ పండుగ రోజు తదుపరి రోజు కరెంటు లేకపోవడంతో పట్టించుకోలేదని ఇకనైనా పద్ధతి మార్చుకొని మీరు సమస్యలను పరిష్కరించాలని ఎండిఓ ప్రభాకర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారి కిషోర్‌బాబు మాట్లాడుతూ మండలానికి 5 ట్రాక్టర్లు మంజూరైనాయని అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకం ఏపిఓ సుజాత మాట్లాడుతూ కూలీలకు వేతనాలు త్వరలో వస్తాయన్నారు. ఈ సమావేశానికి నీటిపారుదల శాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, రిజర్వు ఫారెస్టు శాఖ, మత్స్యశాఖవారు హాజరు కాకపోవడంతో వారికి సమన్లు పంపిస్తామని ఎండిఓ తెలియజేశారు. జడ్పీటీసి మల్లవరపు పద్మావతి, ఎంపిపి జువ్వి గుంట చిన్నమ్మి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె బాబు, సందా ని బాషా, బాజీ, మల్లవరపు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తి కావాలి

లింగసముద్రం: ఈ నెల 15లోపు ఉపాధి హామీ కూలీల బ్యాంకు ఖాతాలకు ఆధార్‌నంబర్‌తో పాటు సెల్‌ఫోన్ నెంబర్‌ను కూడా అనుసంధానం చేయాలని ఒంగోలు డ్వామా కార్యాలయం ఫైనాన్స్ మే నేజర్ సిహెచ్ వెంకట్రామిరెడ్డి చెప్పారు. లింగసముద్రంలోని ఉపాధిహామీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయానికి సంబంధించిన రికార్డులను, అకౌంట్సు, ఎంబుక్, నగదు, చెక్‌పుస్తకాలతో పాటు పనులకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో 8లక్షలు ఉపాధిహామీ కూలీలకు చెందిన బ్యాంకుఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉందని ఇప్పటి వరకు 80శాతం అనుసంధానం ప్రక్రియ పూర్తయిందన్నారు. మరో 1,24,000మంది కూలీల ఖాతాలను అనుసంధానం చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 9 కోట్ల రూపాయలు ఉపాధి హామీ కూలీలకు నగదు చెల్లించాల్సి ఉందన్నారు. ఆధార్ అనుసంధానం ప్రక్రియ పూర్తయిన వెంటనే ఈ నెల 15 తరువాత కూలీలకు నగదు చెల్లిస్తామన్నారు. ఏపిఓ నాగరాజు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

వాటర్‌షెడ్ పనులను పరిశీలించిన అధికారులు

లింగసముద్రం: లింగసముద్రంలో వాటర్‌షెడ్ పథకం ద్వారా అమలవుతున్న మొక్కల పెంపకం పనిని వాటర్‌షెడ్ పీవో ఎస్‌కె సమ, కోర్సు డైరెక్టర్ బి రాజేష్ పరిశీలించారు. మోడల్ వాటర్‌షెడ్ గ్రామంలో వాటర్‌షెడ్ పనులను పరిశీలించేందుకు పామూరు మండలంలోని గురువాజీ పేట నుంచి 70 మంది రైతులు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కస్తూర్బా స్కూలును తనిఖీ చేసిన ఆర్జేడీ

వలేటివారిపాలెం: మండలంలోని జమీన్‌ఉప్పలపాడు వద్ద ఉన్నటువంటి కస్తూర్బా స్కూలు ఆర్‌జెడి శ్రీనివాసులరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది పదవ తరగతి పరీక్షలలో 28 మందికిగాను 10 మంది మాత్రమే పాసయ్యారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట స్పెషలాఫీసర్ గోవర్ధిని ఉన్నారు.

వసతిగృహాలను సందర్శించిన నూకసాని

గుడ్లూరు: ఉద్యానవన కళాశాల విద్యార్థులకు హస్టల్ వసతి కల్పించేందుకు గుడ్లూరులో వసతి గృహాలను ఆయన పరిశీలించారు. గ్రామంలో అన్ని సౌకర్యాలు ఉన్న భవనాల కోసం హైస్కూల్ దగ్గర, బస్టాండ్ సెంటర్‌లో, మిట్టపాలెం దగ్గర భవనాలను పరిశీలించారు. బాలురకు, బాలికలకు విడివిడిగా వసతి గృహాల ఏర్పాట్లకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

మాలకొండ ఆదాయం రూ.4,89,765

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుండి 4,89,765 ఆదాయం లభించినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, దేవస్థానం ఛైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి తెలిపారు. ఆ నగదుతో పాటు నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం తిమ్మాపురానికి చెందిన ఏఎం కొండయ్య దంపతులు 20 గ్రాముల బంగారు గొలుసును ఇచ్చారన్నారు.

లారీ డ్రైవర్ అరెస్టు

గుడ్లూరు: మండలంలోని మోచర్ల దగ్గర జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి కారణమైన లారీడ్రైవర్ ఎస్‌కె సుబానీని కందుకూరు సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం అరెస్టు చేసి కందుకూరు కోర్టులో హాజరుపరిచినట్లు గుడ్లూరు ఎస్ఐ ఉన్నం వేమన తెలిపారు. 15 రోజులు రిమాండ్ విధించి ఒంగోలు జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

నేకునాంపురం(వలేటివారిపాలెం): తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటి వని అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, భార్గవిలు తెలిపారు. మండలంలోని నేకునాంపురంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, భార్గవిలు మాట్లాడుతూ పట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

క్రీడామైదానానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

గుడ్లూరు: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రీడామైదానానికి కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు భూమిపూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన 4లక్షల 70వేల నిధులతో పరుగుపందెం కోసం ట్రాక్, ఖోఖో, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఆయనతో పాఠశాల హెచ్ఎం కమల్‌కుమార్, పిఈటి జీవన్‌బాబు, మండల టిడిపి నాయకులు మేకపోతుల రాఘవులు, పువ్వాడి వేణు, చెన్నారెడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు 17న రెండోవిడత కౌన్సిలింగ్

కందుకూరు : స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో ప్రవేశానికి రెండో విడత కౌన్సిలింగ్ ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత కౌన్సిలింగ్‌లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లు కోసం ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని డ్రాఫ్ట్ మెన్ సివిల్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, కోపా ట్రేడ్‌లలో ఖాళీలను రెండో విడత కౌన్సిలింగ్‌లో భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. 10వ తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సులలో ప్రవేశానికి అర్హులని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు రూ. 10 చెల్లించి కళాశాలలో దరఖాస్తులు పొందవచ్చునని, పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 15లోగా కళాశాలలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 17న ఉదయం పదిన్నరకు కళాశాలలో జరిగే కౌన్సిలింగ్‌కి ఒరిజినల్ సర్టిఫికేట్లుతో హాజరు కావాలని కోరారు.

పేదలకు వరం చంద్రన్న బీమా పథకం : ఎమ్మెల్యే పోతుల

కందుకూరు : చంద్రన్న బీమా పథకం నిరుపేదలకు వరమని, త్వరలో సహజ మరణానికి కూడా 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందేలా చంద్రన్న బీమాలో మార్పులు చేయనున్నందున పేద కుటుంబాలకు ధీమా ఏర్పడుతుందని కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో కందుకూరు నియోజక వర్గంలోని 37 కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ. 30వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, కందుకూరు జడ్పీటీసీ కంచర్ల శ్రీకాంత్ చౌదరి, ఎంపిపి సలహాదారు గుళ్లా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు, గుళ్లా శ్రీనివాసరావు, నార్నె రోశయ్య, ఎన్‌వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: చంద్రన్న బీమా పథకంలో చేరిన 9 మంది బాధిత కుటుంబాలకు కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు ఒక్కొక్కరికి 30వేలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంలో చేరి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని స్వర్ణాజిపురం, కొత్తపేట, మొగుళ్లూరు గ్రామాలలో ఎమ్మెల్యే శనివారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కృష్ణారావు, వ్యవసాయశాఖ ఏవో గీతాప్రకాష్, ఎంపిడిఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేత పదవికీ జగన్ అనర్హుడు : టీడీపీ

కందుకూరు : సంయమనం కోల్పోయి వీధి రౌడీలా మాట్లాడుతున్న వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రతిపక్ష నేత పదవికి కూడా అనర్హుడేనని కందుకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు విమర్శించారు. స్థానిక పట్టణ టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీకాంత్ చౌదరి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పీఠం కోసం అర్రులు చాస్తున్న జగన్ ప్రజలు ఆ అవకాశం ఇచ్చేలా లేరన్న అసహనంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపినా దోషం లేదని ఓ ప్రతిపక్ష నేత మాట్లాడటం అంటే రాజద్రోహం కిందకే వస్తుందని జగన్‌పై సుమోటోగా రాజద్రోహం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి కాదు కదా ప్రతిపక్ష నేత పదవికి కూడా అనర్హుడని ఆయనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో ఆపార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, మహర్షిను, బెల్లం రాంలాల్, జక్కుల మల్లికార్జున, చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. టిడిపి రూరల్ మండల కమిటీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, ఆపార్టీ నాయకులు గుళ్లా ।నివాసరావు, ఎన్‌వి సుబ్బారావు, జె.సుబ్బరాజు, ఎం. మాధవ రెడ్డి, కె.రామచంద్రారెడ్డి, ఈదర నరసయ్య, బి. కొండలరావు తదితరులు జగన్ చర్యలను ఒక ప్రకటనలో ఖండించారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌పై కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

అంకమ్మ దేవాలయం షాపులకు బహిరంగ వేలం

కందుకూరు: పట్టణంలోని అంకమ్మ దేవాలయం వద్ద గల ఆలయ ఖాళీస్థలంలో వ్యాపారులు బంకులు ఏర్పాటు చేసుకునే హక్కుకి శనివారం అధికారులు బహిరంగ వేలంపాట నిర్వహించారు. గతంలో పాట నిర్వహించినప్పుడు పాడని స్థలాలు, అప్పట్లో పాట పాడుకుని పూర్తి స్థాయిలో నగదు చెల్లించని దుకాణాలకు తిరిగి వేలం నిర్వహించారు. ఆలయ ఇఓ నారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శైలేంద్రకుమార్‌ల ఆధ్వర్యంలో ఈ బహిరంగ వేలం నిర్వహించగా 17 షాపుల ఏర్పాటుకి ఖాళీ స్థలానికి నెల అద్దె రూ. 1,39,100 లకు పాటదారులు పాడుకున్నారు.

కుట్టు మిషన్ల పంపిణీలో గందరగోళం

కందుకూరు : మెప్మా ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో గందరగోళం చెలరేగింది. శనివారం స్థానిక పోతురాజు మిట్ట సెంటర్‌లో మెప్మా ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా పలువురు పొదుపు మహిళలు ఆందోళనకు దిగారు. తొలి బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఇవ్వకుండా రెండవ బ్యాచ్ వారికి మిషన్లు ఇవ్వడంతో నిలదీశారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన

కందుకూరు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నంద్యాలలో వైఎస్ జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని నిరసిస్తూ కందుకూరులో శనివారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలు కళాశాలల విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కోశాధికారి బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

నిరుపేదల పక్షాన నిరంతర పోరాటం

కందుకూరు : భారతదేశంలోని రుపేదల సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు సాగిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మాత్రమేనని ఆపార్టీ జిల్లా కార్యదర్శి కె.అరుణ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరుగుతున్న పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో శనివారం ఆమె మాట్లాడారు. జిల్లా సిపిఐ నాయకులు ఎంఎల్ నారాయణ, ఉప్పుటూరి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్యశిబిరం

గుడ్లూరు: మండలంలోని పోటూరు గ్రామంలో పశువృద్ధి పల్లె సంవృద్ధిలో భాగంగా ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించడం జరిగిందని గుడ్లూరు పశువైద్యాధికారి డా. వై శ్రీకాంత్ తెలిపారు. 26 గేదెలకు సాధారణ చికిత్సలు, 12 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స,34 దూడలకు ఏలికపాము మందులు పంపిణీ చేశారు.

గడ్డిజొన్న విత్తనాలు సిద్ధం

గుడ్లూరు: గుడ్లూరు పశువైద్యశాలలో 5 టన్నులు గడ్డిజొన్న విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని గుడ్లూరు పశువైద్యాధికారి డా.వై.సందీప్ తెలిపారు. ఒక్కో రైతుకు 75శాతం రాయతీపై 10 కేజీలు ఇస్తామన్నారు.

సమయపాలన పాటించాలి

వలేటివారిపాలెం: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ టివెల్ కాంతారావు తెలిపారు. వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడు తూ మధ్యాహ్న భోజన పథకంను పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్థుల హాజరు శాతంను పెంచాలన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వలేటివారిపాలెం: సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పోకూరు పశువైద్యాధికారి సుధాకర్ తెలిపారు. మండలంలోని నేకునాంపురంలో శనివారం ఉచిత పశువైద్యశిబిరం జరిగింది. ఎదకురాని గేదెలను పరీక్షించి ఉచితంగా మందులు పం పిణీ చేశారు. సాధారణ వ్యాధులను కూడా పరీక్షించారు.

ప్రతి పేద చంద్రన్న బీమాలో చేరాలి

సింగరాయకొండ: ప్రతి నిరుపేద చంద్రన్న బీమాలో చేరాలని ఎంపీపీ యాటగిరి శోభారాణి పేర్కొన్నారు. మేదరవీధిలో ఇటీవల గ్యాస్ లీకై ప్రమాదానికి గురై ఇరగాని విజయమ్మ మృతి చెందింది. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులకు 5వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ రసూల్‌బీ, తెదేపా నాయకులు కూనపరెడ్డి సుబ్బారావు, బీమా మిత్ర శైలజ తదితరులు పాల్గొన్నారు.

పనికి పోయినా పస్తులే..!

- 6 వారాలుగా దక్కని 'ఉపాధి' కూలి
- ఆర్థిక ఇబ్బందుల్లో కూలీలు

టంగుటూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు వరుసగా 6 వారాలుగా కూలి చెల్లింపు నిలిచిపోయింది. చేసిన పనికి కూలి అందక కూలీలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు.

తీవ్రవర్షాభావ పరిస్థితులత దృష్టా కూలీలకు పనులు దొరకడం లేదని, దీంతో పనుల కోసం ఉన్న ఊరు వదలి వలసలు వెళ్తున్నారని భావించిన కేంద్రం ప్రభుత్వం కూలీలకు వారు ఉంటున్న ఊరిలోనే పని కల్పించాలన్న ఉద్దేశంతో ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. ఈ పథకం ద్వారా ఏడాదిలో కుటుంబానికి 100 రోజులు పనుల కల్పిస్తూ వలసలను కట్టడి చేస్తున్నారు. కరువు తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భాల్లో పని రోజులను సైతం పెంచుతున్నారు. వేసవిలో వరుసగా 4 నెలలు చేసిన పనికి అదనపు కూలి కూడా చెల్లిస్తున్నారు. వ్యవసాయ పనులు లేని రోజుల్లో కూలీలకు ఈపనులు బాగా ఉపయోగపడుతున్నాయి. వ్యవసాయ పనులు చేయలేని వారు ఉపాధి పనులకు వెళ్తున్నారు. కూలీల కుటుంబ పోషణకు ఈ పనులే ఆధారంగా మారాయి. చేసిన పనికి వారాంతంలో కూలి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. వారం పని ముగిశాక అందే కూలితో వారి కాపురాలు గడుపుకుంటున్నారు. 6వారాలుగా చేసిన పనులకు డబ్బుల చెల్లింపు నిలిచిపోవడంతో కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అనేక మంది కూలీలు ఇతర పనులకు పక్క గ్రామాలకు వెళ్తున్నారు. అందుకే ఉపాధి కూలీల సంఖ్య ప్రస్తుతం తగ్గుతోంది. కేవలం కూలి డబ్బులు ద్వారా కాపురాలు గడుపుకుంటున్న కూలి కోసం ఇతర పనులను ఆశ్రయించక తప్పడం లేదు. ఉపాధి పనులకు మండలం మొత్తమ్మీద సరాసరి రోజుకు 2,500 మంది కూలీలు వెళ్తుండగా వేసవిలో అయితే అత్యధికంగా 5,500 మంది వరకు కూలీలు ఉపాధి పనులకు వెళ్లారు. వేసవిలో మండుటెండల్లోనూ ఉపాధి పనులు జోరుగా కొనసాగాయి.


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

6వారాలుగా నిలచిన చెల్లింపు

ఉపాధి కూలీలకు గత 6 వారాలుగా కూలి చెల్లింపు నిలచిపోయింది. సుమారు 3,500 మంది కూలీలకు కూలి రావాల్సి ఉంది. ఒకొక్క కూలీకి సుమారు వారానికి (6 రోజులకు) సరాసరి రూ.700 పైగానే కూలి రావాలి. ఆరు వారాలకు ఒక్కో కూలికి రూ.4 వేలలకు పైగా రావాల్సి ఉంది. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు పనికి వెళ్తుంటే వారికి రెట్టింపు కూలి రావాలి. ఈవిధంగా మండలంలో సుమారు రూ.50లక్షలు పైగా కూలి చెల్లింపు నిలచిపోయినట్లు తెలిసింది. కేవలం ఉపాధి పనుల ద్వారా వచ్చే కూలియే జీవనాధారంగా బతుకుతున్న కూలీలు అత్యధికంగా ఉన్నారు. అలాగే ఒకే కుటుంబం నుంచి ఇద్దరు పనికి వెళ్లే వారికీ కొదువ లేదు. ఈపరిస్థితుల్లో ఇదే కూలిపై ఆధారపడ్డ కూలీలు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు చేసి కాపురాలు నెట్టుకొస్తున్నారు. ఉపాధి హామీ సిబ్బందిని కూలి విషయం అడిగితే ఇదిగోఅదిగో అంటూ సమాధానం చెబుతున్నారని కూలీలు వాపోతున్నారు. కూలి డబ్బులే జీవనాధారంగా బతుకుతున్న తమకు వెంటనే కూలి బకాయిలను చెల్లించాలని కూలీలు వేడుకుంటున్నారు.

త్వరలో చెల్లింపులు



6 వారాలుగా చెల్లింపు నిలిచిన కూలి త్వరలోనే చెల్లిస్తాం. ఇది కేవలం టంగుటూరు మండల సమస్య కాదని కొన్ని కారణాల దృష్ట్యా అన్ని చోట్లా కూలి చెల్లింపులు నిలిచిపోయాయి. కూలీ లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- రాఘవరాజు, ఏపీవో, ఎన్ఆర్ఈజీఎస్


పశువులకు చికిత్స చేస్తున్న వైద్యులు

పశుపోషణలో మెళకువలు పాటించాలి

మర్రిపూడి : పశుపోషణలో మెలుకువలు పాటించాలని పొదిలి పశువైద్యశాల సహాయ సంచాలకురాలు కె. బేబీరాణి సూచించారు. శనివారం మండలంలోని జువ్వికుంటలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం జరిగిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు.

పశువులకు వ్యాధిలక్షణాలు కనిపించగానే పశువైద్యులను సంప్రదించాలని కోరారు. నాణ్యమైన పాలదిగుబడికి పోషణవిలువలు కలిగిన దాణాను వినియోగించాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడిపరిశ్రమ కీలకంగా మారిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆరు చూడి గేదెలకు, 9 గేదెలకు గర్భకోశ వ్యాధులు, 75 పశువులకు ఇతర చికిత్సలు చేశారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మినేని శ్రీనివాసరావు, పశువైద్యాధికారి జీవీ సురేఖ, గోపాలమిత్ర పోతురాజు, పశుపోషకులు పాల్గొన్నారు.

'మత్తు'పై అవగాహన

సింగరాయకొండ రూరల్: మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీలో జడ్జి ఎస్ఎం ఫణికుమార్ ఇతర అధికారులతో శనివారం విద్యార్థినీ, విద్యార్థులకు మత్తుపానియాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు కాకూడదని ప్రస్తుతం హైదరాబాదులోని విద్యార్థులు, పలువురు ప్రముఖులు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకున్నారని ఆయన అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు మంచి లక్షణాలతో లక్ష్యాన్ని ఎన్నుకొని ముందుకు సాగాలని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు.

మత్తుపానియాలకు, చెడు వ్యసనాలకు గురికా కూడదని ఈ వయస్సులో అటువంటి అలవాట్లకు గురైతే ఎన్నో ప్రమాదాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్లికార్జునరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మత్తుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ హజరత్తయ్య, ఎక్సైజ్ ఎస్ఐ నజీ ముద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ పుల్లా రావు, ప్రిన్సిపాల్ టి క్రిష్ణయ్య, పూర్ణచం ద్రరావు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా నీరు-మీరు

ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండ: మండలంలోని నిర్వహిస్తున్న నీరు-ప్రగతి పనులను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డా. డోలా।బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నీరు-ప్రగతి కింద 10లక్షల రూపాయల నిధుల వ్యయంతో జరుగుతున్న గ్రౌండ్‌మైనింగ్ పనులను శనివారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడవద్దని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల తెదేపా కార్యదర్శి సుదర్శి ప్రసాదరావు, తెదేపా నాయకులు కూనపరెడ్డి సుబ్బారావు, గాలి హరిబాబు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

పొన్నలూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద మాదిగలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాడు నాలుగోరోజుకు చేరాయి. ఈ దీక్షశిబిరంలో చౌటపాలెం, లిం గంగుంట గ్రామాలకు చెందిన మాదిగలకు మండల అధ్యక్షులు చుండి మార్కు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల కిచ్చిన మా టను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏసుపోగు జాన్‌బాబు, గంధం నరసయ్య, చుండి మోష, పి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలపై గర్భిణులకు అవగాహన

కొండపి: కొండపిలోని ఎస్సీ కాలనీలోని స్కూల్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు శనివారం అవగాహన కలిగించారు. కార్య క్రమంలో పాల్గొన్న సెక్టార్-1 సూపర్ వైజర్ సుశీల మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అర గంటలోపే తల్లిపాలు బిడ్డకు ఇస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లి ముర్రుపాలు బిడ్డకు బలమైన ఆహార మని అన్నారు. తల్లిపాలు అమృత తుల్యమని, తల్లి పాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉం టారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ క్రి ష్ణకుమారి, ఇస్నిప్ బ్లాక్ (కాస్) కో- ఆర్డినేటర్ జ్యోతి కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు బి. వి. శేషమ్మ, ఆర్. నిర్మల, ఇ. మస్తానమ్మ, జి. రంగమ్మ, సిహెచ్. సరిత, కె. ప్రమీల కట్టావారిపాలెం అంగన్‌వాడీ కార్యకర్తలు సాయిలీల, అరుణ, ముక్కోటిపాలెం కార్యకర్త పి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సుశీల

ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు


గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఎం.నిడమలూరు(టంగుటూరు) : ప్రతి కుటుంబం పక్కా గృహం కలిగి ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దార్ కామేశ్వరరావు అన్నారు. మండలంలోని ఎం.నిడమలూరులో శనివారం ఎన్టీఆర్ పక్కా గృహాల పథకంపై గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ముగిసిన సాధికార సర్వే ద్వారా ఈగ్రామంలో పక్కా గృహాలు లేని 350 కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. రేకులు షెడ్డులో కాపురాలు, పెంకిటిళ్లలో కాపురాలు,పూరి గుడిసెల్లోని కాపురాల్లో ఉండేవారితో పాటుగా ఇళ్లు కావలసిన వారిని సాధికారిక సర్వేలో పక్కా గృహాలు లేనివారుగా గుర్తించారని ఆయన చెప్పారు. వీరందరినీ ఈగ్రామసభ ద్వారా మరొకసారి విచారించి గుర్తించేందుకు వచ్చామన్నారు. ఇళ్లు లేనివారదరికీ ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో ఇళ్లు నిర్మిస్తుందన్నారు. సర్వేలో ఇళ్లు లేవని గుర్తించిన వారి వివరాలు మరొకసారి తెలియ జేస్తే నమోదు చేసు కుంటామని ఆయన వెల్లడించారు. ఈ సం దర్భంగా కొందరు పక్కా ఇల్లుకు అర్జీలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ టీ డీపీ నాయకులు శ్రీరామమూర్తి, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

సింగరాయకొండ రూరల్: స్థానిక సోమరాజుపల్లిలోని పిఎన్‌సిప టీచర్‌ట్రైనింగ్ కళాశాలలో ఫ్రెండ్‌షిప్‌డే ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డా. గీతారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అందరిపట్ల సౌభ్రాతృత్వంతో మెలగాలని, ప్రతి ఒక్కరికి మంచి పుస్తకం మంచి స్నేహితుడిలా ఉండాన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజు, వెంకట్రావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చెల్లెలకు అన్న తోడుంటాననడమే రాఖీ

సింగరాయకొండ : చెల్లెలుకు అన్న జీవితాంతం తోడుంటానని ప్రమాణం చేయడమే రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశమని రవీంద్ర భారతి ఒలింపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంవీ అర్జునరావు పేర్కొన్నారు. స్థానిక రవీంద్రభారతి ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం ముందస్తు రాఖీ పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు సహవిద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రభారతి పాఠశాలల డీన్ రెడ్డి ప్రవీణ్, ఏబీఎం వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊర చెరువు ఆక్రమణదారుల్లో కలకలం

టంగుటూరు: టంగుటూరు నడిబొడ్డునున్న ఊర చెరువు వద్ద నిర్మాణంలో ఉన్న అర్చిని నిలిపి వేయాలని, వదిలేస్తే షాపింగ్ కాంప్లెక్స్ లాంటి ఆక్రమ కట్టడాలు వెలిసే అవకాశం ఉన్నందున ఇలాంటి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలంటూ హైకోర్టులో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కసుకుర్తి ౹ధర్లింగేశ్వరరావు రిట్ పిటిషన్ దాఖలు చేశారు.దీంతో శనివారం ఊర చెరువు ఆక్రమణదారుల్లో కలకలం చేగింది.

హైకోర్టులో వేసిన రిట్‌పిటిషన్ విషయం శనివారం ఊరంతా దావానంలా వ్యాపించింది. దీనిపై కొందరు తహశీల్దార్ కామేశ్వరరావును కలసి విషయం తెలుసుకున్నారు. రిట్‌పిటిషన్ విషయం నిజమేనని, పిటిషన్‌లోని అంశాలను ఆయన తనను కలిసిన వారికి వివరించారు. విషయం పరిశీలించి తాను, అలాగే పంచాయితీ కార్యదర్శి కోర్టుకు సమాధానం సిద్ధం చేసుకునే పనిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అయితే ఈపిటిషన్‌పై ఊరిలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. చెరువు సుమారు 10 ఎకరాలు ఆక్రమణలో ఉంది. ఈ ఆక్రమల న్నింటినీ తొలగించాలని పిటి షన్ లో ఉన్నట్లు చెప్పు కుంటున్నారు.

ఈవిష యమై తహసీల్దార్‌ను ప్రశ్నించగా పిటిషన్‌దారుడు ఆక్రమణలన్నింటిపైనా పిటిషన్‌లో పేర్కొనలే ద న్నారు. అయితే కోర్టు ఆక్రమణపై ఎలాంటి ఆదేశాలు ఇచ్చినా ఇవి చెరువుకు సంబందించిన మొ త్తం ఆక్రమణలకు వర్తించే అవకాశం ఉందని అ న్నారు. ఈ విషయమై వాణినగర్‌లోని చెరువు ఆక్ర మణ దారులు గందరగోళ పడుతున్నారు.మరో రాజీ వ్‌నగర్ కావొచ్చేమోనని ఆక్రమణదారుల్లో ఇప్పుడే అనుమానాలు రేగాయి. శనివారం రాత్రి ఆక్రమణదారులు సమావేశం జరిపారు.అవసరమైతే తామూ ఈవిషయమై కోర్టులో తమ వాదన వినిపించుకునేలా పిటిషన్ దాఖలు చేయాలని బావిస్తున్నారు. ఈపిటిషన్ సోమవారం హైకోర్టు బెంచ్ ముందుకు రానుంది.

కోర్టు విచారించి ఏరకమైన ఆదేశం ఇస్తుందోనని అందరిలో టెన్షన్ మొదలయింది.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

సింగరాయకొండ: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని మండల విద్యాశాఖాధికారి బి శివన్నారాయణ పేర్కొన్నారు.పడమర ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై మరో పాఠశాలలకు వెళ్ళడంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడమర పాఠశాల అభివృద్ధిలో మిగతా పాఠశాలలకంటే మెరుగ్గా ఉందని దీని వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. దాతల సహకారంతో పాఠశాలలో సరస్వతి విగ్రహం, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బూట్లు పంపిణీ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పడమర పాఠశాలలో ఏ కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులు ఏకతాటిపై నిలిచి ఓ పండుగలా నిర్వహిస్తారన్నారు. దాతల నుంచి సహకారం అం దుకోవడంలో పాఠశాల సిబ్బంది కృషి మిగతా పాఠశాలలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న సు రేంద్రకుమార్ కలికివాయకు, కృష్ణకుమారి పాకల పల్లెపాలెంకు, ఉమా మహేశ్వరి తిరుమలపట్టాభినగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులను ఆయన శాలువా కప్పి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి వంశీకృష్ణ, ఎస్ఎంసిల కోఆర్డినేటర్ షేక్ హమరాజ్, పావయ్యనాయుడు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణతో వ్యాధుల దూరం

సింగరాయకొండ: దోమలను నివారించి తద్వారా సంక్రమించే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, బోదకాలు, మెదడువాపు తదితర వ్యాధుల నుంచి మనల్ని మనం సంరక్షించుకుందామని మలేరియా సబ్ యూనిట్ అధికారి శివరామయ్య పేర్కొన్నారు. స్థానిక బుంగబావి ప్రాంతంలో శనివారం స్థానిక ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది శనివారం ఇంటింటికీ తిరిగి యాంటీ లార్వా సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో నీటి నిల్వలు వారానికి మించి ఉండరాదన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలోని నీటినిల్వల్లోని లార్వాలను పరిశీలించారు. అక్కడ స్థానికులకు డెంగ్యూ, మలేరియా చికెన్‌గున్యా వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, సామాజిక ఆరోగ్య అధికారి ఆవుల వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ సయ్యద్ మసూద్‌అలీ, గోపాల్, రాజమ్మ, సుజాత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అండగా నిలిచిన సీఎంకు కృతజ్ఞతలు

సింగరాయకొండరూరల్: మూలగుంటపాడు పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ చుక్కా కిరణ్‌కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరగపర్రు దళితులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబునాయుడుకు దళితుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మా జాతి బిడ్డలను నేనే జవాబుదారీతనమని ఎస్సీ కార్పొరేషన్ నుంచి 2 కోట్ల 45 లక్షలు విడుదల చేసిన కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకర్ రావుకు దన్యవాదాలు తెలిపారు. గరగపర్రు దళితులకే కాకుండా రాష్ట్రంలోని మా దళితులకు తెదేపా ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందు తున్నామని ఆయన అన్నారు. వీరి వెంట ఊళ్ళపాలెం సర్పంచ్ ఆరేటి లక్ష్మీనారాయణ, విశ్రాంతి డిఈ చొప్పర నరసింహం, చొప్పర శ్రీనివా సులు, అంబేద్కర్ కమిటీ శివకోటయ్య, బొట్ల కొండలరావు, కలవకుర్తి బ్రహ్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐకిడ్స్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

కనిగిరి : పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో ముందస్తు రా ఖీ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఆ నందంగా రాఖీపండుగ జరుపుకుంటారన్నారు. మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ సోదర ప్రేమకు ప్రతిరూ పంగా నిలిచే రక్షా బంధన్ సంప్రదాయ విలువలను ఉట్టిపడేలా చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు విద్యార్థులుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆల్ఫా విద్యార్థులకు క్విజ్ పోటీలు

కనిగిరి టౌన్ : విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందించేందుకు ఆల్ఫా విద్యా సంస్థల ఛైర్మన్ జి.మాలకొండారెడ్డి అన్నారు. ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ఛైర్మన్ తెలిపారు. కా ర్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్‌వీవీఎల్ ప్రసాద్, ఎస్.అంజనేయులు, బాబ్జి, జాషువ, సబీనా, సునీత, సబీరా, శివనాగరాజు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి హెచ్‌ఎంలు కృషి చేయాలి


మాట్లాడుతున్న ఎంఈవో శివన్నారాయణ

సింగరాయకొండ రూరల్: పట్టణంలోని స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఎంఈఓ బి.శివన్నారాయణ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల గణనలో వచ్చిన పేర్లను పరిశీలించి వారిని విధిగా బడిలో చేర్పించాలన్నారు.

ఎక్కువమంది చిన్నారులను ప్రభుత్వ బడిలో చేర్పించేవిధంగా గ్రామపెద్దలతో, ఎస్ఎంసి సభ్యులతో సమావేశాలు నిర్వహిం చాలని ఆయన తెలిపారు. సర్వేలో విద్యార్థుల వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఎండిఎం మెనూ ప్ర కారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి భారతి, మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు ఎంఐఎస్ కో ఆర్డినేటర్ శ్రీహరి, సిఆర్‌పిలు నూకసాని శ్రీనివాసులు, కె.వంశీ, లలిత కుమారి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చినకండ్లగుంట (కొండపి): చినకండ్లగుంట సమీపంలో అట్లేరు నుంచి చట్ట వ్యతిరేకంగా ఇసుకను తర లిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకుని కొండపి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శనివారం సాయంత్రం గ్రామస్తుల నుంచి తహసీల్దార్‌కు ఇసుక తరలిస్తున్నట్లు ఫోన్ రా వడంతో వీఆర్వో నరసింహారావును ఘ టనా స్థలానికి వెళ్లి ట్రాక్టర్లను అదు పులోకి తీసుకోవాలని తహసీల్దార్ ఆదే శించారు.

తహసీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో ఘటనా స్థలానికి వెళ్లి ట్రాక్టర్లను తీసుకువచ్చి కొండపి పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు పోలీసులు ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేశారు.

అడ్డగోలుగా రంగసాని వాగుపై బ్రిడ్జి నిర్మాణం


నిర్మాణంలో ఉపయోగిస్తున్న పాత మెటీరియల్

కొండపి: టంగు టూరు- కొండపి ఆర్అం డ్‌బీ రోడ్డులోని కొండపి- పెరిదేపి గ్రామాల మ . ధ్యన ఉన్న రంగసాని వా గుపై బ్రిడ్జి నిర్మాణం కాం ట్రాక్టర్ అడ్డగోలుగా నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొం డపి చెరువు అలుగు నుంచి వచ్చే మిగులు నీరు వాగు ద్వారా వచ్చి అట్లేరులో కలుస్తుంది. మధ్యలో ఆర్ అండ్‌బీ రోడ్డు దాటుకుని వెళ్తుంది. తక్కువ ఎత్తులో చప్టా ఉండటంతో అధికారులు తారు రోడ్డు నిర్మాణంలో భాగంగా ఈ వాగుపై బ్రిడ్జి నిర్మిస్తున్నారు. పాత చప్టాను పగులగొట్టి ఎత్తుగా బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. అయితే బ్రిడ్జికి రెండు వైపులా ఉండే వాల్స్‌కు లోపలి భాగం పూడ్చివేతకు పగులగొట్టిన చప్టా సిమెంట్ మెటీరియల్‌ను వేస్తున్నారు. వీటి బదులు గలుగు ఇసుకను వేయాల్సి ఉందని అధికారులు అంటున్నారు. బ్రిడ్జి పర్యవేక్షణ అధికారులు సరిగా చేయకపోతుండటంతో కాంట్రాక్టర్ ఇష్టారీతిగా బ్రిడ్జి నిర్మిస్తున్నాడన్న విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. ఈవిషయమై బ్రిడ్జి నిర్మాణ పర్యవేక్షణ చూస్తున్న జేఈ బాషాను వివరణ అడగ్గా బ్రిడ్జి అడుగు భాగంలో రెండు ఖానాలు ఆరు అడుగుల ఎత్తులో వస్తాయన్నారు. బ్రిడ్జికి రెండు వైపులా వాల్స్ నిర్మాణానికి ఎక్స్‌కవేటర్‌తో కాంట్రాక్టర్ లోతు ఎక్కువగా తీశాడని, తిరిగి పూడ్చాల్సి ఉంటుందని తాము చెప్పామన్నారు. కాంట్రాక్టర్ చేసిన పని ఎక్కువని, దాన్ని తిరిగి ఏ మెటీరియల్‌తో పూడ్చినా అతనికి అదనంగా వచ్చే బిల్లు ఏమీ లేదన్నారు.

కాంట్రాక్టర్ చేసిన పొరపాటును అతనే సరిచేసుకుంటున్నాడని జేఈ వివరించారు. పగులగొట్టిన కల్వర్టు సిమెంటు మెటీరియల్‌తో పూడ్చినా ఏమీ కాదన్నారు. అయితే ఇసుకతో పూడ్చాలని కాంట్రాక్టర్‌కు చెప్పామని వివరించారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం


మాట్లాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పొన్నలూరు: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. మండలంలోని ము త్తరాజుపాలెం గ్రామ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం తల్లి పాల వారోత్సవం కార్యక్రమంలో బా గంగా గర్భిణులు, బాలింతలకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా అం గన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు ముర్రు పాలు తాగించడం వలన చిన్నారుల లో రోగనిరోధకశక్తి పెరిగి ఆరోగ్య వం తంగా ఎదుగుతారన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పాలు, గుడ్లు, పౌ ష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె రామల క్ష్మి, సంపూర్ణమ్మ, సుజాత, గౌతమి, పలువురు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు

అర్హులందరికీ గృహాలు

పామూరు : తెల్లరేషన్‌కార్డు కలిగిన అర్హులందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తామని గృ హ నిర్మాణ శాఖ కందుకూరు డివిజన్ ఈఈ వేణుగోపాల్ తెలిపారు. కార్యదర్శి చాంద్ బాషా, వీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

రేపు కనిగిరిలో విశ్వబ్రాహ్మణ సదస్సు

కనిగిరి టౌన్ : జిల్లా విశ్వబ్రాహ్మణ చైతన్య సదస్సు ఈ నెల 7న పట్టణంలోని దొరువు బజార్ వద్ద బ్రాహ్మంగారి దేవస్థానంలో జరుగుతుందని ఆ సంఘ నియోజకవర్గ ఇన్‌చార్జి నూతలపాటి లక్ష్మణాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కదిరి బాబూరావు, విశ్వబ్రాహ్మణ కోఆపరేటివ్ చైర్మన్ సింహాద్రి సత్యనారాయణ, అధ్యక్షుడు బండారు వెంకటేశ్వర్లు, లిడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్‌లు పాల్గొంటారని తెలిపారు. సదస్సులో విశ్వబ్రాహ్మణుల సమస్యలు, ఆర్థిక చేయూతపై చర్చ జరుగుతుందన్నారు.

ఇన్‌చార్జుల పాలనతో ఇక్కట్లు

- వీఆర్వోలు, కార్యదర్శుల కొరత
- పనుల కోసం అల్లాడుతున్న ప్రజలు

కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలాల్లో ఉద్యోగులు, క్రింది స్థాయి సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ప్రధానంగా మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో సరిపడా సిబ్బంది లేక పనులు సక్రమంగా జరగడం లేదు. ఎంపీడీవో, తహసీల్దార్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పోస్టులు అధికంగా ఖాళీగా ఉన్నాయి. అలాగే ఇతర శాఖల సిబ్బంది ఖాళీలు అధికంగానే ఉన్నాయి.

ఇన్‌చార్జుల పాలనే అధికం..

వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలంలో ఎంపీడీవోల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండుచోట్ల ఈవోపీఆర్‌డీ ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. హనుమంతునిపాడుకు గత మూడేళ్లల్లో రెగ్యులర్ ఎంపీడీవో లేకపోగా ఐదుగురు ఇన్‌చార్జి ఎంపీడీవోలు బాధ్యతలు నిర్వహించారు. వెలిగండ్ల రెగ్యులర్ ఎంపీడీవో పదవీ విరమణ చేయగా ఈవోపీఆర్‌డీ కొనసాగుతున్నారు. రెగ్యులర్ ఎంపీడీవోను నియమించినా ఇంకా బాధ్యతలు తీసుకోలేదు. వెలిగండ్ల మండలంలో 21 గ్రామ పంచాయతీలను 9 క్లస్టర్లుగా ఏర్పాటు చేయగా ముగ్గురు మాత్రమే కార్యదర్శులు ఉన్నారు. ఇద్దరు దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నారు. ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో కీలకం కావడంతో కొరతతో పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ ఫోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐసీడీఎస్ ప్రాజెక్టుపరిధిలో 9 సెక్టార్లు ఉండగా ముగ్గురు మాత్రమే సూపర్‌వైజర్లు ఉన్నారు. విద్యుత్ ఏఈ పోస్టు ఖాళీగా ఉండటంతో పామూరు ఏఈని ఇన్‌చార్జిగా నియమించారు. హనుమంతునిపాడు మండలంలో 8 మంది వీఆర్వోలకు గాను ఐదుగురు మాత్రమే ఉండగా మూడుపోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీఆర్వోలకు పని భారం పెరిగి సకాలంలో పనులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 23 గ్రామపంచాయతీలకు గాను ఆరుగురు మాత్రమే పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. వ్యవసాయశాఖ ఎంపీఈవోలు ఆరుగురు గాను నల్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ముగ్గురు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లుకు ఒకరే ఉన్నారు. కీలకమైన పోస్టులు ఇన్‌చార్జిలుగా ఉండటంతో పనులు సకాలంలో జరగడం లేదు. ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఖాళీలను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు

ఆదిత్య స్కూల్‌లో ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

కనిగిరి టౌన్ : పట్టణంలోని గార్లపేట రోడ్డులో గల ఆదిత్య టెక్నోస్కూల్‌లో శనివారం ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ రమణ విద్యార్థులకు స్నేహం ప్రాముఖ్యత, గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న విద్యార్థులు

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

పామూరు : ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని చైతన్య నర్సింగ్ హోమ్ వైద్యుడు డాక్టర్ టి.చెన్నకృష్ణ పేర్కొన్నారు. స్థానిక అంకాలమ్మవీధిలోని ఎస్టీ పాఠశాలలో 17 ఏళ్ల నుంచి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సీహెచ్ నాగేశ్వరరావు నాగులుప్పలపాడు మండలానికి, 8 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న డి.భాస్కరమూర్తి కె.పంగులూరు మండలానికి బదిలీపై వెళుతున్న సందర్భంగా స్థానిక పాఠశాలలో ఎస్‌ఎంసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారిని శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకట లక్ష్మి, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డాక్టర్ చెన్నకృష్ణ

భూసార పరీక్షల కార్డులపై రైతులకు అవగాహన

కనిగిరి : మండలంలోని గురువాజీపేట గ్రామంలో శనివారం పెసర పంటను దర్శి కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. శాస్త్రవేత్త రవి వెంకన్న రైతులకు జీవన ఎరువులైన రైజోనియం, ఫాస్ఫో బ్యాక్టీరియా ఉపయోగం, వాడే విధానం గురించి తెలియజేశారు. అనంతరం మట్టి పరీక్షల అవస్యకత, మట్టి నమూనా తీసే విధానం, భూసార పరీక్షా పత్రంలో తెలిపిన మూలకాలు, వాటి ఆధారంగా ఇవ్వబడిన ఎరువులు సిఫార్సు గురించి వివరించారు. భూసార పరీక్షా నిపుణుడు నారాయణ మాట్లాడుతూ భూమి స్వభావం తెలుసుకోవాలంటే ఉదజని సూచిక లవణశాతం ముఖ్యమని, ఉదయని సూచిక ఎర్రనేలలకు అయితే 7 నుంచి 7.5వాతం వరకు, నల్ల నేలలకు 7 నుంచి 8 వరకు, లవణశాతం 1 కంటే తక్కువగా ఉన్నటు వంటి భూములు, అన్ని రకాల పంటలు సాగుచేసుకోవటానికి అనుకూలమని వివరించారు. ప్రధాన మూలకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్‌లు అన్ని నేలల్లో కొంత మేరకు ఉంటాయని, వీటిని భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే వేసుకోవాలని సూచించారు.

మట్టితోపాటు నీటి పరీక్షలు ము ఖ్యమని, నీటిలో ఉండే లవణశాతం వల్ల భూమి సారవం తం కోల్పోతుందన్నారు. పెసరను రసం పీల్చు పురుగులు ఆశించాయని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటర్ నీ టికి కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవో బాషా, నూరేజాన్, వ్యయసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పొలాల్లో పెసర పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

పామూరు : ఉపాధి కూలీలకు రూ. 65 వేల కోట్లు కేటాయించి, 200 రోజులు పని దినాలు, రోజుకు రూ. 300 కూలీ ఇవ్వాలని మండల యాకా సంఘ అధ్యక్షుడు కె.మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో ఛలో పార్లమెంట్ గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీ కుటుంబాలకు ఉచితంగా 35 కిలోల బియ్యాన్ని అందించాలన్నారు. ఇంటి స్థలాలు, కాలనీలు, సాగుభూమి పంపిణీ చేయాలని కోరారు. 2013 భూసేకరణ చట్టాన్ని సవరణ చేయరాదని, 60 ఏళ్ల నిండిన యాకా కార్మికులకు, పేద రైతులకు రూ. 5 వేలు పింఛన్, ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. దళితులు మైనార్టీలపై దాడులు అరికట్టాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈ నెల 9న జరిగే ధర్నా కార్యక్రమానికి యాకా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వర్లు,షేక్ అల్లాబక్ష్, సీహెచ్ వెంకటేశ్వర్లు, వై.వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాకా నాయకులు

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న స్క్వాడ్ అధికారి నాగేశ్వరరావు

పామూరు : ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని అంతర్గత స్పెషల్ స్క్వాడ్, శింగరాయకొండ ఏడీఏ సీహెచ్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని పలు ఫెర్టిలేజర్స్ షాపులను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందులను కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ బిల్లులు తప్పనిసరిగ్గా ఇవ్వాలన్నారు. స్టాక్‌బోర్డు, రిజిష్టర్‌ను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఫెర్టిలేజర్స్‌కు సంబంధించి గోడౌన్‌లను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏవో అబ్రహం లింకన్, ఎంపీఈవోలు ఉన్నారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస	- ఫిదా
సుదర్శన్	- గౌతమ్‌నంద

నారాయణస్వామి హుండీ ఆదాయం రూ. 7,04,543

సీఎస్‌పురం (పామూరు) : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి 70 రోజుల హుండీ ఆదాయం రూ. 7,04,543 వచ్చినట్లు దేవస్థాన ఈవో కేపీవీ ప్రసాద్ తెలిపారు. ప్రధాన హుండీ ఆదాయం రూ. 6,99,063లు, అన్నదానం హుండీ ద్వారా రూ. 5,480 సమకూరినట్టు వివరించారు. లెక్కింపును ఒంగోలు గ్రూపు ఈవో సీహెచ్ వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో చేపట్టినట్లు చెప్పారు.

నిబంధనలకు 'నీళ్లు'

శుద్ధజలం పేరుతో వాటర్ ప్లాంట్ నిర్వాహకుల దోపిడీ
అనుమతి లేని శుద్ధజల కేంద్రాలు 14 వందల పైమాటే
ఏటా రూ. 270 కోట్ల పైనే విక్రయాలు

కనిగిరి : ప్రజల దాహార్తిని అడ్డంపెట్టుకుని శుద్ధజలం పేరుతో దోపిడీ శృతి మించుతోంది. అనుమతి లేని శుద్ధజల కేంద్రాల వ్యాపారం మూడు పూవులు ఆరుకాయలుగా సాగుతోంది. ఎన్టీఆర్ సుజల ప్లాంట్లు నామమాత్రంగా తయారవడంతో ప్రజలు ప్రత్యామ్నాయాలపై ఆధారపడుతున్నారు. దీంతో వ్యాపారులు అక్రమ నీటి వ్యాపారినికి తెరతీశారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మిన్నకుంటున్నారు.



గ్రామాలు, పట్టణాల్లో శుద్ధజల కేంద్రాలు విచ్చల విడిగా పుట్టుకొస్తున్నాయి. పల్లెల్లో వీధికో అనుమతి లేని శుద్ధజల కేంద్రాలు వెలిశాయి. వ్యాపారులు నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడుతున్నారు. జిల్లాలో గత రెండేళ్లలో అనుమతి తీసుకున్న వాటర్ ప్లాంట్లు 20 కాగా, అనుమతి లేని కేంద్రాలు 14 వందలకు పైగా ఉన్నాయి. జిల్లాలో ఏటా సుమారుగా రూ. 270 కోట్లు నీళ్ల వ్యాపారం సాగుతోంది.

కనిగిరి నియోజకవర్గంలో 70 పైగా వాటర్ ప్లాంట్లు ఉండగా వీటిలో పరిశ్రమల శాఖ నుంచి అనుమతులు పొందినవి 3 మాత్రమే. గతంలో అనుమతులు పొందిన కేంద్రాలు రెన్యువల్ చేయించుకోకుండానే కొనసాగుతున్నాయి. ఐఎస్ఐ అనుమతులు ఉండే వాటర్‌ప్యాంట్లు కనిపించవు. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం మొద్దు నిద్ర వీడటం లేదు.

ఇవీ నిబంధనలు..

వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లా చిన్న పరిశ్రమల శాఖ నుంచి అనుమతితోపాటు బీఐఎస్ అనుమతి తప్పని సరిగా ఉండాలి. దీనికి ప్రభుత్వానికి రూ. లక్ష రుసుం చెల్లించాలి. అయిత ఈ నిబంధనను ఎవరూ పాటించడం లేదు. వాటర్ ప్లాంట్లకు అనుంబంధంగా ప్రయోగశాల, జియాలజిస్టు, పక్కా నీటి వనరు, పక్కా భవనం ఏర్పాటు చేసిన అనంతరం బీఐఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఇవేమి లేకుండానే లాభార్జనే ధ్యేయంగా నీటి వ్యాపారం సాగిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ హెల్త్ అధికారులు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తనికీలు లేకపోవడంతో ఈ వ్యాపారం ఇష్టారాజ్యమయింది.

నీటి శుద్ధి నామమాత్రం..

కనిగిరి ప్రాంతంలో బోరు నీటిలో ఫ్లోరిన్‌శాతం తీవ్రంగా ఉంది. ఇక్కడ ప్రజలు ఫ్లోరైడ్ నీటిని తాగి ఇప్పటికే అనారోగ్యానికి గురైయ్యారు. బోరు నీటిలో 5 పీపీఎం నుంచి 11 పీపీఎం వరకు ఫ్లోరైడ్ శాతం ఉంది.

అయితే వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బోరు నీటిని ప్లాంటులోకి తరలించి శుద్ధి చేసి క్యాన్లు, బబుల్స్ ద్వారా విక్రయిస్తున్నారు. బీఐఎస్ గుర్తింపు ఉన్న నీటి శుద్ధి కేంద్రాల్లో రివర్స్ ఆస్మోసిస్ పద్ధతిలో శుద్ధి చేయాలి. ప్లాంట్ సామర్థ్యం ప్రకారం రెండు నుంచి 10 వేల లీటర్ల వరకు మంచి నీటిని ఉత్పత్తి చేస్తారు. ఆ నీటిని బయాలజిస్టు పరీక్షించి వివరాలను బోర్డులో ఉంచి బ్యాచ్ నెంబరు నమోదు చేయాలి. ఆ నీటిని శుభ్రం చేసిన క్యాన్లలో నింపి మార్కెట్‌కు పంపాలి. పాచి పట్టిన, ఫంగస్ సోకిన క్యాన్లను తీసివేయాలి. మినరల్ వాటర్‌కు సంబంధించిన లవణాలను సమపాళ్లల్లో చేర్చాలి. ప్లాంటులోని నీటి నిల్వ ఉండే ప్రాంతాలను ఏరోజుకారోజు శుభ్రం చేయాలి. బ్యాక్టీరియా పరీక్షలు నిర్వహించాలి.

తనిఖీలు ఎక్కడ?

ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు వాటర్ ప్లాంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, శాంపిల్స్ తీయాలి. అయితే గత ఏడాది కాలంలో ఎక్కడా అధికారులు తనిఖీలు చేసిన పరిస్థితి లేదు. 20 లీటర్ల సామర్థ్యం గల బబుల్ నీటిని రూ. 15 నుంచి రూ. 20కు విక్రయిస్తున్నారు. ట్రాలీ ఆటోల్లో మినీ వాటర్ ట్యాంకులు పెట్టుకొని గ్రామాల్లో ఇటింటికి నీరు పోస్తుంటారు. ప్రజలు సురక్షిత జలాన్ని తాగాలనే ఉద్దేశంతో నీటి శుద్ధి కేంద్రాల నీటిని తప్పని సరిగా కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు ప్రజల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.

అర్హులందరికీ గృహాలు

పామూరు : తెల్లరేషన్‌కార్డు కలిగిన అర్హులందికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తామని గృహ నిర్మాణ శాఖ కందుకూరు డివిజన్ ఈఈ వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని నుచ్చుపొద గ్రామంలో ఎన్టీఆర్ గృహాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక కోసం శనివారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి చాంద్‌బాషా, వీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ వేణుగోపాల్



రాఖీలు కడుతున్న చిన్నారులు

ఐకిడ్స్‌లో ముందస్తు రాఖీ వేడుకలు

కనిగిరి : పట్టణంలోని ఐడిక్స్ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఆనందంగా రాఖీపండుగ జరుపుకుంటారన్నారు. మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రక్షా బంధన్ సంప్రదాయ విలువలను ఉట్టిపడేలా చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆల్ఫా విద్యార్థులకు క్విజ్ పోటీలు

కనిగిరి టౌన్ : విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందించేందుకు ఆల్ఫా విద్యాసంస్థల చైర్మన్ జి.మాలకొండారెడ్డి అన్నారు. ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10వ విద్యార్థులను విభజించి జనరల్ నాలెడ్జ్, పాఠ్యాంశాలపై పోటీలు చేపట్టారు. విద్యార్థులు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్‌వీఎల్ ప్రసాద్, ఎస్.అంజనేయులు, బాబ్జి, జాషువ, సబీనా, సునీత, సబీరా, శివనాగరాజు పాల్గొన్నారు.



క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఆల్ఫా ప్రిన్సిపాల్

విద్యుత్ అధిక లోడుపై విచారణ

మార్టూరు: అద్దంకి సబ్ డివిజన్ విద్యుత్ ఏడీఏ ఆధ్వర్యంలో శనివారం మార్టూరులో 120 సర్వీసులకు చెందిన గృహాలలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆయా గృహాలలో విద్యుత్ అధిక లోడు వినియోగిస్తున్నారనే అంశంపై అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో 100 కిలో వాట్స్ విద్యుత్ లోడు అధికంగా వినియోగిస్తున్నట్లు తేలిందని మార్టూరు ఏఈ ఎం. నాంచారయ్య తెలిపారు.

చిననందిపాడుకు దాహార్తి

చుక్కనీరులేని తాగునీటి చెరువు • విలవిల్లాడుతున్న గ్రామస్థులు



ఎండిపోయిన చిననందిపాడు మంచినీటి చెరువు

పర్చూరు(చిననందిపాడు): మండలంలోని చిననందిపాడు గ్రామంలో దాహంతో ప్రజలు అలమటిస్తున్నారు. చెరువులో చుక్కనీరు లేకపోవటంతో ప్రజ లు విలవిల్లాడిపోతున్నారు. వర్షాకాలంలో కూడా తాగునీరు అందుబాటులో లేకపోవటంతో తాము ఎలా బతకాలని ప్రజలు పాలకులను ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు చేతిపంపుల్లో కూడా నీరు లేక అడుగంటాయి. గ్రామంలో సుమారు రెండువేల వరకు జనాభా ఉండగా వారికి ప్రభుత్వం తరుపున తాగునీటి కోసం చెరువును ఏర్పాటు చేశారు. ఈ చెరువుకు నల్లమడ వాగుద్వారా నీటిని నింపాల్సి ఉండగా, సాగర్ జలాలు అందుబాటులో ఉన్నప్పుడు అధికారులు పూర్తిస్థాయిలో నింపలేకపోయారు. దీంతో గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రతరమైంది. చెరువు చూస్తే చుక్కనీరు కూడా లేకపోవటంతో పశువులు కూడా ఉండలేని దుస్థితి నెలకొంది. మంచినీటి కోసం రూ.25నుంచి 30 రూపాయలు వెచ్చించి ప్రజలు నీటిని కొనుగోలు చేస్తున్నారు. స్థోమత లేని నిరుపేదలు దాహం కేకలతో అలమటిస్తున్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కారంచేడు కొమ్మమూరు కాలువ నుంచి నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. అవి కూడా సరిపడినంతగా అందకపోవటంతో ఏమి చేయాలో అర్థం కాక ప్రజలు అల్లాడుతున్నారు. మూగ జీవాల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. మురుగు నీటితో పశువులు దాహం తీర్చుకొనే దుస్థితి నెలకొంది. వారం రోజులనుంచి గ్రామ ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నా సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోక పోవటం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నాతాధికారులు స్పందించి చిననందిపాడు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చే విధంగా నీటిని సరఫరా చేయాలిని ప్రజలు కోరుతున్నారు.

చుక్కనీరు దొరకటం కష్టంగా ఉంది



-జి.సుబ్బాయమ్మ చిననందిపాడు.

వర్షాకాలంలో కూడా వర్షాలు పడకపోవటం, చెరువు పూర్తిగా అడుగంటడంతో చుక్కనీరు కూడా అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నాం. ట్యాంకర్ల ద్వారా పంచాయతీ వారు నీటిని సరఫరా చేస్తున్నా అవిచాలక అవస్థలు పడుతున్నాం.

పశువులను అమ్ముకుంటున్నాం



-కొత్తా సత్యన్నారాయణ చిననందిపాడు

తాగేందుకు 20 లీటర్ల నీటిని రూ.25నుంచి రూ.30 వెచ్చించి కొనుగోలు చేస్తున్నాం. పంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసున్నా నీరు వాడుకోవటానికే సరిపడటం లేదు. పశువులకు నీరు లేక పోషణ కష్టతరంగా మారింది.



దళితులకు ఆర్థికసాయం, నిత్యావసరాలు అందజేస్తున్న సీపీఎం, వివిధ సంఘాల నేతలు

దళితులను అన్ని విధాల ఆదుకొంటాం

సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు

పర్చూరు(దేవరపల్లి): దళితులను అన్నీ విధాల ఆదుకొంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు అన్నారు. మండలంలోని దేవరపల్లి భూవివాదం నేపథ్యంలో బాధిత దళిత కుటుంబాలకు సీపీఎం, కౌలు రైతుసంఘం, కేవీపీఎస్., వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ.లక్షరూపాయల నగదుతోపాటు, రెండు క్వింటాళ్ల బియ్యంను శనివారం దళిత వాడలో అందజేశారు. ఈకార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పెంట్యాల హనుమంతురావు, రైతుకూలీ సంఘం డివిజన్ కార్యదర్శి కందిమళ్ళ రామకోటేశ్వరరావు, కె.వి.పీ.ఎస్.జిల్లా అధ్యక్షుడు రఘురామ్, సీఐటీయు జిల్లా కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సీఐటీయు డివిజన్ కార్యదర్శి కట్టెంపూడి ప్రభుదాసు, బీజేపీ ఎస్సీ మోర్చా ఎ.ప్రసన్న, ఏపీ కార్యవర్గ సభ్యులు నాగండ్ల వీరయ్య, మందా జనార్దన్, అడపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

120 పనులకు 8.60 కోట్లు మంజూరు

మార్టూరు: పర్చూరు నియోజకవర్గంలో శ్మశానాల అభివృద్ధికి, హైస్కూల్‌లోని క్రీడా స్థలాల అభివృద్ధికి 120 పనులకు రూ. 8.60 కోట్లు మంజూరైనట్లు పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రతినిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని 35 స్కూల్స్ ఆట స్థలాల అభివృద్ధికి 1.75 కోట్లు, అలాగే 83 శ్మశాన వాటిక అభివృద్ధికి 6.85 కోట్లు మంజూరైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరుగురు జూదరుల ఆరెస్టు

మార్టూరు: మార్టూరులో అమరావతి స్పిన్నింగ్ మిల్లు ఎదుట గల పొలాల్లో పేకాట ఆడుతున్నవారిపై శనివారం మార్టూరు ఎస్ఐ వి. నాగమల్లేశ్వరరావు తన సిబ్బందితో దాడి చేశారు. అ క్కడ పేకాట అడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ. 6,540 లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

మృతుల కుటుంబానికి రూ.5వేలు అందజేత

ఇంకొల్లు : మండలంలోని పావులూరు గ్రామానికి చెందిన పావులూరి అంకమ్మ(55)శుక్రవారం మృతి చెందగా చంద్రన్న బీమా పథకం కింద రూ.5వేలు తక్షణ ఆర్థిక సాయాన్ని మృతుడి భార్య నాగార్జునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెహర్‌తాజ్, జడ్పీటీసీ గుంజి వెంకట్రావు, సర్పంచ్ పులఖండం బద్రిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, శివరామిరెడ్డి, అమరారావు, ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్కలను పెంచితేనే మనుగడ

చినగంజాం : మొక్కలను పెంచితే అవి మనల్ని కాపాడుతాయని అటవీ శాఖ వేటపాలెం సెక్షన్ ఎఫ్ఎస్ఓ బాలాజీనాయక్ అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా మోటుపల్లి గ్రామపంచాయతీపరిధిలోని అడవీధిపాలెం యూపీ పాఠశాలలో అటవీశాఖాధికారులు, విద్యారుర్థులతో కలిసి శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బాలాజీనాయక్ మాట్లాడుతూ చెట్లను నరికి వేయటం వలన వాతావరణంలో మార్పులు వచ్చాయని, ఉష్ణోగ్రతలలో హెచ్చుతగ్గులు పెరిగి వర్షాలు సరిగ్గా పడటం లేదని అన్నారు. మొక్కలను పెంచటం వలన పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అడవుల వలన కలిగే ప్రయోజనాలను అటవీశాఖాధికారులు వివరించారు. కార్యక్రమంలో అడవీధిపాలెం వీఎస్ఎస్ ఛైర్మన్ ధైవాల రామకృష్ణారెడ్డి, మోటుపల్లి బీట్ ఎఫ్‌బీఓ టి.అశోక్‌కుమార్, ఏబీఓ, ఎస్.అమర, వేటపాలెం సెక్షన్‌సిబ్బంది, పాఠశాల హెచ్ఎం జక్కరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న అటవీశాఖ అధికారులు, విద్యార్థులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పశుసంవర్ధకశాఖ ద్వారా కల్పిస్తున్న పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని చినగంజాం పశువైద్యాధికారి కె.అనూరాధ తెలిపారు. మండలంలోని మున్నంవారిపాలెంలో ప్రతి నెల మొదటి శనివారం నిర్వహించే పశుసంవర్ధకశాఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని పశుపోషకులకు పలు రకాల పథకాలపై అవగాహన కల్పించారు. పశుగ్రాసక్షేత్రాల ద్వారా పశుపోషకులు పాల ఉత్పత్తిని పెంచుకోవాలని పశువైద్యాధికారి సూచించారు. అనంతరం జరిగిన పశువైద్యశిబిరంలో 20గేదెలకు సాధారణ పరీక్షలు, 10గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలకు మందులు అందజేసి 12దూడలకు నట్టల నివారణ మందు తాగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కెజియా, గోపాలమిత్రలు వెంకటరామిరెడ్డి, ఏడుకొండలు, వెంకటరామయ్య, సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణసంఘం కన్వీనర్‌గా నటరాజ్



చినగంజాం : స్థానిక చుండిబజారుకు చెందిన మాచవరపు నటరాజ్ పర్చూరు నియోజకవర్గ నాయిబ్రాహ్మణసేవా సంఘం కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాయిబ్రాహ్మణసేవా సంఘం సభ్యులు శనివారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నటరాజ్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణసేవా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మండల నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మాచవరపు కృష్ణ, గ్రామసంఘం అధ్యక్షులు మాచవరపు లక్ష్మయ్య, ఎం.వెంకటస్వామి, ఎం.ఆంజనేయులు, కె.బ్రహ్మయ్య, కె.ఆంజనేయులు, యు.ఆదినారాయణ, ఎం.బాల సుబ్రహ్మణ్యం, కె.వెంకటేష్, కె.చిన్నబ్రహ్మయ్య, ఏ.సురేష్ మరియు మండల గ్రామనాయిబ్రాహ్మణసంఘం కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోండి

యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని యద్దనపూడి మండల టీడీపీ అధ్యక్షుడు నల్లపునేని రంగయ్యచౌదరి అన్నారు. శనివారం అనంతవరం ఉపసర్పంచ్ శ్రీనివాసరావు అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో పెన్షన్ల పంపిణీ జరిగింది.

కొత్తగా 31మందికి పెన్షన్లు అందజేసినట్లు ఉపసర్పంచ్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీసభ్యులు ఇంటూరి మురళి, సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు బుడే, తారకరామారావు, కామేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సులో 25 కేసుల పరిష్కారం

పర్చూరు: స్థానిక కోర్టు భవనాల సముదాయంలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ నజీర్ ఉల్ ఇన్ అధ్యక్షతన నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో 25 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. అందులో ఒకటి భరణం కేసుకు సంబంధించినది కాగా మిగిలిన 24 పెట్టీ కేసులని వారు తెలియజేశారు.

11న మండల సర్వ సభ్య సమావేశం

పర్చూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 11వ తేదీ ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తెలగతోటి కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో బి.ప్రమీలాదేవి శనివారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

గర్భిణులకు సీమంతాలు

మార్టూరు: మండలంలోని చిమ్మిరి బండ గ్రామంలో అంగన్ వాడీ కేం ద్రాల్లో శనివారం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. అంగన వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో సంతమాగులూరు సిడిపివో పి. విజయలక్ష్మి హాజరై వారిని ఆశీర్వదించారు. అనంతరం ద్రోణాదులలో తల్లిపాల వారోత్సవ కార్య క్రమంలో పాల్గొన్నారు. నాగరాజుపల్లి గ్రామంలో మార్టూరులోని బలరాం కాలనీ, అంబేద్కర్ నగర్‌లో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో సూపర్ వైజర్ స్వరూప రాణి పాల్గొన్నారు.

వలపర్లలో 110 మందికి పెన్షన్లు అందజేత

మండలంలోని వలపర్ల గ్రామంలో 110 మంది పేదలకు కొత్తగా ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసింది. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలం వద్ద ఎంపీపీ తాళ్లూరి మరియమ్మ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. సింగయ్య, తాళ్లూరి బ్రహ్మయ్య, తొండెపు ఆదినారాయణ, కామేపల్లి హరిబాబు, గుంటి వెంకటేశ్వర్లు, జంజనం పద్మ, వంకాలయపాటి సుబ్బారావు, షేక్ బషీర్, గ్రామ సర్పంచ్ బూరగ వీరయ్య, శి వరాత్రి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

నాగులుప్పలపాడు: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాగులుప్పలపాడులో చేపట్టిన రిలే దీక్షలు శనివారంతో ముగిశాయి. అనంతరం నాయకులు తహసీల్దార్ జి. సుజాతను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మూరి గరటయ్య, మల్లెల ప్రసాదు, విజయకుమార్, రోశయ్య, రాజేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు క్యాట్ కార్డులను అందజేస్తున్న డీఎం శ్రీనివాసరావు

ప్రయాణికులకు ఆర్టీసీ రాయితీలు

• డీఎం శ్రీనివాసరావు

చీమకుర్తి: ప్రయాణికుల కోసం ఆర్టీసీ రాయితీలతో కూడిన పలు పథకాలను అమలు చేస్తున్నదని ఒంగోలు డిపో మేనేజర్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. చీమకుర్తి బస్టాండ్ సెంటర్‌లో శనివారం క్యాట్ కార్డు మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు క్యాట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జవహర్ 500మందికి, టీడీపీ నాయకుడు కాట్రగడ్డ రమణయ్య వంద మంది దివ్యాంగులకు కార్డులకు అయ్యే ఖర్చును చెల్లించేందుకు ముందుకు వచ్చారు. టీడీపీ జిల్లా కార్యదర్శి మన్నం ప్రసాద్, బి. శివాజీ, పరాంకుశం శ్రీనివాసమూర్తి, కాలేబు, ముఖర్జీ, చలువాది రమేష్, ఎస్.కె. రఫీ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఎస్సై వి. అజయ్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం ఉప్పుగుండూరు గ్రామంలోని పార్కులో ఎస్సై చేతుల మీదుగా 150 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హరితహారం వలన భవిత బంగారంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సాదినేని జగన్‌మోహన్‌రావు, మున్నంగి వెంకట్రావు, కనగాల శ్రీను, కొంజేటి సురేష్, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, చెన్నకేశవులు, మాదాసు రాంబాబు, సెల్వం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి కటకటే!

నిలిచిన ట్యాంకర్ల ద్వారా సరఫరా

సాంకేతిక కారణాలతో టెండర్లు రద్దు

చీమకుర్తి: పట్టణ ప్రజలకు మరోసారి తాగునీటి ఇక్కట్లు ఎదురయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. నగర పంచాయతీలో నీటి వనరులు, ట్యాంకర్ల ద్వారా సరఫరాకు ఎదురవుతున్న అవరోధాలను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతుంది. దీంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణ ప్రజలకు పాటిమీదపాలెం వద్ద ఉన్న చెరువుతోపాటు, పవర్ బోరు ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో అనేక కాలనీల్లో తాగునీటి సమస్య ఉత్పన్నమైంది. ఆర్థిక లేమితో ఉన్న చీమకుర్తి నగర పంచాయతీ అధికారులు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం రూ. 10 కోట్ల ప్రత్యేక గ్రాంట్‌ను విడుదల చేసింది. ఆ నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు అధికారులు టెండర్లు పిలిచారు. కానీ టెండర్లు దాఖలు చేసిన ట్యాంకర్లలో ఏ ఒక్కదానికీ కూడా రిజిస్ట్రేషన్ లేకపోవడం సమస్యగా మారింది. ఆ సాంకేతిక లోపం కారణంగా ఆ టెండర్లు రద్దయ్యాయి. తిరిగి టెండర్లు పిలిచే విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పట్టణ ప్రజలకు తాగునీటికి ప్రధాన ఆధారమైన పాటిమీదపాలెం వద్ద ఉన్న తాగునీటి చెరువులో మరో 20 రోజులకు సరిపడా నీరు మాత్రమే ఉంది. ఈ ఏడాది సాగర్ జలాశయానికి ఇప్పటి వరకూ నీరు రాకపోగా అక్కడి నుంచి విడుదల అనుమానంగా మారింది. దీంతో ఉన్న జలాలను జాగ్రత్తగా ఉపయోగించుకోవాల్సి ఉంది. అయితే నగర పంచాయతీ అధికారులు ఆదిశగా కదలకపోవడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది.



నీరు తక్కువగా ఉన్న తాగునీటి చెరువు

సమస్య రాకుండా చూస్తాం



అధికారులతో సమస్య గురించి చర్చిస్తా. పరిష్కారానికి కృషి చేస్తా. పట్టణ వాసులకు తాగునీటి సమస్య తలెత్తకుండా కౌన్సిల్ సహకారంతో చర్యలు తీసుకుంటా.

కె. రాఘవరావు, నగర పంచాయతీ ఛైర్మన్

టెండర్‌లలో టెక్నికల్ సమస్య



ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు టెండర్లు పిలిచాం. రిజిస్ట్రేషన్ కలిగిన వాహనదారులు ముందుకు రాకపోవడంతో టెండర్లు నిలిచిపోయాయి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

శైలజ, నగర పంచాయతీ ఏఈ

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు): ఉప్పుగుండూరు మాజీ సర్పంచ్ మాదాసు కృష్ణమూర్తి తొమ్మిదో వర్ధంతి సందర్భంగా ఆదివారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకుడు అమరా సుబ్బారావు తెలిపారు. గుంటూరు జిల్లాలోని శంకర్ నేత్రాలయ వైద్యులు హాజరై పరీక్షలు చేస్తారన్నారు. అదేవిధంగా 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈనెల 9,10 తేదీల్లో మండల స్థాయి వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు సెల్ నెంబర్లు : 94900 70873, 94917 05044కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

హనుమంతరావుకు ఎమ్మెల్యే నివాళి

చీమకుర్తి: వైసీపీ మండల కన్వీనర్ దాసరి లక్ష్మీనారాయణ తండ్రి హనుమంతరావుకు ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ నివాళులర్పించారు. శనివారం చినరావిపాడులో జరిగిన హనుమంతరావు సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి, గోగినేని వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.



చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వీరయ్య చౌదరి

చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ

నాగులుప్పలపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా చెక్కులను ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి శనివారం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈదుమూడి గ్రామానికి చెందిన కొమ్మూరి కరుణకు రూ. 25వేలు, లంబు వేణుకు రూ. 25వేలు, ఉప్పుగుండూరుకు చెందిన యాసం శివపార్వతికి రూ. 25వేల చొప్పున చెక్కులను ఇచ్చారు. రాపర్లకు చెందిన చేబ్రోలు సంపూర్ణమ్మకు రూ. 25వేలు, కనపర్తికి చెందిన ముగ్గురికి ఒక్కొక్కరికి రూ. 25వేలు, బి. నిడమానూరుకు చెందిన సుబ్బారావుకు రూ. 4.27లక్షల మేర చెక్కులను ఎంపీపీ అందజేశారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్

• టీడీపీ నాయకుల ధ్వజం

చీమకుర్తి: ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిపై చీమకుర్తి టీడీపీ నాయకులు మండిపడ్డారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రినుద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ టీడీపీ నాయకులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడును తూలనాడడం జగన్ దిగజారుడుతనాన్ని, ఫ్యాక్షనిస్టు స్వభావాన్ని తెలియజేస్తున్నదన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నగర పంచాయతీ ఛైర్మన్ కొత్తపు రాఘవరావు, పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మన్నం శ్రీధర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావిపాటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్. ఆంజనేయులు, నాయకులు కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, గంగులపాటి తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

చీమకుర్తి: పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులు నల్లూరి రాధికారాణి, కె.జె. జ్యోతిర్మయి, షేక్ హఫీజా, షేక్ మహబూబీలను సహచర టీచర్లు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జవహర్, పూర్వపు ఎంఈవో రవి, పూర్వపు ప్రధానోపాధ్యాయుడు పి. సత్యనారాయణ, హెచ్ఎం దేవదాసు, చలువాది రమేష్, సీతార్లీలు కొండలు, నల్లూరి వెంకటేశ్వరరావు, శివనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాచవారిపాలెంలో..

మద్దిపాడు: మండలంలోని రాచవారిపాలెం దళితవాడ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నాదెండ్ల లక్ష్మీనారాయణను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జి. జాన్సన్ హెచ్ఎం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వర్మి కంపోస్టుతో భూమి సారవంతం

• మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు

మద్దిపాడు: వర్మీ కంపోస్టుతో భూమి సారవంతమౌతుందని మండల ప్రత్యేకాధికారి రామమోహనరావు అన్నారు. స్థానిక సాలిడ్ వేస్టుమేనేజ్‌మెంట్ కేంద్రం వద్ద శనివారం ఆర్పీలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తడి, పొడి చెత్త వేరుచేసి వర్మీకంపోస్టు తయారు చేయడం అభినందనీయమన్నారు. ఈవోఆర్డీ నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్మీ కంపోస్టు యూనిట్ల వలన పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ గంగిశెట్టి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి అజమ్ కీర్తి, మన్నం మల్లేశ్వరరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పాటిమీదపాలెంను సందర్శించిన సీపీఎం బృందం

చీమకుర్తి: విష జ్వరాల బారినపడిన పాటిమీదపాలెం దళితవాడను సీపీఎం బృందం శనివారం సందర్శించింది. జ్వరపీడితులను నాయకులు పరామర్శించారు. జ్వరంతో ఉపాధి కోల్పోయిన కూలీలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాడుబడిన బావులను తక్షణమే మూసివేయడంతో పాటు, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, పి. ఆంజనేయులు, కంకణాల వెంకటేశ్వర్లు, కుమ్మిత శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జ్వరపీడితులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఆంధ్రజ్యోతి

12

ఒంగోలు

ప్రకాశం ● ఆదివారం 6 ఆగస్టు 2017

కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌గా శేఖర్

ఒంగోలు నగరం : ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌గా బొంతా శేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తామని ఆయన తెలిపారు.

పొగాకు బోర్డులో నిధుల దుర్వినియోగం

ఒంగోలు వ్యవసాయం: పొగాకు బోర్డులో అసిస్టెంట్ మేనేజర్‌గా చేరిన సి.సి.పట్నాయక్ నిబంధనలకు విరుద్ధంగా 1996లో సెక్రటరీగా పదోన్నతి పొంది నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు బోర్డు ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనియన్ నాయకులు, టంగుటూరు వేలం కేంద్ర నిర్వహణాధికారి ఎస్.దేవానందం విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తానే మూడు దశాబ్దాలుగా యూనియన్ పదవిలో ఏకగ్రీవంగా ఉన్నానన్నారు. పట్నాయక్ ఉద్యోగుల అక్రమ బదిలీలకు, వివిధ రకాల అవినీతికి పాల్పడి సుమారు రూ.50 కోట్లు అక్రమంగా బోర్డు నిధులను స్వాహా చేశారని ఆరోపించారు. బోర్డులో మరో 50 కోట్లు నిధులు ఎరువుల సరఫరాలో దుర్వినియోగం అయినట్లు పేర్కొన్నారు. తాను ప్రస్తుత బోర్డు ఛైర్మన్ వెంకటేష్‌కు ఫిర్యాదు చేశానని, అయితే ఆయన చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తనకు లేదన్నారు. ఈ విషయమై సీబీఐకి తాను ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

టైమ్ విద్యార్థులకు ఐఐఎంలో సీట్లు

ఒంగోలు విద్య : స్థానిక అంజయ్య రోడ్డులోని ప్రతిష్టాత్మక టైమ్ శిక్షణ సంస్థలో క్యాట్ శిక్షణ పొందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐఎంలో సీట్లు సాధించినట్లు టైమ్ సంస్థ డైరెక్టర్ ఎల్.మోహన్‌కుమార్ తెలిపారు. టైమ్ కోచింగ్ సెంటర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కె.వి.ఎస్.అభిషేక్ ఉదయపూర్ ఐఐఎం, ఆర్.ఉదయ్‌శ్రీనివాస్ షిల్లాంగ్ ఐఐఎంలో సీట్లు సాధించినట్లు తెలిపారు. తమ సంస్థలో అన్ని రకాల మేనేజ్‌మెంట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. టైమ్‌లో శిక్షణపొందినందు వల్లనే తాను ఉదయపూర్ ఐఐఎంలో సీటు సాధించినట్లు అభిషేక్ తెలిపారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా

రత్నమహల్---జాబ్ హరి మెట్ సీజల్

గోపి ---దర్శకుడు

సాయిసరోజ్ -- వైశాఖం

తులసీరాం --- దండుపాళ్యం-2

జయరాం ---దువ్వాడ జగన్నాథం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----

నక్షత్రం, గౌతమ్‌నంద, నిన్నుకోరి

జాబ్ హరి మెట్ సీజల్

ప్రైవేటు ట్రావెల్స్ జోరు

- పర్మిట్లు లేకుండా ప్రయాణం
- చోద్యం చూస్తున్న రవాణాశాఖ అధికారులు
- ఎట్టకేలకు ఒక బస్సు సీజ్

ఒంగోలు క్రైం : ప్రైవేటు ట్రావెల్స్ అక్రమ దందా జోరుగా నడుస్తుంది. పర్మిట్లు లేకుండానే బస్సు యజమానులు సుదూర ప్రాంతాలకు బస్సులు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. శుక్రవారం రాత్రి రవాణాశాఖ అధికారులు ప్రయాణికుల బస్సు సిబ్బందికి అవగాహన కల్పించేందుకు అద్దంకి బస్టాండ్‌లోని ప్రైవేటు ట్రావెల్స్ వద్దకు వెళ్లారు. డీటీసీ సుబ్బారావుతో పాటుగా ఇద్దరు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఆ సమయంలో పర్మిట్లు లేని బస్సులు హైదరాబాద్ వెళుతున్నట్లు సమాచారం వచ్చింది. పదిగంటలకు సమాచారం వస్తే పన్నెండు గంటల వరకు ఆ బస్సులు తనిఖీకి వెళ్లేందుకు సుముఖత చూపలేదు. ఎట్టకేలకు డీటీసీ ఆదేశాల మేరకు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు కార్తీక్, పవన్‌కుమార్ మద్దిపాడు మండలం సీతారామపురం కొష్టాల వద్ద తనిఖీలు నిర్వహించారు. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన ఒక బస్సు పర్మిట్ లేకుండా ప్రయాణికులను హైదరాబాద్ చేరవేసేందుకు బయలుదేరినట్లు గుర్తించారు. ఆ బస్సుపై కేసు నమోదు చేసిన రవాణాశాఖాధికారులు మరో పర్మిట్ ఉన్న బస్సును తెప్పించి అందులో ప్రయాణికులను పంపించి వేశారు. ఇంకా రెండు బస్సులు పర్మిట్లు లేకుండా అధికారుల కన్నుగప్పి హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం. కేసు నమో దు చేసిన బస్సును సీజ్ చేశామని చెబుతున్నారు. రవాణాశాఖ అధికారులు ఆ బస్సును పోలీస్‌స్టేషన్‌లో కానీ, తమ ఆధీనంలో ఉంచుకోవాల్సి ఉంది. అయితే అలా జరగలేదు. ఆ బస్సు ఎక్కడ ఉందో అధికా రులకు తెలియదు. ఎందుకు రవాణాశాఖ అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారు అనేది చర్చనీయాంశంగా మారింది.

పర్మిట్ లేని బస్సును సీజ్ చేశాం

డిప్యూటీ కమిషనర్ సుబ్బారావు

జిల్లా వరకే పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ కు ప్రయాణికులను తరలిస్తుండగా సీజ్ చేశామని డిప్యూటీ కమిషనర్ సుబ్బారావు తెలిపారు. పర్మిట్లు లేకుండా తిరిగితే సహించేది లేదన్నారు. అర్ధరాత్రి ఎందుకు తనిఖీలు చేయకుండా జాప్యం చేశారని వివరణ కోరగా తన దృష్టికి వచ్చిన వెంటనే బ్రేక్ ఇన్‌స్పెక్టర్లను పంపించి తనిఖీలు చేయమన్నానని చెప్పారు.

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమం

ఒంగోలు కలెక్టరేట్ : చైనా వస్తువులకు వ్యతిరేకంగా ప్రజానీకం ఉద్యమించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేంద్ర పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులో చైనా వస్తువులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. చైనా వస్తువులు మనం కొన్నామంటే చైనా సైనికులకు మనం బుల్లెట్స్ ఇస్తూ మన



ధర్నా నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

సైనికులను వెన్నుపోటు పొడుస్తున్నట్లు అవుతుందని అన్నారు. ప్రతి పౌరుడు చైనా వస్తువులను నిషేధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా సంఘటనా కార్యదర్శి హనుమంతు, నాయకులు శ్రీకాంత్, సాయి, నాగార్జున, రాజశేఖర్, వాసు, ప్రభుకుమార్, అశోక్, గోపాల్, వినయ్, హరీష్, కరీమ్, నాసర్ షరీఫ్, నవీన్, అనిల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఒంగోలు నగరం: జిల్లాకు ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్తగా మంజూరు అయిన రాజంపల్లి, ఎర్రగొండపాలెం కేంద్రీయ విద్యాలయాల్లో ప్రవేశాల కోసం ఈ నెల 20లోగా దరఖాస్తులు చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయం ఒంగోలు ప్రిన్సిపాల్ బొంతా శేఖర్ ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 7వ తేదీ నుంచే దరఖాస్తులు అందుబాటులో ఉంటాయన్నారు. 25 నుంచి ప్రవేశాల ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రాజ్యాధికారం సాధించాలి

ఒంగోలు నగరం: రాష్ట్రంలో దళిత, అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజ్యాధికారం చేజిక్కించుకోవటం ఒక్కటే మార్గమని విశ్రాంత ఐఏఎస్ అధికారి నూతక్కి రామారావు అన్నారు. అంబేద్కర్ భవన్‌లో శనివారం బహుజన రాజ్యం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కారంచేడు, చుండూరు మృతవీరుల సంస్మరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దళితులు, బీసీలు, ముస్లింలు, కాపులు ఏకమై రాజ్యాధికారం సాధించేందుకు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బహుజన రాజ్యం పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని అన్నారు. దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు జె.బి.రాజు మాట్లాడుతూ దళితులు ఈ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో విడిపోయి రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్నారన్నారు. బహుజన రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నక్కల వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు అధికారాన్ని చేజిక్కించుకోవటం ద్వారా కారంచేడు, చుండూరు మృతవీరులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ సభలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మడి ఏసురత్నం, జిల్లా అధ్యక్షుడు బందెల అనిల్‌కుమార్, షేక్ సత్తార్, షేక్ మగ్బుల్ ఆలీ, వేమా కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు భాస్కరరావు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు హరిబాబు, యాకసిరి జాలయ్య,, నక్కల నాగరాజు, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేర్ల ఆరోగ్యరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూతక్కి రామారావు

ఓటమి భయంతోనే జగన్‌పై అవాకులు

ఒంగోలు కలెక్టరేట్ : నంద్యాల ఉప ఎన్నికల బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో దీనిని జీర్ణించుకోలేని టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు వైసీపీ అధినేత జగన్‌పై అవాకులు, చవాకులు చేయడంపై వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నగర కమిటీ అధ్యక్షుడు సింగరాజు వెంకట్రావు మాట్లాడు తూ 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలులో జరిగిన బహిరంగ సభలో అనేక హామీలు గుప్పించారని ఆరోపించారు. ఆ హామీలు అమలు చేయకపోవడంతో జగన్ మాట్లాడారని, అది జీర్ణించుకోని టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు జగన్ దిష్టిబొమ్మలు దహనం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చట్ట సభలో జగన్‌పై దురుసుగా మాట్లాడిన విషయాలు టీడీపీ నేతలకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని అడ్డుకునేందుకు టీడీపీ ప్రభుత్వం కుట్రపన్నిందన్నారు. కర్నూలు శాసనమండలి సభ్యుడు శిల్పా చక్రపాణిరెడ్డిని ఆ పదవికి రాజీనామా చేసిన తర్వాతనే పార్టీలో చేర్చుకున్నారని, వైసీపీ నుంచి టీడీపీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైసీపీ యూత్ విభాగం అధ్యక్షుడు గంటా రామానాయుడు, వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు గంగాడ సుజాత, ఓబుల్‌రెడ్డి, వల్లెపు మురళీ, అంజిరెడ్డి, కాకుమాను సునీల్, యశ్వంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ చేసేందుకు యత్నిస్తూ ఆటోను ఢీకొన్న కారు

ఒంగోలు క్రైం : నగరంలోని అద్దంకి బస్టాండ్‌లోని కేబీ రెస్టారెంట్ సమీపంలో ఆటోను కారు ఢీకొట్టింది. ఎలాంటి ప్రాణనష్టం జరగక పోయినప్పటికీ చూసిన వారంతా భయకంపితులయ్యారు. రెస్టారెంట్‌లో భోజనం చేసేందుకు హుండాయి సిటీ కారులో ఓ వ్యాపారి వెళ్లారు. పార్కు చేసే నిమి త్తం అక్కడ సెక్యూరిటీ గార్డు కారు తీసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అదుపు తప్పింది. ఒక్కసారిగా రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ వైపు దూసుకెళ్లింది. అదే సమయంలో బస్టాండ్‌వైపు వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. కారులో డ్రైవర్ మాత్రమే ఉన్నాడు. అయితే కారు దూసుకురావడం చూసిన ఆటోడ్రైవర్ బయటకు దూకి ప్రమాదం నుంచి బయటపడ్డాడు ఆ సమయంలో కారు వేగంగా డివైడర్ కొట్టింది. దీంతో కారులో ఎయిర్ బెలూన్‌లు కూడా ఓపెన్ అయ్యాయి. ప్రమాదం తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రాణ నష్టం లేక పోవడంతో అందరూ ఊపిరి పీ ల్చుకున్నారు. అయితే రెస్టారెంట్ వద్ద పనిచేసే సెక్యూరిటీ గార్డుకు డ్రైవింగ్ రాకపోవడమే కారణమని చెప్పవచ్చు. అతనికి డ్రైవింగ్ లైసెన్సు కూడా లేదని సమాచారం. దీంతో వన్‌టౌన్ ఎస్సై నాయబ్ రసూల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



డివైడర్‌ను, ఆటోను ఢీకొట్టిన కారు

జేఎంబీలో కానుకల స్వాహా అవాస్తవం

ఒంగోలు కార్పొరేషన్ : జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో దొంగతనం చేశారని కమిటీపై నిందలు వేసి ఆరోపించడాన్ని కమిటీ ఛైర్మన్ పి.పీటర్, కార్యదర్శి జయకుమారి, కోశాధికారి పి.జోసఫ్‌లు ఖండించారు. శనివారం చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సంఘస్తులు కానుకలిచ్చే ప్రతి పైసాకు రికార్డులు ఉన్నాయన్నారు. కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించి బ్యాంకులో జమ చేయ డం జరుగుతుందని తెలిపారు. సీసీ ఫుటేజ్‌ల పేరుతో తమపై నిందలు మోపుతున్న వారి సంతకాలు కూడా రికార్డులో నమోదు చేయడం జరిగిందన్నారు. అందరి ఆమోదంతో చర్చి అభివృద్ధికి అవసరయ్యే నగదును బ్యాంకు నుంచి డ్రా చేస్తామని తెలిపారు. కొందరు కావాలనే వ్యక్తిగతంగా పదవీ వ్యామోహంతో తమపై నిందలు మోతున్నారని తెలిపారు. దీనిపై తాము న్యాయపరమైన చర్యలకు సిద్ధమవుతామని వెల్లడించారు. ఎలాంటి కోరం లేకుండా వారే కమిటీ ఛైర్మన్, సెక్రటరీ, కార్యదర్శిగా చెప్పుకుంటూ సంఘస్తులను గందరగోళానికి గురి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు సువార్తమ్మ, తిమోతి, నిర్మల, పలువురు సంఘ మాజీ కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.